# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

భావ సంక్రాంతి శుభాకాంక్షలతో

[redacted]



ఆధునిక తెలుగు సాహిత్యాన్ని
ఒక ఉజ్వల ప్రయోగమార్గాన్ని
నడిపించిన
చలం

**Telugu Fine Arts Society**

[redacted]

[redacted]

Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE
[redacted]

**JANUARY 1995**

**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

*****************************

సంపుటి:12 జనవరి 1995 సంచిక: 1

*****************************

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. C.K. Sivakumar

*Special Programs*
Mr. D. Srinivasa Rao

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:
శ్రీ చలం

## మామాట

తెలుగు జ్యోతికి పదకొండో ఏడు ఈ నెలలో వచ్చింది. కిడాంబి రఘునాథ్ విదేశ ప్రయాణాలతో ఈ నెల తెలుగు జ్యోతి నన్ను తయారు చేయమన్నారు. కాని నా పని సులభం అయిపోయింది, శ్రీ పెమ్మరాజు వేణుగోపాల రావు గారు 16 పేజీలు (13–28) తయారు చేసి పంపడం వలన, భారతి భావరాజు మిగిలిన రచనలు, పద్యాలు తెలుగులో టైపు చేయడం వలన (good managers delegate to good people and take the credit!)

ఇది శ్రీ చలంగారి మీద ప్రత్యేక సంచిక. నేను కాలేజీ వెళ్ళే రోజుల్లో కొన్ని చలం పుస్తకాలు చదివాను. అవన్నీ చదివేబదులు మంచి ఇంగ్లీషు క్లాసిక్స్ చదవకూడదూ అని పెద్దలు మందలించారు అప్పుడు నన్ను. ముప్ఫయి సంవత్సరాల తరువాత మళ్ళీ చలం గురించి ఈ సంచికలోని రచనలను చదువుతోంటే 'అయ్యో! నాకు ఈ విషయాలన్నీ తెలియవే అనుకున్నా.' ఈ దేశంలో మీలో చాలామంది నా లాగే ఉద్యోగం – వ్యాపారం విషయాలలో మునిగిపోయి తెలుగు సారస్వతిక విషయాలు పట్టించుకోక పోవచ్చు. కాని అదృష్ట వశాత్తూ ఈ విషయాలు తెలుసుకొనే అవకాశం ఇటువంటి ప్రత్యేక తెలుగు జ్యోతి సంచికవలన కలుగుతోంది. ఈ సంచికలో రాసిన రచయితలకి తె.కా.స. తరపున నా కృతజ్ఞతలు.

సారస్వతిక విషయాలమీద ప్రత్యేక వ్యాసాలే కాకుండా, తెలుగు జ్యోతిలో సరదాగా చదువుకునే కథలు, పద్యాలూ కూడా చాలామంది పంపుతున్నారు. ఇక మిగిలినవి ఇక్కడ మన జీవితానికి సంబంధించిన వార్తలు, వ్యాసాలు, చర్చలు – వీటిని కూడా కొంతమంది రాస్తున్నారు తెలుగు జ్యోతిలో. These essays on literary topics and authors, stories and poems for entertainment, and news and discussions on community issues should make our Telugu Jyothi a magazine with interesting diversity.

మీరంతా తెలుగు జ్యోతి చదివి ఆనందిస్తున్నారని ఊహిస్తూ, సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

ఇట్లు,....
మూర్తి భావరాజు

## విషయ సూచిక


1. మామాట ........ 2
2. From the President ........ 3
3. హైదరాబాదు లేఖ.....ముదిగొండ శివప్రసాద్ ........ 4
4. 20 qns. of the month.....Bharati Kalasapudi ........ 6
5. చలం–ఒక పరిశీలన.....పార్వతి పొన్నలూరి ........ 11
6. సంక్రాంతీ!.....దూసి ధర్మారావు ........ 12
7. వచ్చె సంక్రాంతి లక్ష్మి.....మాడుగుల భాస్కర శర్మ ........ 12
8. గుడిపాటి వెంకటచలం.....పెమ్మరాజు వేణుగోపాల రావు ........ 13
9. ఒక పువ్వు పూసింది.....చలం ........ 14
10. చలంగారి ప్రేమ లేఖ ........ 17
11. మ్యూజింగ్స్.....చలం ........ 20
12. భగవద్గీత విచారణ.....చలం ........ 21
13. చలం–ఒకసాధారణుని మతింపు.....వి.ఆర్.వేలూరి ........ 22
14. కుండీలో మర్రి చెట్టు.....విన్నకోట రవిశంకర్ ........ 23
15. నిర్ణయం.....పూడిపెద్ద శేషుశర్మ ........ 24
16. పార్టీ–ఇంటాయన ముచ్చట్లు–2.....బేతనపల్లి బోస్ ........ 30
17. మెఱుపులు–మహాభారతం–1..వేమూరి వేంకట రామనాథం ........ 33
18. Matrimonials ........ 34
19. Too Good to be a disaster..Murty Bhavaraju ........ 35
20. తెలుగునాట సంక్రాంతి.....డి. భారతీదేవి ........ 36
21. Answers to 20 questions ........ 39



Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.



*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*


******************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.


##########################################


***Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated.***

**FROM THE PRESIDENT....** **January 1995**

**Dear Members/Guests:**

All the trustees and I would like to wish you a happy and prosperous New Year.

On December 10, three Past Presidents of TFAS were invited to the Trustees meeting. A number of issues relating to our programs, attendance at various functions, and how to help and attract the younger generation to our programs were discussed. Many suggestions and guidelines were proposed and after a thorough discussion with all the trustees, many of these will be implemented.

One of the suggestions made during the meeting was that advance notice of all of our major functions should be published in Telugu Jyothi at the beginning of each year. This should give our members ample time to plan ahead so that they can attend the functions. The dates are published in this issue, and as the programs are finalized, we will communicate them in upcoming issues.

Plans are also underway to arrange for a spring get-together with all the local college and university students. This will be followed by small group seminars with professionals who will address the issues that confront our younger members.

Our congratulations to Ramakrishna and Savithri Jonnada for their daughter Padma Priya's wedding, and Paramjyothi and Nirmala Kocherlakota for their son Prashant's wedding in December 1994.

Our thanks to Murty Bhavaraju for editing the January Telugu Jyothi issue as our editor, Kidambi Raghunath is busy with preparations for his daughter, Usha's wedding.

**Satyam Srikonda**
**President**

**TFAS PROGRAMS FOR 1995**

| | |
|---|---|
| Ugadi | Saturday, April 8 |
| Trimurthy Day | Saturday, April 29 |
| Dasara/Deepavali | Saturday, October 28 |

Program details and venues will be published in the upcoming issues of Telugu Jyothi. Please mark your calendars.


**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# హైదరాబాదు లేఖ – జనవరి 1995

దీపావళికి వచ్చిన తుఫాను రాష్ట్రంలోనూ, తమిళనాడులోనూ కూడా భీభత్సాన్ని సృష్టించింది. వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. గూడూరు వద్ద జరిగిన ఒక బస్సు దుర్ఘటనలోనే నలభై మంది వరద వాగులో కొట్టుకు పోయారు. శ్రీ సత్యం శ్రీకొండ, వంగూరి చిట్టెం రాజు గార్లు తమ నగర పర్యటన ముగించుకొని తిరిగి అమెరికా చేరారు. పాక్ మిలిటెంట్లు ఒక అమెరికన్ పౌరుణ్ణి, ముగ్గురు బ్రిటిష్ పౌరులను అపహరింపగా, ప్రాణాలకు తెగించి మన జవాన్లు వారిని కాపాడారు. క్రికెట్ ఆటగాడు కపిల్ దేవ్ శాశ్వతంగా రంగంనుండి విరమిస్తున్నట్లు ప్రకటించి క్రికెట్ అభిమానులను నిరుత్సాహ పరిచాడు. మొత్తంమీద దీపావళి, నవంబరు ఒకటి ( ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవాలు) ఏదో మొక్కుబడిగా ముగిశాయి. తెలుగు విశ్వ విద్యాలయం తన స్నాతకోత్సవంలో ఆచార్య బి. రామరాజు, గుంటూరు శేషేంద్ర శర్మ, కోలంకి వెంకటరాజు, వేదాంత సత్యనారాయణ శర్మ గార్లకు గౌరవ డి.లిట్. బిరుదులు ప్రదానం చేసి గౌరవించింది. అమెరికా నుండి వచ్చిన ఎం. ఎం. ఇందు శేఖర్ 'మానస గంగోత్రి' అనే డొనేషన్లు తీసుకోని ఆదర్శ కాళాశాలను హైదరాబాదులో స్థాపించి తిరిగి ఫిలడెల్ఫియా చేరుకున్నారు. శ్రీ వరదాచుర్యుల వారు రచించిన స్తవరాజ పంచశతి అనే గ్రంధాన్ని ఆచార్య బి. రామరాజుగారు హైదరాబాదులో ఆవిష్కరించారు. అలాగే కసిరెడ్డి వెంకటరెడ్డి (రీడర్ – ఉస్మానియా) రచించిన 15 గ్రంధాలు కూడా ఆవిష్కరింప బడ్డాయి. గ్రంధావిష్కరణలు సరే! వీటికి మార్కెట్ ఏది? నవలలు తప్ప పద్య కావ్యాలు ప్రజలు కొనటం పూర్తిగా మాని వేశారు. అమెరికాలో 'పుస్తకవితరణ సంస్థ'కు ఒక వ్యవస్థ ఏర్పాటు చేస్తే అది ఉభయ తారకంగా వుంటుంది కదూ!

ఈ ఉత్తరం మీరు చదివే నాటికి జి. వి. అయ్యర్ దర్శకత్వంలోని సంస్కృత చిత్రం 'వివేకానంద' విడుదల అయి ఉంటుంది. హీరో సర్వదమన బెనర్జీ. నిర్మాత టి. సుబ్బిరామి రెడ్డి. లోగడ అయ్యర్ – శంకరాచార్య, రామానుజాచార్య, మధ్వాచార్య చిత్రాలు, భగవద్గీత తీసి ఎన్నో బహుమతులూ, స్వర్ణకమలాలూ పొందారు. సుప్రసిద్ధ కన్నడ సాహితీ వేత్త, జ్ఞానపీఠ బహుమతి గ్రహీత కె. వి. పుట్టప్ప (కు.వెం.పు.) కాలధర్మం చెందారు. తెలుగు విశ్వ విద్యాలయం వారు నాలుగు లక్షల రూపాయలు వివిధ గ్రంధాలకు ఆర్థిక సహాయం అందించారు. అందులో ప్రముఖంగా పి.హెచ్.డి సిద్ధాంత వ్యాసాలు ఉన్నాయి. న్యూయార్క్ నుండి శ్రీమతి సాధన హైదరాబాదు వచ్చి 'సాధనాలయ' పక్షాన ఆమె నృత్య ప్రదర్శన ఇచ్చిన తర్వాత తిరిగి అమెరికా చేరుకున్నారు. అమెరికాలో అక్కినేని పర్యటన వార్తలు స్థానిక తెలుగు పత్రికలలో వివరంగా వచ్చాయి. అలాగే అక్కడ రిపబ్లికన్ల విజయం కూడా భారతీయ పత్రికలు ప్రమాణంగా ప్రచురించాయి. భారత సర్వ సైన్యాధ్యక్షుడు శ్రీ జోషి గుండె పోటుతో ఢిల్లీలో కన్ను మూశారు. తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్నాధంగారిని కలిసి అమెరికా తెలుగువారి విద్యా సమస్యలు చర్చించాను. వారికి తెలుగు పుస్తకాలు, వాచకాలు, కేసెట్లు ఇప్పించ గలమని వారు వాగ్దానం చేశారు. కావలసిన వారు నేరుగా వారికి జాబు వ్రాయండి, లేదా నన్ను సంప్రదించండి. పోతుకూచి సాంబశివ రావుగారు 'విశ్వ సాహితి' సంస్థ పక్షాన అఖిల భారత రచయిత్రుల సదస్సు హైదరాబాదులో నిర్వహించడం విశేషం! చారిత్రక సీరియల్స్‌కు టి.వి. లో గిరాకీ పెరిగింది. వీర పాండ్య కట్ట బ్రహ్మన్, ఛత్రపతి శివాజీ వంటివి త్వరలో టి.వి.లో తెలుగులో రాబోతున్నాయి. నా కథలు 'నాగానీక', 'శ్రీ లేఖ', 'శ్రీ పదార్చన' (మూడూ చారిత్రాకాలే) ముగ్గురు ప్రొడ్యూసర్లు 13 భాగాల సిరియల్స్‌గా నిర్మిస్తున్ననారు – షూటింగు సాగుతున్నది.

ఈ సారి ఎన్నికలపై 'శేషన్ ఎఫెక్టు' చాలా తీవ్రంగా పని చేసింది. ఎక్కడా కార్ల సందడి లేదు. కటౌట్లు, వాల్ పోష్టర్లు గోడలపై వ్రాతలు లేవు. అంతా నిశ్శబ్దంగా జరిగింది. ఇలా ప్రచారం ఖర్చు కొన్ని వందల కోట్ల రూపాయలు మిగిలి నట్లు అంచనాలు వేశారు. అలాగే ఎన్నికలలో చాలా విశేషాలు జరిగాయి. గోరంట్ల నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిని కాంగ్రెసు వారే కిడ్నాప్ చేసి నామినేషన్ వేయకుండా చేశారు. అక్కడ ఎన్నిక రద్దయింది. భూపతిరాజు విజయ రామరాజు తెలుగు దేశం టిక్కట్టు పై గెలచి కాంగ్రెసు లోకి ఫిరాయించిన ఎం.పి. ఈయనకు భీమవరంలో ఎసెంబ్లీకి కాంగ్రెసు నిలబెట్టింది. ప్రచారం తీవ్ర స్థాయిలో వుండగా గుండె పోటుతో కన్ను మూశారు. ఇక్కడ ఎన్నిక రద్దయింది. కాంగ్రెసు పార్టీ నుండి ఓ నలభై మంది ఎం.ఎల్.ఏ. లకు మాజీ ఎం.ఎల్.ఏ. లకు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై, హై కమాండ్ బహిష్కరించింది. అందులో నగర కాంగ్రెసు ఎం.ఎల్.ఏ. ముభాష్, కుత్రిణి కుతూహలమ్మ వంటి వారు కూడా ఉన్నారు. అలాగే తెలుగు దేశం పార్టీ కూడా 30 మంది ప్రముఖ నాయకులను పార్టీ నుండి బహిష్కరించింది. భారత దేశానికి (బొంబాయి) చెందిన ఐశ్వర్య రాయ్ ' ప్రపంచ సుందరి'గా ఆఫ్రికాలోని సన్‌సిటీలో జరిగిన పోటీలో ఎన్నికైనారు. ' శౌందర్యమంటే శారీరిక మైనదే కాదు మానసికమైనది కూడా' అని ఆమె చేసిన ప్రకటన ప్రశంసా పాత్రం! శ్రీ శంకర రాయ్ చౌదరి భారత సర్వ సేనాధ్యక్షునిగా నియమితులైనారు. ప్రముఖ వయోవృద్ధ ఆర్థిక శాస్త్ర వేత్త మాల్కం ఆది శేషయ్య కన్ను మూశారు. పుట్టపర్తిలో సాయిబాబా జన్మ దినోత్సవాలు వైభవో పేతంగా జరిగాయి. మళ్ళీ––వచ్చేనెల కలుద్దాం. 1995 నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, జనవరి 1995.

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.



# Individual Asset Planning Corporation (IAPC)

**IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.**

**IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.**

**IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.**

**Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.**

**We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.**

**IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.**

**You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.**

**Ram Kolluri, Principal**
**Individual Asset Planning Corporation**
**Investment Management Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**(609) 452-2929 - (800) 637-9955**

Youth Forum

Bharati kalasapudi, Bronx, NY.

Telugu Jyoti's 20 Questions of the Month

*( Each month 20 questions and answerrs on a subject are presented. Readers contributions and comments are welcome.)*

1. How many pyramids still stand to day ?
2. Howmuch does an average pyramid stone weigh ?
3. What type of the pyramid was the first one and when was it created ?
4. Why did egyptians build pyramids?
5. What are inside pyramids ?
6. Which is largest pyramid?
7. How did they make the foundation
8. What are the kinds of rocks used ?
9. Who was the youngest king of Egypt?
10. Who is the god of dead?
11. Who is Ra ?
12. Where is the Sphinx located ?
13. What is Sphinx?
14. Which king built sphinx?
15. What is the purpose of the Sphinx?
16. What is Castillo ?
17. Which pyramid serves as an entrance to a museum ?
18. Where is the great American Pyramid located?
19. What are the dimensions of the great American Pyramid?
20. Why was the great American pyramid built ?

( Answers on page 39 )

---

## INDO-AMERICAN COUNCIL OF SENIORS

The inaugural meeting of the INDO-AMERICAN COUNCIL OF SENIORS OF EDISON, NJ was held on Sept. 16, 1994. Over 100 senior citizens and twenty dignitaries attended the meeting.

Urging the members "to seek ways in which they could contribute and get involved in their community, "Council President and Founder, Mr. Purushottam Karra (member of TFAS), acknowledged the support of Edison Mayor George A. Spadoro and Mr. David Sheehan, Supervisor of the Edison Township Division of Senior Citizen Services, in the formation of the council.

"Edison has one of the most diverse populations in the state, and we are known not only nationally, but also internationally as having one of the largest Asian-Indian concentrations," said Spadoro.

President Karra expressed his thanks to the entire assemblage for their "diligent hard work" in the success of the inaugural ceremony and in the formation of the senior citizen council.

The Indo-American Council of Seniors of Edison will address the needs of seniors, age 60 and over, through a comprehensive program of transportation, education, information, recreation, health and wellness, nutrition, and social services. the Council "is another step toward helping the seniors become aware of the services available to them," said Sheehan.

For further information regarding the INDO-AMERICAN COUNCIL OF SENIORS OF EDISON, contact Mr. Purushottam Karra at (908) 548-4095.

# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**

(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**

(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**

(201) 777-9595

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS





**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

**SERVICES INCLUDE:**

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

## "SRI KALA PURNA" AWARD TO Dr. C. CHITTIBABU

Sri Annamacharya Project of North America (SAPNA) in Illinois awarded their 1994 Sri Kala Purna Award to Dr. Challapalli Chittibabu on October 30. TFAS congratulates Dr. Sriram and Saradapurna Sonty, the founders of SAPNA for their service to Indian music and culture. They are also Life Members of TFAS.

Dr. Chittibabu was born in 1936 in Kakinada, the only child of late Sri Challpalli Ranga Rao and Sundaramma. He started learning veena at the tender age of five, gave his first full fledged concert at the age of twelve, and gained recognition as a child prodigy. He is the disciple of Late Maha-mahopadhyaya Dr. Emani Sankara Sastry.

A brief sojourn in the field of film music during which he had also scored music for a few films preceded his foray into the field of classical music. The exquisite tonal quality and sheer versatility that have been the magical hallmarks of this genius have taken him to dizzy heights in his chosen path. Accolades from the cognoscenti and hoi-polioi alike have come in a deluge. His music has transcended beyond man made barriers taking him and along with him, a part of our rich cultural heritage to almost every corner of the globe. He has many discs and cassettes to his credit and is a T.V. star at home and abroad.

Dr. Chittibabu pursues with insatiable zeal and dedication his motto: "Veena is my mission in life".

# అడవి బాపిరాజు శతజయంతి

కవి, అవధాని, కథకుడు, చిత్రకారుడు; నవలాకారుడు, అధ్యాపకుడు, న్యాయవాది, పత్రికా సంపాదకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సినీ కళా సృష్ట అయిన శ్రీ అడివి బాపిరాజు గారు 1895 అక్టోబరు 8వ తేదీన జన్మించారు. 1952 సెప్టెంబరు 22న స్వర్గస్థులయ్యారు.

1920 నుండి మూడు దశాబ్దాల పాటు ఆంధ్ర సాహిత్య చిత్ర శిల్ప రంగాలలో శ్రీ అడివి బాపిరాజు గారు చేసిన కృషి అనన్య సామాన్యమయింది. ఆంధ్ర జాతి 'ఆంధ్రా టాగూర్'గా గుర్తించి గౌరవించుకో వలసిన విశిష్ట వ్యక్తి శ్రీ బాపిరాజుగారు.

లలిత కళలన్నీ మూర్తీభవించిన మహా మనిషి బాపిరాజు ప్రాక్తనాంధ్రుల సంస్కృతి సంపన్నతను పరమ గంభీరంగా, సహజ సుందరంగా భావించి, నవలలుగా అందించిన నవలాకారుడు. సముద్ర గుప్తుడు, మృత్యుం జయుడు, శారద వంటి అపురూప చిత్రాలు చిత్రించిన చిత్రకారుడు, అరుదైన ప్రతిభతో తనదైన పద్ధతిలో రచనలు చేసిన రచయిత అయిన బాపిరాజు గారి శత జయంతి వత్సరం ఇది (1994 -95).

ఆ లలిత కళా మూర్తిని సగౌరవంగా స్మరించుకోవడానికి విశాఖపట్నంలోని పెద్దలు సంకల్పించారు. వారి అముద్రిత రచనలను ముద్రించడం, వారి చిత్రాలకొక చిత్రశాల ఏర్పాటు చేయడం, వారి సాహిత్యంపై ఒక సదస్సు నిర్వహించడం ప్రధానాంశాలు.

ఆ సంకల్పం జయప్రదం కావడానికి సహృదయులయిన మీ వంటి వారి హార్దికమైన ఆర్థికమైన సహకారం కావాలి. ఈ మహత్తర పవిత్ర కార్యం నిర్విఘ్నంగా సాగేందుకు మీరు తోడ్పడగలరని ఆకాంక్షిస్తున్నాం.

Please mail your contribution check payable to "Adavi Bapiraju Satha-jayanthi Uthsavasangham" to 1061 Vail Road, Parsippany, NJ 07054. I will forward the checks to the organizers collectively.

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

Reddy Marriage Bureau

MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY

CALL NOW (908)7555123

WHY ?

1 FOR BETTER AND WIDER CHOICE
2 YOU SAVE TIME, MONEY, &ENERGY
3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# చలం – ఒక పరిశీలన

పార్వతి పొన్నలూరి, Passaic, NJ

కాల ప్రవాహం రొటీన్‌గా సాగిపోతూనే, అపుడపుడు ఉప్పెనలు, అగ్ని ప్రమాదాలతో ప్రజా జీవితాన్ని స్తంభింప జేస్తూ ఉంటుంది. సహనానికి మారు పేరైన భూమాత కూడ అలిగితే మానవ జీవితం నేల మట్టం కాక తప్పదు. అలాగే సాహితీ లోకంలో కూడ ఎందరో రచయితలు... ఎన్నో రచనలు...తమ రచనలను ద్రాక్షా రసాయనంలో పాఠకులకు అందించే రచయితలు కొందరయితే, అభ్యుదయాన్ని కాంక్షించి, తాము జ్వలించి పాఠకులలో వేడి రేకెత్తించి 'పదండి పోదాం పైపైకి' అని వెన్ను తట్టి పాదం కదిపించిన రచయితలు కొందరు. వీరిని అలా ఉంచితే ఉరమని పిడుగుల్లా గర్జించి, ఉప్పెనలా పాఠకలోకాన్ని ముంచెత్తే రచయితలు కొందరు (కవితా యుగంలో దిగంబర కవులు, నవలా రంగంలో చలం, లత మొదలగువారు).

మిట్టమధ్యాహ్నపుటెండ సూటిగ చూడనీయదు. అలాగే వీరి రచనలు పాఠకులకు సమగ్రంగ ఆలోచించనీయవు. ఆ హడావుడిలో రచనలోని సమగ్రత్వాన్ని, రచయిత అభిప్రాయాలను న్యాయాన్యాయ విచక్షణతో పరిశీలించలేరు. ఈ కోవకు చెందినవారే శ్రీ గుడిపాటి వెంకట చలం.

వివాహం పరస్పర గౌరవాభిమానాలతో సున్నితంగ కవ్వించే సౌందర్యాకర్షణాలతో, ప్రేమ రథంపై, చైత్ర యాత్ర చేస్తూ, హాయిగ సాగిపోవాలి. అలా కాక అర్థం లేని అధికారాలు, అవసరం లేని బానిసత్వాలు, కట్టుబాట్లు, పరువు ప్రతిష్టలు వివాహ జీవితంలో చదరంగం ఆడినప్పుడు ఆ స్త్రీ పురుషులు పరస్పరం బద్ధ శత్రువులవుతున్నారు. వారి శారీరిక సంబంధం ఎంత నీచమైనదో చలం పదే పదే తన నవలలో తెలియజేశారు. అతని 'మైదానం', 'శశిరేఖ', 'అమీనా', 'దైవమిచ్చిన భార్య', 'బ్రాహ్మణీకం', 'జీవితాదర్శం' మొదలగునవి అన్ని రచనలు పై విషయాన్ని తెలియ జేస్తున్నాయి. మైదానంలో, అమీనాలో నాయికలు అరుణలో అరుణ వీరందరూ ఒకలాంటివారే. వీరి ఇష్టాలకు వివాహ వ్యవస్థ ఆటంకం. రాజేశ్వరి పాత్రం ఇష్టం లేని వ్యక్తితో కాపురం చేయలేక లేచిపోయింది. వీరి నవలలో స్త్రీలు సమాజం చేత మోసగించ బడినవారు. ప్రేమ రహితమైన జీవితాన్ని నిశితంగ విమర్శించి 'స్వేచ్ఛా ప్రణయానికి' బీజాలు చల్లాడు. ప్రేమ వివాహాలు కూడ తక్కువగ జరిగే ఆ రోజులలో చలం ప్రతిపాదించిన 'స్వేచ్ఛా ప్రణయం' తీవ్ర విమర్శలకు గురి అయింది.

చలం రచనలలో మొదటి దశలో కేవలం శారీరకాకర్షణకే ప్రాధాన్యం కనిపిస్తుంది. తరువాత ఆ ఆకర్షణ, శౌందర్యాగ మారింది. మూడవ దశలో ఆ అన్వేషణ, సౌందర్యానుభూతితో తాత్వికతను అందుకుంది. ఇక్కడ విప్లవం మానవతా మమతల్ని వర్షించింది.

పురుషుని స్వార్థాన్ని విస్తృతంగా విశ్లేషించి నవలలు దైవమిచ్చిన భార్య. ఇందులో నాయిక పద్మావతి ప్రియుడు, భర్త వీరి మధ్య నలిగి చివరికి శరీర త్యాగం చేసుకొంటుంది.

వివాహం అయిన తరువాత మొదటి సారిగ కార్యం పేరుతో గదిలోకి యువతిని బలవంతంగ నెట్టినప్పుడు ఆ యువతి భయంతో వేసిన కేకలు, మగవాడు తన పశుబలంతో ఆమెపై అధికారం 3చెలాయించడం, లోబరుచుకోవడం స్వయంగా పక్క గదిలో నుండి వినిన చలం పురుష్యాకారాన్ని అసహ్యించుకొనినాడు. కుల మతాలకు తక్కువైన వారైనా, ఆత్మ విశ్వాసంతో, విజ్ఞానంతో ప్రవర్తించిన స్త్రీలను చుట్టు ప్రపంచం ఎగతాళి చేసినా చలం నీరాజనం పట్టాడు. అతని నవలలతోపాటు, అతని జీవితం కూడ సమాజానికి ఎదురు తిరిగినదే. ఒక సమస్య గురించి రాస్తున్నప్పుడు ఆ సమస్య తనది కూడ అయినప్పుడు, రచయిత తీవ్రమైన ఆవేశానికి లోనుకాక తప్పదు. అతని రచనలు కూడ అంతే ఆవేశంతో జ్వలిస్తూ ఉంటాయి.

తనకు తెలిసిన నిజాన్ని తాను నమ్మిన నీతిని చాటి చెప్పిన చలం తన సిద్ధాంతాలు ఏ విధంగ ఆచరణయోగ్యమో, ప్రయోగాత్మకంగ తెలియజేస్తే బాగుండేది. జీవితంలో ప్రేమ, సెక్సు, భాధ్యతా మొదలయినవి సమానాధికారాన్నికలూ ఉంటాయి. ప్రతి ఒక్కటి మరొక దానిపై ఆధార పడుతూ వీటి పరస్పర సమన్వయంలో జీవితం సాగిపోతూ ఉంటుంది. ప్రేమ లేని చోట శారీరిక సంబంధం ఉంటే ఆ అనుభవం మానవుడిని జంతు తత్వానికి దగ్గరగా చేరుస్తుంది. ప్రేమ అధికంగా ఉన్నా, శారీరక సంబంధానికి అవకాశం లేనప్పుడు ఆ ప్రేమకు సంపూర్ణం కాదు.

శారీరక సంబంధాలలోని అసమానతలను వర్ణించడమే కాకుండ, ఆ కాలంలోని మూఢ నమ్మకాలను కూడ తీవ్రంగ ప్రతిఘటించారు. ఆనాడు ప్రతి బ్రాహ్మణుల ఇంట్లోను ఒక విధవరాలు, ఒకరు దయ్యమో భూతమో పట్టి బాధ పడేవారు ఉండేవారట. పూజలు, ఉపశాంతులు, గ్రహశాంతులు అతి మామూలుగ జరుగుతూ ఉండేవి. బాల వితంతువులు తమ కోరికలను అణచుకొని ఇంటెడి చాకిరీకి అంకితం అయ్యేవారు. చలం సృష్టించిన 'సుందరమ్మ' పాత్ర దీనికి నిదర్శనం. ఇటువంటి సందర్భాలలో వ్యక్తులు కొందరు చీకటి తప్పులను ఆచరిస్తారు. వారి మీద సానుభూతితో కాకుండ కఠినంగ వ్యవహరించే లోకంపై చలానికి విపరీతమైన కసి.

పిల్లల్ని కన్నాము కాబట్టి పెంచుతున్నాము అనే తల్లి తండ్రులకు చలం రచించిన 'బిడ్డల శిక్షణ' ఒక కొరడా దెబ్బ వంటిది. మన బలహీనతలకు, బానిస భావాలకు ప్రతీకలుగ పిల్లలను పెంచవద్దు అని తెలియ జేశారు.

ఒక స్త్రీ తన వైవాహిక జీవితంలో భర్తతో తన కష్టాలు చలంతో చెప్పకొనేదిట. అవి వింటుండే చలం ఏ విధంగ ఈమె కష్టాలు గట్టెక్కుతాయా అని ప్రయోగాత్మకంగా పరిష్కార మార్గాలు వెతుకుతుండేవారట. కాని తరువాత చలానికి అర్థం అయిదిట, ఆమెకు భర్తపై విపరీతమైన ప్రేమ. కేవలం సానుభూతి పొందడం కోసమే ఆమె అలా చెప్పకొంటుంది అని. ఇలాంటి స్త్రీలు ఎందరో! వీరే కాదు. కొందరు స్త్రీలు ఆత్మను చంపుకొని కనవీనియంట్‌గ జీవితంలో భర్తతో సరిపెట్టుకొంటారు. కారణాలు అనేకం కావచ్చు. కాని వీరి కోసం కాదు తన రచనలు అంటారు చలం.

స్త్రీ చలం రచనా వస్తువు. స్త్రీని పూర్తిగ తన మురికి అనుభవంలోకి యొద్దడం చాతకాక... నిరాశ చెంది, కసి పూని పురుషుడు శాస్త్రాలలో కథలలో తిట్టిపోశాడు.

స్త్రీ స్వభావాన్ని భూస్వభావంతో పోల్చాడు. లోకాన్ని సంతానంతో నింపే స్త్రీ స్వభావానికి, జీవరాశుల్ని పోషించే భూ స్వభావానికి చాలా సన్నిహితం. తొక్కి, దున్ని మలినం చేసినా, భూమిని ఎంత సాధించారో, నీచపరిచి ఉపయోగించుకొని స్త్రీని అంతే సాధించారు.

ప్రకృతిని నవ్యంగ వర్ణించడమె కాకుండ స్త్రీకి ప్రతీకగా భావించాడు. శరత్కాలపు ఆకాశ నీలం, జ్యేష్ఠ మాసపు వానలు తరువాత గాలిలో నిర్మలత్వం ఏదో అర్థం కాని నూతనత్వం – అదీ సౌందర్యం – ఏ కవి వర్ణలకు, ఏ చిత్రకారునికి కుంచెకు అందని అందం. అదే స్త్రీ నల్లగుడ్డ చుట్టి కనబడే శాంతి, అదే చిరు నవ్వుతో పెదిమ వొంపులో కొంటెతనం అదే తల్లి ముఖంలో వెల్లి విరిసే తేజస్సు.

చలం నిజమైన సౌందర్యాన్ని దర్శించారు. మామూలు ప్రపంచానికి అంద వికారంగ కనిపించేవి కూడ చలానికి అసమాన సౌందర్యంతో గోచరించాయి.

అతని రచనలలో అక్కడక్కడ స్ఫురించే హాస్య రసం అతని రచనా శైలికి వన్నె తెచ్చింది. 'ఒక్కొక్క ఏంగిల్ నించి చూస్తే, సాధారణ విషయాలు అద్భుతంగ, వికృతంగ కనబడతాయి. రాళ్ళ వంటి ఈ గేదె లేమిటి? వీటిలోనుండి ఆ జిగట పదార్థాన్ని మనుషులు పిండుకోవట మేమిటి? సన్నధారలుగ! వీటిని గడ్డ గట్టించడం...ఇదంతా తమాషాగ లేదూ!......పదకొండయింది ఇంకా రెండు గంటలు (చలం ఇన్విజిలేషన్ చేస్తున్నాడు) నేను గేదెల సంగతి ఆలోచిస్తో ఉంటే ఈ గదిలోనే ఒకడు

హైడ్రాలిక్సు లెఖ్ఖలు గడుతున్నాడు. ఇంకొకడు బేంకింగ్ గురించి పేజీలు పేజీలు నింపుతున్నాడు. ఒకేచోట కూర్చున్నాం ముగ్గురం.'

'ఎంత బాగా రాశారండీ! ఏమి స్టైల్ అండీ!' అని ఎవరైనా పొగిడితే బాధ పడిన చలం 'నా స్టైల్‌ని ప్రోత్సహించి, నా బాధని, నా బాధ వెనుక మంటలో ఈ సిరా లోంచి మీ హృదయాలలోకి పలకాలని చూసే మూగ కంఠాల క్షోభ వినబడకపోతే మూల మూల అణిగి నలిగి నశించే ధీర వనితల ఆర్యత్వం మీకు తట్టక పోతే నేను రాసి ఏం లాభం? మీరు చదివి ఏం లాభం?'

అని అన్నప్పటికి ఆంధ్ర దేశంలో అంత పదునైన చదివించే శైలితో తేజోవంతంగ రచించే శక్తి ఇద్దరికే ఉంది. ఒకరు విశ్వనాథ మరొకరు చలం (రచనా శైలి విషయంలో మాత్రమే)

వీరి 'పూరూరవ' నాటకంలో సౌందర్యానుభూతిలో తాదాత్మ్యము, లోతు వర్ణితమైతే 'ఓ పువ్వు పూసింది' ఉత్కృష్ట శిల్పం గల రచన.

అంగ వర్ణనలను, శృంగారాన్ని తన భావ ప్రచారానికి పాఠకులపై ఆయుధంగ వాడుకున్నానని తెలియజేసారు చలం. వీటిని మినహాయించినా, వీరి నిశితమైన, పటిష్టమైన శైలి. వివిధ గతులలో, వినూతనంగ చిత్రించిన భావ చిత్రాలు పాఠకుల సంఖ్యను పెంచాయి.

ఆ కాలపు ఫ్రెంచి, రష్యన్ భాషలలోంచి తన కథలు నాటకాలలో కొన్ని ప్రవేశ పెట్టారు. 'నా టెక్నిక్...' ఐడియాస్ చాలా మటుకు పాశ్చాత్య వాతావరణాన్ని సూచిస్తాయి. కనుక మన నేల మీద ఆరోగ్యంగ అభివృద్ధి చెందవు... ప్రస్తుతం పాశ్చాత్య దేశాలలో అమలులో ఉన్న కళా విజృంభణ కన్నా గొప్పదనం నా పుస్తకాలలో లేదు – చలం సంగతే రాస్తున్నాను... ఇంతసేపూ – ఎందుకంటే నేను బాగ ఎరిగున్న అతను అతనొక్కడే' అంటూ తన రచనల గురించి, తన గురించి నిజాయితీగ అంచనా వేసుకొన్న విమర్శకులు చలం.

'మ్యూజింగ్స్' లో చలం తర్కం ప్రతి వస్తువుకు ఉల్లిపాయలా పొరలు లాగితే చివరికి సూన్యమే మిగిలింది.

మొత్తంమీద తెలుగుకుటుంబ జీవితంపై చలం వేసిన ప్రభావం ఒక ఉప్పెన లాంటిది. ఆంధ్ర దేశంలో చలాన్ని పూజించిన వారున్నారు. స్నేహ భావంతో భుజం తట్టిన వారున్నారు. దొంగ చాటుగ ఆరాధించిన వారున్నారు. ఆశ్చర్యపోయినవారు, భయంతో జడిసి పక్కకు తప్పుకొన్నవారున్నారు. అతడాసించిన మార్పు తెలుగు దేశంలో రాకపోయినను అతడు వేసిన బీజాలు మాత్రం వ్యర్థం కాలేదు. సాహితీ లోకం లోను, ప్రజా జీవితం పైనను తగినంతలో ప్రభావాన్ని వేశాయి.

ఆంధ్ర దేశంలో ఇంతటి తీవ్ర సంచలనాన్ని సృష్టించిన చలం సార్థక నామధేయులు.

## సంక్రాంతీ!

నడచి రావే సంక్రాంతీ! నవ్వుల పువ్వుల సంక్రాంతీ!
రైతూ రాజూ చేతూలూగ పాడీ పంటా వెంటారాగా.....నడచీ:

పసుపూ పచ్చగ రాసుకుని పట్టెడు కుంకం పూసుకుని
బంతీపూలూ చేమంతూలూ సిగలో రాసులు పోసుకుని.....నడచీ:

మంచూచీరా చుట్టుకుని మబ్బుల గొడుగూ పట్టుకుని
బారులుబారులు బళ్ళనుపూచీ పంటా వెంటా పెట్టుకుని.....నడచీ:

రంగూరంగుల ముగ్గుల్లు తొంగీచూచే గొబ్బిళ్ళు
కన్నెల బుగ్గల సిగ్గుల్లు కన్నులు వెన్నెల వాకిళ్ళు.....నడచీ:

బాగాతీసిన చెరుకూరసము వేగాపాలా పాయసమూ
జిడ్డూదేరిన గడ్డాపెరుగు విందూగా వడ్డించీనాము.....నడచీ:

డూడూ డూడూ బసవన్నా! జరిగే తీరును నువ్వేనమ్మా
అయ్యగారికి దండం పెట్టు డబ్బూ దసకం కలిగేనట్టు
అమ్మగారికి దండం పెట్టు చీర సారె దానం పెట్టు.....డూడూ:

అల్లుడుగారూ జమీనుదారు ఇల్లూ వాకిలి పంటలజోరు
కూతురు పిల్లకు కుంకం బొట్టు అల్లుడుగారికి సంపద పెట్టు
కోడలిపిల్లకు కొడుకూ పుట్టు ఊరూవాడా జేజేకొట్టు.....డూడూ:

– దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

## వచ్చె సంక్రాంతి లక్ష్మి

నయనాలలో దివ్య నవ్యతల్ నెలకొనెను
అయనాలలో లక్ష్మి పయనమొంది
హరితాంబరాలతో నవతార మూర్తిగా
ఎన్నో ధాన్యలిచ్చెనన్నపూర్ణ
రంగవల్లుల చిత్ర శృంగార భంగిమల
గొబ్బిళ్ళలో వచ్చి కొలువు జేసె
హరిదాసు వాక్కులో నాణె ముత్సమురీతి
పల్కులై వాణి తా పాటబాడె

శీతలోష్ణంబులు రెండు చేరి నిలిచి
ముగ్గురమ్మల రూపమై మురిసి పోయి
అవని బిడ్డల చల్లగా నాదుకొనగ
వచ్చె సంక్రాంతి లక్ష్మి శుభ వరములీయ

– మాడుగుల భాస్కర శర్మ
*Kaleshwaram, AP*


BURGDORFF
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

# గుడిపాటి వెంకటచలం

పెమ్మరాజు వేణుగోపాలరావు



పద్దెనిమదివందల తొంభైనాలుగు మే నెల పందొమ్మిదవ తేదీన వైశాఖపూర్ణిమ నాడు పుట్టాడట ఈయన మద్రాసులో కొమ్మూరి వారి ఇంట్లో వెంకటచలం అనే పేరుతో. కాని తాతగారు గుడిపాటి వెంకట్రామయ్యగారు దత్తత చేసుకోవడంవల్ల మనందరికి 'గుడిపాటి వెంకటచలం' అయ్యాడు. ఆంధ్రదేశం అంతటా ఈయన్ని 'చలం' అనే అంటారు.

1911లో కాకినాడ పిఠాపురం మహారాజా కళాశాలలో ఇతని కాలేజీచదువు ప్రారంభం. బి.ఏ. చదువుకోసం మద్రాసుతిరిగి వచ్చాడు. డిగ్రీ రాగానే కొన్నాళ్ళు కాకినాడ వెళ్ళి ట్యూటర్ గా పని చేశాడు.

1920లో రాజమండ్రి వచ్చి ఎల్.టి. చదువు ప్రారంభించాడు.ఈ చదువు అవగానే హాస్పేటలో ఉద్యోగం దొరికింది. 1921లో రాజమండ్రి ట్రెయినింగ్ కాలేజీలో ఎపాయింట్‌మెంట్ రావడంతో మళ్ళీ రాజమండ్రి చేరుకున్నాడు.

ఆ గౌతమీ తీరాన్నే మూడు దశాబ్దాలు అతని కలం విజృంభించింది.

1950 ఫిబ్రవరి తొమ్మిదో తారీకు - అంధ్రదేశం వదలి అరుణాచలం వెళ్ళిపోయాడు భగవాన్ రమణమహర్షి సమక్షంలో బతకడానికి.

1979 మేనెల నాలుగవతారీకున మరణించాడు.

ఇవి నాకు తెలిసిన ఈయన జీవిత విశేషాలు.

నా చిన్నతనంలో చలంగారిని గురించి చెప్పుకోవడం విన్నాను. ఆయన రచనలు నీతి బాహ్యములని అనేవారు. చదవటానికి పుస్తకాలు అందుబాటులో ఉండేవి కావు కూడా. మా ఏలూరు హిందూ యువజన సంఘ గ్రంథాలయానికి వెళ్ళి వెతికితే ఒక్కటీ కనిపించేది కాదు. అక్కడి లైబ్రేరియన్‌ని అడిగితే ``ఆ పుస్తకాలు దొరకటం కష్టమయ్యా, తీసుకెళ్ళిన వాళ్ళు తిరిగ ఇవ్వరుగదా! కొత్తవి కొనడానికి కాపీలు దొరకవు'' అనేవాడు.

నేను చలంగారిని స్వయంగా చూసినది 1951లో అరుణాశ్రమంలో. మా అమ్మమ్మ గారిని తీర్థయాత్రలకి తిప్పుతూ రమణమహర్శిని చూడటానికని అక్కడకి చేరాం. ``అదిగో ఆయనే గుడిపాటి వెంకటచలం బూతులతో పుస్తకాలు రాశాడు'' అన్నాడు మాతో ఉన్న ఒక ఆయన. మరి అరుణాశ్రమంలో ఏంజేస్తున్నాడన్నాను. ఆ ప్రశ్నకి మాకారోజున సమాధానం దొరకలేదు. నేనే ధైర్యంగా దగ్గరకి వెళ్ళి నమస్కారం పెట్టాను చలం గారికి. `` మాది ఏలూరు అన్నాను'' ఏమనాలో తెలీక. తెలుగువాళ్ళా మీరు అన్నాడు నవ్వుతూ. ``భగవాన్ దర్శనం అయిందా?'' అన్నాడు. ``ఇంకాలేదు'' అన్నాను. ``వెళ్ళి క్యూలో నుంచోండి తొందరగా'' అన్నాడు. గుడిపాటి వెంకటచలం గారితో అది నా మొదటిదీ, ఆఖరుది పరిచయం భౌతికంగా. కాని నా మానసిక ప్రపంచంలోఅయన ఎంతో ఉన్నత స్థానాన్ని గణించు కున్నాడు రానురాను.

చలంగారి పుస్తకాలు చదవాలనే కుతూహలం చాలకాలం వరకు తీరనికోరికగానే మిగిలి పోయింది. తర్వాత ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చదువుకునే రోజుల్లో ఈయన రచనలు చదవటం పడింది. అమెరికా వచ్చాక ఈయన వ్యాఖ్యానం వ్రాసి తర్జుమాచేసిన భగవద్గీత చదవటం తటస్థపడింది.

!970 దశాబ్దంలో యం. శేషాచలం అండుకో వారు ఈయన రచనల చాలవరకు పునర్ముద్రించారు.

!980 లలో అరుణా పబ్లిషింగ్ హౌస్(విజయవాడ) వారు మళ్ళీ ఈయన రచనలన్ని ప్రచురించారు. అయినా ఈయన పుస్తకాలు ఇండియాలో బజారుకెళ్ళి కొనుక్కుందామంటే వెంటనే దొరకవు.

క్రిందటి సంవత్సరం మేనెలలో ఈయన శతజయంతి ఉత్సవాలు జరిగాయి ఆంధ్రరాష్ట్రమంతటా. ఈ సందర్భంలో చలం రచనలు ఇంగ్లీషులోకి తర్జుమా చేయించి పబ్లిషు చెయ్యటానికి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. అవి ఎంతవరకూ సఫలమయ్యాయో ఇంకాతెలీదు.

చలంగారి జీవితమే ఒక ప్రవాహంలాంటి కావ్యం. మలుపులు తిరుగుతూ కొండలోయల లోతులు పరిశీలిస్తూ ఉరికి ఉరికి సాగి ముందుకుపోయిన ప్రవాహం లాంటిది. అస్తమానూ ఆయన మనస్సు పరిశోధనావస్థలోనే ఉండేదనుకుంటాను. నిత్యం సత్యాన్వేషణలో గడిపి ఉన్నదున్నట్లు చెప్పటానికి ధైర్యంతో జీవితం అంతా గడిపి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఒక ఉజ్వల ప్రయోగమార్గాన్ని నడిపించిన చలం గారిని ఇప్పటి మనవాళ్ళకి ఎలా పరిచయం చేయడం?

ఆయన్ని గురించి వ్యాసాలు విమర్శలకంటె ఆయన రచనలలోంచే మచ్చుతునకలు కొన్ని ఏరి రుచిచూపించడం సబబయిన మార్గం అని అనుకున్నాను. అందుకనే ఈ తరువాత వచ్చే పది పన్నెండు పేజీలలో చలం రచనలు సంక్షిప్తపరచి సమకూర్చాను, చలాన్ని రచయితగా పరిచయం చెయ్యటానికి.వీటితోపాటు చలం గురించి వ్రాసిన వి.ఆర్. వేలూరి గారి అభిప్రాయంకూడా జతపరిచాను.

# ఓ పువ్వు పూసింది
## చలం

(ఈ కథ నేను మొదటిసారి భారతి రజతోత్సవ సంచికలో ప్రచురించబడ్డప్పుడు చదివాను. తరవాత ఈ కథని యం. శేషాచలం అండ్‌కో వారు 1969లో చలంగారి మైదానం అనే నవల ప్రచురిస్తూ దానికి చివర అనుబంధంగా వేశారు. 1979లో దండమూడి మోహనరావు గారు అమెరికాలో ప్రచురిస్తూన్న 'తెలుగు అమెరికా' లో రిప్రింట్ చేశారు. మళ్ళా ఇంకోసారి పునర్ముద్రించటానికి కారణం ఏమిటని అడుగుతారేమో! ఇది కథకాదు, కావ్యం. వచన కవిత. ఇది చదివాక పూసిన ప్రతి పువ్వుమీద మమత, ఆప్యాయత, గౌరవం, ప్రేమ మనలో పెరుగుతాయి.

తెల్లని పసిపువ్వు, అర్ధచంద్రోదయం, పుష్పకిన్నెరలు, లోకాధిపతివలె వెలిగిన వేగు చుక్క, ఎండకే కాంతి నిచ్చిన నవ్వు, రజపు మదపు వాసన, ఆకుల తెరచాటున సిగ్గుగా పెరిగిన కన్య, వెయ్యి నాలుకలతో వెలుతురుని మింగేస్తూన్న చీకటి---ఈ ఇమేజెస్ మన భావప్రపంచంలో శాశ్వతంగా అతుక్కుపోతాయి ఈ కథ చదివింతర్వాత.

ఈ కథను గురించి ఎన్ని పేజీలైనా వ్యాఖ్యానం వ్రాయవచ్చు. భావగర్భితమైన ఈ నాలుగు పేజీలలోనూ చలం సృష్టినంతా పర్యావలోకనం చేశాడు. అందమైన అనుభవానికి, ఆనందమయమైన తన్మయతకి, తనివితీర సంతృప్తిభరితమైన త్యాగసిద్ధికి, మధ్యగల అవినాభావ సంబంధాన్ని అడవికాచిన పేరులేని ఒకపువ్వు స్వల్ప జీవిత పరిణామదశల్లో రంగరించి పలకరించారు. --పి.వి.జి.)

అర్ధరాత్రి అడవిలో పువ్వు పూసింది. చుట్టూ చీకటిని చూసి, భయమేసి, 'అమ్మా' అని ఏడ్చింది. ఆకులూ, తొడిమలూ దగ్గరగా తీసుకుని భయంలేదని వూయించాయి ఆతెల్లని పసి పువ్వుని.

'ఏదీ?' అంది పువ్వు.

'ఎవరు?' అంది తల్లి తీగ చీకట్లోంచి.

'నన్ను నీదగ్గరకి తీసుకవొచ్చాడూ, అతను?'

'ఎవరు తీసుకొచ్చారు? నేనే తెచ్చుకున్నాను నిన్ను; నా గారబాన్ని, నా బంగారాన్నీ నా ముద్దుల మురిపాన్ని నిన్ను.'

'నువ్వేనా? ఎవరో అనుకున్నాను. నువ్వేనా నా చేతిని పట్టుకుని నక్షత్రాల మధ్యనుంచి ఆడుతో, నవ్వుతో, అట్లా తేలివొచ్చి నన్నిక్కడ దించింది? ఓ సారి కనపడు.'

'తెల్లారనీ. నన్ను చూద్దుగాని. ఇప్పుడు పడుకో.'

'భయమేస్తోంది. కిందికి పడిపోతానా?'

'నేను పట్టుకున్నాను కాదూ!'

'ఆకలేస్తోంది అమ్మా?''

'పువ్వునోట్లోకి వెచ్చగా, తియ్యగా, వొంటినంతా సంతోషంతో, నింపుతో పాలు వచ్చాయి.

'వొచ్చానా?' అని వొళ్ళో పెట్టుకుని వూపింది గాలి.

'అమ్మా? ఏమిటి అలా పాకుతోంది నా వెనుక?

'ఏం లేదు! అది పాము. తిండి కోసం తిరగుతోంది.'

'నన్ను తింటుందా?'

'నిన్నెందుకు తింటుంది? చాలా మంచిది. పిట్ట పిల్లల్ని తింటుంది; మన జోలికి రాదు.'

పెద్దపెద్ద చెట్ల వెనకనుంచి అర్ధచంద్రోదయమౌతోంది. కళ్ళు పెద్దవిగా విప్పింది పువ్వు. చెట్లకొనలు మెరుస్తున్నాయి. నేలమీద సందుల్లోంచి చారలుగా వెన్నెల పాకుతోంది చీకటిని పక్కలకి తోసుకుంటో చుట్టూ అడివిని చూసి –

'చూడు అమ్మా చూడు' అంటో చప్పట్లుకొట్టి ఆడింది పువ్వు.

నిద్ర కళ్ళతో పాడుతోంది తల్లి.

'ఎంత అందంగా వున్నావు అమ్మా!'

తనకళ్ళకి అందక తల్లిని తీగెల చీకట్లలోకి పెన వేసుకున్నాయి. పరిమళాలలో విరబోసుకుని నల్లని నీడల్లో వూగుతున్నాయి ఆకు గుబుర్లు.

'ఎవరి మీద నమ్మా, కావలించుకుని అల్లుకున్నావు? అతనెవరు. గంభీరంగా అట్లా నుంచున్నాడు నీ బరువు మోస్తో?'

'మీనాన్న'

'అమ్మా,అమ్మా, అమ్మా! ఎవరు అట్లా కిరకిర మంటారు అమ్మా, పట్టుకో నన్ను.'

'అవి కోతులు మీనాన్న కోసం వొస్తాయి. నిన్నేం చెయ్యవు అవి.'

మరినాన్న వాటిని –'

తనపేరు పిలుస్తున్నాడు. పాడుతో వెన్నెలలో తేలి తన చుట్టూ మూగుతున్నారు పుష్పకిన్నెరలు. తనెరుగును వాళ్ళని.

'పుట్టావా? నువ్వు ఇక్కడ పుట్టావా?'

--చుట్టూ మూగి, పువ్వుని కడుగుతున్నారు. రేకుల్లో చిన్న చిన్న నొక్కులు అందంగా దిద్దారు, మంచు మూత్యాలహారాలు వేశారు. వాళ్ళవెనక తనకి కనపడకుండా నీడలో ఎవరు నుంచున్నారు? తనకి తెలుసు ఎవరో! ఎప్పటెప్పటినుంచి? అనంతకాలంనుంచి. అనేక రూపాలలో, అనేక లోకాలలో, అనేక ఆనందాలలో తనతో చెయ్యి కలిపి ఎన్నడూ తనని వొదలని ఆ నీడ ఎవరు?

తనతలపై నించి, చీకట్లలోనించి తియ్యని పిలుపు. దూరంగా దేనికోసమో అరుపు. ఆకులన్నీ నిలచి వింటున్నాయి. గాలి చిన్న తరంగాలతో పులకరించింది.

ఎవరు? ఎవరు? ఎంతవెతికినా కనిపించని ఎవరు?

'అమ్మా, అమ్మా, ఎవరు?'

'కోవెల'

'ఎవర్ని పిలుస్తుంది?'

పిరియుణ్ణి.'

'రాడేం?'

'చీకటి.'

'మళ్ళీ పిలవమను.

'పిలుస్తుంది.'

'ఎంత అందమమ్మా ఈ లోకం? నెనెక్కడ వున్నాను ఇక్కడికి రాక?'

పువ్వుకి ఎదురుగా, పెద్ద కాంతి పుష్పం అంధకారపు తూర్పుశాఖన వికసించి జ్వలిస్తోంది. తేలికగా తనని కప్పి నవ్వించే మబ్బు తెరలోంచి తన వెలుగు చేతుల్ని జాస్తోంది పువ్వువేపు.

ఉత్సవాలు, వాయిద్యాలు, అరుపులు, సంతోషాలు.

వూడుస్తున్నారు? తోరణాలు కడుతున్నారు? జయ జయధ్వనాలు చేస్తున్నారు? ప్రతి మబ్బుకీ రంగుల్ని అలంకరిస్తున్నారు. ఆత్రుతగా సంతోషాన్ని ఆపుకోలేక ఇటూ అటూ పరుగెత్తుతున్నారు. అనిల కుమారులు దుమ్ము దులుపుతూ, అందర్నీ మేలుకోమంటూ, ఎండిన ఆకుల్ని దూరంగా తోసేస్తో, చెట్లు గాలిలోకి వొళ్ళు తెరుచుకొని ఆరగిస్తున్నాయి ప్రథమ భోజనాన్ని ....

కాంతి, కాంతి ప్రపంచమంతా కాంతి ఆకాశాన్నంతా ఆనందంతో నింపుతో, కాంతి, అలలమల్లే కాంతి విరుచుకు పడుతోంది లోకంమీద.

లోకం రూపవేే మారింది. సగం చందమామ నవ్వుతో నమస్కరించి ఆకాశంలోపల కరిగి పోయినాడు. లోకాధిపతి వలె వెలిగిన వేగుచుక్క భయంతో ఏమూలకో వొదిగాడు. మబ్బులు సిగ్గుతో రంగుల్ని కడిగేసుకుని, తెల్లని వొళ్ళతో పక్క పక్కల ముడుచుకున్నాయి.

దేదీప్యమానమైన కాంతితో ఎర్రగా ఎక్కడా కల్మషాన్నీ, అంధకారాన్నీ, అల్పత్వాన్నీ సహించని క్షమించని దివ్యనిర్మల తేజస్సులు చిమ్ముకుంటో బయల్దేరాడు మార్తాండుడు.

పక్షులన్నీ రెక్కలుచాచి ఎగురుతున్నాయి. మృగాలు వొళ్ళు విరుచుకుని కదులు తున్నాయి. పవనకుమారులు చెట్ల ఆకుల చివరల్లో కూచుని భయంగా చూస్తున్నారు.

సమస్తమూ మరచి కళ్ళుతెరుచుకుని చూస్తున్న పువ్వువైపుకి తీక్షణంగా ఒక్క కిరణాన్ని విసిరాడు సూర్యుడు.

'చచ్చాను' అని కళ్ళుమూసుకుంది కన్య. వొళ్ళంతా వొణికింది. దెబ్బతిన్నట్లు సొమ్మసిలింది. తానంతా ఎర్రగా ఐపోయింది. ఒక్కసారి తన మొదట్లోంచి, నేలలోంచి చీల్చుకుని తనలోకి దిమ్మరించే అమృతంతో తానంతా నిండి పోయింది.

'అమ్మా' అని వొక్క అరుపు అరిచింది. భయంకాదు. సంతోషంకాదు. నవయవ్వనం.

తన లోకి ఆ లేత ఎండ. వెన్నెల, కింది గడ్డి నవనవ. ఆకాశంలోని నీలపు నునుపు. తన తండ్రికొమ్మల బలం. కోవెల కంఠంలోని జాలి, గాలిలోని అర్థంలేని అల్లరి. తన తల్లి వేళ్ళ కింద భూమిలోని అనర్గళసారం – అన్నీ ప్రవహించాయి.

తనరేకుల్లో తళతళలు, తన యీనెల్లో నున్నటి ఉబుకు. తనబొడిసెల్లో పగలడానికి సిద్ధమైన మదపు సౌరభం తన తొడిమలో విశాలమౌతున్న బలం. తన సమస్తంలో ఆగని, అంతులేని కారణంలేని, కాంతి. అకస్మాత్తుగా తనని ముంచుతో చీలుస్తో పైన దొర్లి సముద్రం అలలమల్లే, మూర్ఛలు తెప్పించే పరిమళం. తనవి, తల్లివి గాలివి. ఆకాశాన్ని నింపి పొర్లే అలలుగా జ్వాలలుగా తనలో నించి పరిమళాలు.

పట్టలేక పక్కుమని నవ్వింది. ఆ నవ్వు ఎండకే కాంతినిచ్చింది.

అ మత్తుకి, ఆ మాధుర్యానికి ఆకాశం కిందికి దిగిరావొద్దా? గాలి యీవార్త ముల్లోకాలలో ప్రకటించవద్దా? ఆ కాంతి అంతా ఒకటై తనకి హారతి ఇవ్వద్దా – యీ చెట్లు, పక్షులు, కీటకాలు, మృగాలు, యీ అనంతాకాశం. సూర్యచంద్రులు, యీ లోకమే తన పరిమళ సౌభాగ్యంకోసం సృష్టిపొందలేదా?

తనముందు ఇం కెవరు?

అల్లరిగా గంతులేసింది. చప్పట్లు కొట్టింది. కళ్ళల్లోంచే కాంతుల్ని విసిరింది. ఎవరు అటు వెళ్ళినా ఆకుల వెనక దాక్కుని తొంగిచూసి పకపక నవ్వింది. తన రేకుల్ని వూపింది. పరిమళాన్ని ఎక్కడా అంతంలేని భాగ్యంమల్లే విరజిమ్మింది ప్రపంచంమీద.

సంగీతాలతో, నృత్యాలతో సోలుతో, తూగుతో, చుట్టూ మధుపాలు సేవించి వెంబడిరాగా, పూలని లెఖ్ఖకింద తలెత్తి చూడకుండా, గర్వంగా, యవ్వనంతో మదించి, వొంటినిండా పచ్చని పుష్పరజం చల్లుకుని పోతున్నాడు మధుపం.

ఎండలో రజంలోంచి నల్లగా మెరిసే అతని దేహం, క్రూరమైన తొండం, రక్తంవలె ఎర్రనైన కళ్ళు. గాలివి శూలాలవలె గుచ్చె పెద్ద మీసాలు చూసి వొణికింది పువ్వు.

'అమ్మా! ఎవరది!' అని తల్లి ఆకుపచ్చ పమిటలో దూరింది.

నవ్వి కూతురు తల నిమిరింది.

'నీజోలికి రాడులే' అంది కొంటెగా తల్లి.

'రాడా? ఎంత పొగరు?' అంటో ఆకుల్లోంచి సగం తొంగి చూసి, పరిమళాన్ని విసిరింది పువ్వు వూపిరాడనీక మొహానికి అడ్డుపడి. రెక్కల బలాన్ని లాగేసే ఆ పరిమళానికి తల తిరిగి ఆగాడు మధుపం.

'అమ్మా! ఆగాడు' అంది భయంగా పువ్వు.

తనని ఆగనీక, నిలవనీక, ఏమిటి ఆ బాధ? తియ్యని మత్తెక్కించే ఆ వేదన! ఏమిటో తనకి తెలీక, భయపెట్టి, తనని తొందరచేసే ఆ కాంక్ష!

తిరిగాడు తనవేపు.

పొమ్మన్నాడు అనుచరుల్ని, మళ్ళీ ఇంకోసారి కొత్తపూరజం అతనినిండా చల్లి అలంకరించి ఎగిరిపోతున్నారు మిత్రులు. చుట్టూ ఆకులమీద వాలి నవ్వుతున్నారు పోకిరివాళ్ళు.

తన వేపు ఎగురు తున్నాడు. అతను, బలంగా, ధైర్యంగా అతనికి ఎవరు ఎదురు అన్నట్టు, ఎండలో మెరుస్తో, తేలుతో, గాలిని చీల్చుకుంటో వొస్తున్నాడు అనివార్యంగా.

సిగ్గు, సిగ్గు, సిగ్గు.

తన గర్వం, అధిక్యం,విజృంభణ – ఏమిలేదు దాక్కుంది ఇంకాలోపలగా.

వొస్తున్నాడని భయం సంతోషం.

తీరా రాడేమోనని దిగులు, న్యూనత.

వొస్తున్నాడని గర్వం సిగ్గు.

ఏమిటి అంత స్వతంత్రం?

ఏమిటి అంత ఆలస్యం?

తను తప్ప ఇంకేం కనబడకుండా ఐ తన చుట్టూ ప్రాధేయపడి పాడాలి.

తను మాత్రం అందక, ఆకుల్లో తప్పించుకుని వేధించాలి.

నిర్లక్ష్యంగా, అవలీలగా ఆకుల్ని వొత్తిగించి తనని నలుగురిముందూ బాహాటం చేశాడు. క్రీగంటతో చూసి, 'పో, ధూర్తుడా!' అంది. కాని తన కంఠస్వరమైనా అది? ఏమిటా తియ్యదనం, ఆ ఆహ్వానం? తనెంత ప్రయత్నించినా తనకి లోబడని ఆ హృదయారాటం?

వెడల్పయిన స్వరంతో జుమ్ముమనే ఆ ఆపులేని ప్రేమగీతాన్ని ఆలాపిస్తో తన చుట్టూ తిరుగుతున్నాడు. ముందుకాళ్ళని తన వేపు జాచి, రెక్కలమీద రంగు రంగులుగా మెరుస్తుఎండ, అతని వొంటిమీది రజపు మదపు వాసన తల తిప్పుతోంది.

పొంగి వచ్చే వరదమల్లే ముంచేసింది తనకింకేం తోచకుండా ఆ మధుప గీతం, సముద్రపు హోరుమల్లె రక్తపు పోటు మల్లె.

అడుగుతున్నాడు. నవ్వుతున్నాడు తలవొంచి ముందుకాళ్ళతో ప్రాధేయపడుతున్నాడు. నీకోసమే అనంత కాలం నించి వెతుకుతున్నాను నా ఐశ్వర్యాన్ని నీ పాదాల ముందు గుమ్మరిస్తాను. తలెత్తి ఒకసారి నావంక చూడు అంటున్నాడు.

అన్నీ అబద్ధాలు కాని, ఎంత మధురమైన అబద్ధాలు!

నీవొక్కతవేనే నాకు అన్నాడు ఆ పుష్పరజమంతా ఎక్కడిదో ధూర్తుడు.

తను తెల్లన రేఖలు మెరిపించి నవ్వు నవ్వి దాక్కుంది ఆకుల మధ్య గాలి సహాయంతో.

అతను బలహీనంగా, మృదువుగా కొమ్మల్లోనూ దాక్కునే తనకోసం ఇంకా రాడేం? వెళ్ళిపోడు గదా? మెరుస్తు రెక్కలవూపుతో లెక్కలేని పువ్వులమధ్య ముల్లోకాలలో అవలీలగా సంచారం చేయగలిగిన అతడు – ప్రత్యేకం తన కోసం – తనముందు ప్రాధేయ పడుతున్నాడు.

'పో!' అంది పోతాడేమోనన్న భయంతో.

మధుపం ఆ మాటతో ఆమె తన స్వంతమైనట్టు అధితార మైనట్టు సంకోచం లేకుండా విహరించే రాజ్యసీమ ఐనట్టు కరుకు గోళ్ళతో మృదుపత్రాలు ఏమౌతున్నాయో అనేదృష్టి లేకుండా వాలాడు పువ్వుమీద.

'అమ్మా! అని పెద్ద కేకేసింది – ప్రాణం పోతున్నట్టుగా,.

అమ్మ పలకలేదు. తనని వొదిలారా! అందరూ వొదిలారా! ఇదే అంతమా! తన ప్రాణాలు ఎగిరి పోతున్నాయి.

నిర్దయుగా ఏమి తన అనుజ్ఞా లేకుండా క్రూరంగా గోళ్లతో చీల్చి తలమార్చి తన ఎన్నడూ తనలో ఉన్నదని తెలీని తన గర్భకుహరాంతరాన్ని తొండంతో చేధించి తాగుతున్నాడు మధువు నంతా.

వొళ్ళు చీలికలౌతోంది, రక్తాన్నే తాగుతున్నాడు. వెనక కాళ్లతో పక్కల్ని సాగదీసి చింపుతున్నాడు. ఇంక తనెట్లా బతకడం? ఎట్లా మొహమెత్తడం?

కాని అప్రయత్నంగా రేకలతో అతన్ని కప్పి దాచుకుంది. తన ఈనెలతో సన్నని వొంపుతిరిన నడుముని కావలించుకుని దగ్గిరికి లాక్కుంది. తనలోని పచ్చని పరిమళపు గంధాన్నంతా అతని నిండా చల్లింది. తననే తా నర్పించుకుంది.

'ఇంక నన్ను వెళ్ళకుమని ' వేడుకుంది. 'నేను నీదా'న్నంది. 'నీకన్నా ఇంకేం లే' దంది.

ఇంకా, ఇంకా. ఇంకా – నాలో ఇంకేం మిగలకుండా నా ప్రాణాన్నే, ఆత్మనే తాగెయ్యమని రహస్యం పలికింది.

ఝల్లుమంది వొళ్లు. తాను చూసిన సూర్యులు వెయ్యిమంది తన కళ్లముందు భగ్గుమన్నారు. రాత్రి నక్షత్రాలన్నీ భగ భగ తనచుట్టూ నాట్యంచేశాయి. సముద్రాలు హోరు మన్నాయి. ఎట్లా భరించడం యీ ఆనందం! యీ బాధ, యీ తీపి, యీ తీపు!

గుండె బద్దలు కాదా! నాళాలు చీలిపోవా? తనరేకులే చించుకుని రాలిపోవా!

ఆగలేక పట్టుకుంది, దగ్గరిగా కప్పేసింది మూర్ఛపోయింది.

వొదిలేశాడు తనని కరుణామయుడు, మధురమూర్తి. తనని వొదిలేసి తన కళ్ళలోకి నవ్వాడు. ఏమియ్యగలదు తాను? చాలా హాయిగా సంతుష్టితో తన కళ్ళలోకి నవ్వాడు.

ఎవరు? తానెట్లా తీర్చుకోగలదు. ఈ కృతజ్ఞతని!

నమ్రతతో నమస్కరించింది.

తనమీద కాళ్ళూని, అవలీలగా గాలిలోకి ఒక్కదూకు దూకి చీకటి వెలుగులాగు మెరిసి రెక్కల్ని జాచి, ఒక్క చూపు తనవైపు వెనక్కి చూడకుండా వెళ్ళిపోయినాడు. అతని నెచ్చెలిగాళ్ళని ఒక్క కేకతో పిలిచి, వాళ్ళతో ఉల్లాసంగా నవ్వుతో తన ఉనికినే మరిచి, అతని వెంటబడి అడ్డుపడే తన హృదయాన్నే తోసేసి, తనకు తెలీని తాను అందుకోలేని నీలపు లోకాల్లోకి, ఆకుపచ్చకాంతులమధ్యనించి ఎగిరి పోతున్నాడు కనపడ్డంత దూరం దిగులుతో తలవొంచి చూస్తోంది. తానా? కదలడం చేతకాదు.

ఆకుల తెరచాటున సిగ్గుగా పెరిగిన కన్య. ఏమని తాను లోకం కళ్ళముందు, సిగ్గువిడిచి, అతన్ని అనుగమించగలదు?

తనకే రెక్కలుంటేనా? ఇంక ఎటూ చూడకుండా తల్లిని, తండ్రిని, ఆకుల్ని మిత్రుల్ని, సమస్తమూ మరిచి అతనివెంట సహచారిణి అయి సేవ చెయ్యదా?

కాని, అబల.

దీవిస్తున్నారు. లాలిస్తున్నారు.

తనచుట్టూ చిన్న చిన్న వనకన్యలు చేరి పాడుతున్నారు.

తన వొంటివంక గర్వంగా చూసుకుంది. ఎంతో సాఫల్యంతో నిండుతనంతో, లోతుతో బరువెక్కిన తనవంక చూసుకుని పొంగి పోయింది. సూర్యుడు పైకిలేచి పెద్దచెట్ల ఆకునీడల్ని మంటపెడుతున్నాడు. గుంపులు గుంపులుగా చిలకలు ఆకుపచ్చ మెరుపులు మల్లే ఎగిరిపోతున్నాయి. సీతాకోకచిలుకలు తప్పతాగి ఎండలో తూలుతున్నాయి. రంగురెక్కల్ని గర్వంగా గాలిలో చాచి, సోమరిగా లేచిపోతున్నాడు గరుడుడు మబ్బులమధ్య.

మెల్లగా పొట్టివై పోయే నీడల్ని సోమరిగా చూస్తూ, శాంతంగా కూచుంది. పువ్వు బలంగా శక్తిని భూమి వేళ్ళ లోంచి తనలోకి లాక్కుంటో, తన అందమంతా పోతేనేం? పరిమళం లేకపోతేనేం? కేసరాలు అనేవి వొడిలి తన పత్రాలమీదనే వాలిపోతేనేం? తనవైపుకి కాంక్షతో మధుపాలు చూడకపోతేనేం? ఇప్పుడు తనచూపు తనలోపలికి...తన జీవితానికి అర్థమే మారిపోయింది.

తనలోపల కొత్తప్రాణం కదులుతోంది. చోటుకోసం వెతుక్కుంటో తన పక్కల్ని సాగతీస్తోంది. మధుపం తననిండా విరజిమ్మిపోయిన పుష్పరజంతో పచ్చనై జారిపోయిన తన పత్రాల్ని ఎండ వెచ్చదనానికి విప్పుజెప్పి, తనచుట్టూ జరిగే సృష్టి ఉత్సవంలో తానూ ఒక ముఖ్యపాత్రధారిణిననే గర్వంతో, ఇంకేం కావాలా అనే స్థిమితంతో, నిర్లక్ష్యంగా చూస్తోంది – క్షణమైనా ఆగక నిరంతరంగా అలలమీద నాట్యంచేసే సృష్టిలీలవి.

గాలి మీద చిందులు తొక్కుతోంది ఎండ.

ఆకాశాన మధ్య మండిపడే భాస్కరుడి కంటపడింది ఆ పువ్వు తల్లి. క్రూరంగా చూస్తో ఎదుట నిలిచింది కాలం. పరిమళంలేని, మధువులేని, రంగుతప్పిన ఆ పువ్వుని అనవసరమని తల వూపింది సృష్టి. రేకులు రంగు తప్పి ముడతలు పడ్డాయి. కేసరాలు ఒక్కొక్కటే వూడి జాలిగా ఆకులిమీద వాలుగాలివూపుకి దుమ్ములో పడ్డాయి. కాని దృష్టిని తన గర్భం వేపు తప్పి, తననీ, తన అందాన్నీ, ప్రపంచాన్నే మరిచింది పువ్వు.

మబ్బులనుంచి చివరి రంగుల్ని పిలుచుకుని సూర్యుడు ఎప్పుడు కడసారి శెలవు చెట్ల చిటారికొమ్మలమీది గరుడులనుంచి తీసుకొని వెళ్ళిపోయాడో, ఎప్పుడు శాంతి గీతాల్ని వాయుకుమారులు పాడి కొమ్మల్లో కూచున్నారో, ఒక్క క్షణం విశ్రాంతిలేక తిరిగిన జీవులన్నీ ఎక్కడెక్కడ అన్ని వ్యాపుర్తుల్నీ వొదిలి నీడల్లో వొదిగాయో, పక్షులూ, కోతులూ తనతలపై గుబుర్లలో ఎప్పుడు మాటుమణగాయో గమనించనైనా లేదు పువ్వు.

వెతికి వెతికి మూలమూలల దాక్కున్న వెలుతురుని మింగేస్తోంది వెయ్యినాలుకలతో చీకటి.

మొదటి నక్షత్రపు మిణుకు మిణుకులోంచి జారిన కాంతి రేఖమీద కూచుని వొచ్చి నిలిచాడు తనముందు.

తనపేరు పిలిచాడు.

'ఎవరు' అంది పువ్వు. కాని తెలుసు తనకి.

గజగజవొణికింది. చుట్టూ చూచింది ఏడుస్తో.

'రా' అన్నాడు.

'నాపాపాయి' అంది.

'నీ ప్రాణాన్ని నీ పాపాయి కిచ్చినాతో రా' అన్నాడు నవ్వుతో.

'ఎట్లా రానూ!' అని అరిచింది చివరి అరుపు.

తనచేతిని పట్టుకుని, కన్నీళ్ళు తుడిచాడు.

'చూడు' అన్నాడు.

లోకమంతా పెద్ద వెలుగు, అన్ని రూపాల్నీ, భిన్నత్వాల్నీ తనలో కరగించుకుంటున్న మెత్తని వెలుగు నేలమీది ఎండుటాకులనించి, ఆకాశాన నక్షత్రాలదాకా, అన్నిటిని ఏకంచేసే దివ్యకాంతి, అంతా, అంతా ఆ వెలుగంతా అతను, అనిచోట్లా అతను.

పెట్టలోని ఆ కళ్లని నింపుతో, పట్టుకు చీల్చుకు తింటో, చీకట్లో దాక్కుంటో, పిల్లకి రసం తాగిస్తో, చంపుతో, ఏడుస్తో, నవ్వుతో, కోపంతో దూకుతో, ఆనందంతో వూగుతో – ప్రతిమూలా అతను. తన పాపాయిని లాలిస్తో ఆడిస్తో అతను.

నవ్వుతో తన వార్ధక్యం, నిరర్థకత్వం. ఎండుతనం అంతా పోయి బాల్యం, యవ్వనం, బలం, సంతోషం, మాతృత్వం, ప్రేమ అన్నీ అతనిముందు అర్పించి మొక్కింది.

అతని చెయ్యి పట్టుకుని అనంతాకాశంలోకి ఒక్కదూకు దూకింది. ఇంక భయంలేదు. విచారంలేదు. సందేహంలేదు. సమస్తమైన ప్రపంచంతో, సకాలంతో అతి సన్నిహితుడతడు – అతని వేళ్ళను పట్టుకున్న తన నింక ఏ మూల ఏ రూపంలో నిలిపినాఆ కొత్త ఉండదు. తనకోసం చేతులు జాచివుంటాయి. చిరునవ్వులు వెలసి ఉంటాయి. తన ఆగమనంకోసం గొప్పవిలువలుంటాయి. ఆకాశంలో తేలుతో, భక్తితో అతని మొహంవంక చూసి పక్కున నవ్వింది – ఆనందాన్ని అణుచుకోలేక.

---

## చలంగారి ప్రేమలేఖ

ప్రియురాలు దగ్గర లేనప్పుడు ఆమెతో ఇంటిమేట్‌గా మాట్లాడడమే ప్రేమలేఖ. అంతరంగికుడైన మిత్రుడితో హృదయంలోని మార్దవమైన అభిప్రాయాల్ని చెప్పుకోడమేప్రేమలేఖ! మన ఆత్మని వాళ్ళ ఆత్మలతో దూరాన్ని కాలాన్ని జయించి, ఐక్యం చెయ్యడానికి చేసే ప్రయత్నమే ప్రేమలేఖ! నన్ను మరిచి పోవద్దు సర్వకాల సర్వావస్థల్లోనూ నిన్నే అన్వేషిస్తున్నానని జ్ఞాపకం చెయ్యడమే ప్రేమలేఖ.

(చలంగారి ''ప్రేమలేఖలు'' రెండు భాగాలుగా ప్రచురించ బడ్డాయి. మొదటిభాగానికి 1929లో ఉపోద్ఘాతం వ్రాస్తూ '' లేఖలు రాసుకోవాలంటే మిత్రులమధ్య వియోగం అవసరం'' ఆ మిత్రుల మధ్య కొంత ఉన్నాతాకర్షణ, ఎమోషనల్ ఫీలింగ్ వుంటేగాని లేఖ రాణించదు'' అన్నారు. 1941లో రెండోభాగానికి మొదటి వాక్యాలు వ్రాస్తూ తన ప్రియురాలిని సంబోధిస్తూ వ్రాసిన మాటలివి, '' మరల్చి, మత్తెక్కించి, స్వప్నాలలో లాలించి, మధురగానాలతో ఊగించి, ప్రపంచానికి వ్యర్థుణ్ణి చేశావు.''

మొత్తం 46 ఉత్తరాలున్నాయి. అరుణా పబ్లిషింగ్ హౌస్ 1982 లో ప్రచురించిన ఎడిషన్‌లో ఇవి మొత్తం మూడువందల పేజీలు పట్టాయి. ఈ ఉత్తరాలలో తనని గురించి, తనప్రియురాలినిగురించి, తన జీవితానుభవాలని గురించి వ్రాసిన వెన్నో విషయాలున్నాయి. ఇవన్నీ ఊహా కల్పనలే అనుకున్నా, కొన్ని నిజంగటి పరిస్థితులగురించి వ్రాసినట్లే కనిపిస్తుంది. వీటన్నిటి సారాంశం తీసుకొని క్లుప్తంగా ఒక ఉత్తరం మాత్రమే వ్రాయండి అని అడిగితే చలంగారు ఏం వ్రాస్తారో? ఈ ప్రశ్నే ఈ క్రింది రచనకి ప్రోత్సాహం. చలంగారి స్వంత మాటలతో, వారి ''ప్రేమలేఖలు'' లోంచి సంగ్రహించిన వాటితో, ఈ ''లేఖ'' సమకూర్చబడినది. సంఘం పైకి చెప్పుకోలేనివి, సంఘం మరచిపోదలుచుకున్నవి, ఉన్నా లేవనుకుని మభ్యపడేవి-అనేక విషయాల గురించి నిర్భయంగా వ్రాసి చలం రచయితలకి, పాఠకులకి ''స్వతంత్రత'' యొక్క విలువ నేర్పాడు చలం. ''హిపోక్రసీ'' కి చోటునిచ్చే ఆలోచనలు, రచనలు, సాహిత్యానికి ద్రోహులు అని చలంగారి మతం-పి.వి.జి.)

అర్ధాంగికి,

నీకు ఉత్తరం రాస్తున్నానంటే నా మనసుకి చాలా అద్భుతంగా వుంది. ఇదే మొదటిదీ ఆఖరుదీ అవుతుందా, లేక నాజీవితమే నీ పాదాల వద్ద అర్పించే ప్రేమలేఖ కాబోతుందా అని.

నేనిప్పుడు ఎక్కడ కూర్చుని రాస్తున్నాననుకున్నావు? మా బంగళా ముందు మామిడిచెట్టు కింద ఈజీచైర్‌లో కూచుని. రెండు తెల్లని మబ్బులు, యెండతోనిండి, వొకదానివేపు వొకటి జరుగుతూ ఉంటే చూస్తున్నాను ఇందాకణ్నించి. ఆ మబ్బుల్లోనూ, యీగాలిలోనూ, చిన్న యెండలోనూ నిన్నేతలుచుకుంటాను. నువ్వే పక్కన కూచుని ఉంటే! యింక ఏ ధ్యాసా, యే ఆశా లేకుండా అట్లా కల్పాంతంవరకైనా కూచోనా అనిపిస్తుంది. ఎట్లాంటి ఎంతచక్కని ఉత్తరం రాశాను నీకు! నువ్వు ఇట్లా, రాయవేం? నీలో రసత్వంలేదా? వుంది. పచ్చగా మెరిసే నీ కనుపాపల్లో చల్లగా నవ్వే నీ పెదవుల్లో ..ఎంతో కవిత్వం ఉంది.

నేను రాసిన ఉత్తరాలన్నీ చదువుతావా? ఎప్పుడూ ఇదేగోల! యిదే కవిత్వం, అని మొదలు చివర చూచి అవతల పారేస్తావా? నాహృదయరక్తంలో తడిపి రాసిన అక్షరాలు నీ కాళ్ళముందర పడాలని ఎంతగిలగిల కొట్టుకుంటాయో?

నిన్ను ఉత్తరాలు రాయమని ప్రార్థించటం, రాయకపోతే దూషించడం యిదంతా స్వార్థం. అధికారం. ప్రేమ అంతకన్న ఔన్నత్యాన్ని పొందాలి. నాకేమి హక్కుంది నీ స్వంతత్రాన్ని బంధించడానికి?

ఈ ఉద్యోగపు గోలతోనూ, అధికార్లతో పోట్లాటలతోనూ, నా తల తిరుగుతోంది. జీవితం చికాగుగా ఉంది. నాతల నీరొమ్ము మీద ఆనించుకుంటే, నీ చెయ్యి నా మెడచుట్టూ, నీ ముద్దులు నా పెదిమలమీద – యిట్లా పడుకుంటే – యీ గోలలన్నీ మరచిపోయి నిద్రపోగలను.

ఎప్పుడైనా నేను నిన్ను ప్రేమించినట్టు నువ్వు నన్ను ప్రేమిస్తావా? అంతకోర్కెతో దగ్గరగా లాక్కుంటావా? నా పెదవుల్ని ఆంత కాంక్షతో ముద్దు పెట్టు కుంటావా?

నిన్న రెండుమైళు షికారు వెళ్ళాను – ఎండలో, మధ్య దోవలో కాల్లో పెద్దముల్లు విరిగింది, తిరిగి వస్తూ ప్రతి ఆడదాని రవికా వెతికా పిన్ను ఉందేమోనని. ఈ దేశంలో పిన్నులున్నా పెట్టుకోరు

ఈలోకంలో గొప్పవాళ్లకి, వేదాంతులకి, అధికారులకి, విద్వాంసులకి, ఎవరికీ అర్థం కాదు ప్రేమ అంటే. అందుకనే తేజోవంతమైన ప్రేమ చిన్నెలు, యితరుల మొహంలో

కనబడగానే అదిరి పోతారు. ఆశ్చర్యపడతారు.మన ప్రేమని అర్థం చేసుకోలేక వికృతంగా మార్చి చెప్పుకుంటారు. వాళ్ళ క్షుద్రహృదయాలకి ఎట్లా అర్థం అవుతుంది?

నన్ను ఒకరాత్రికూడా సరిగా శాంతంగా నిద్రపోనీదు, నీమీద నాప్రేమ .నీ విక్కడున్నప్పుడు నిద్రలో కదిలినప్పుడుల్లా ఉలికిపడి లేచేవాణ్ణి. ఎన్నినెలలకో కాని నిన్ను చూడనా, యీ లోపల నా జీవితం వ్యర్థమనిపిస్తుంది. నువ్వు వెళ్లెటప్పుడు నీ చిన్ని చేతులతో నా కళ్లుమూసి, నిద్రపుచ్చి, మంత్రంపెట్టి, అన్ని నెలలూ మత్తులో వుంచి, మళ్లీనవ్వు వొచ్చినప్పుడు, నన్ను లేచేటట్టు చేస్తేబావుండునునువ్వునాకు చెప్పిన అరేబియన్ నైట్స్ కథలో ఎవరో దేవతలు చైనా దేశపు రాకుమారిని ఒకరాత్రి హఠత్తుగా బాగ్దాద్ రాజకుమారుని పక్కలో పడుకోబెట్టి, తెల్లవారే తీసుకుపోయినారు కదా! ఆ దేవతలు యీ కాలంలో లేరా, ఉండి నామీద కనికరించరా?

బైట నౌకరీ, యింటో చాకిరీ! ఇంతేనా నీజీవితం! కాని యింకేం ఉంది, యింకేం వుండాలి? అని తర్కించుకుంటే, నీ ప్రేమ ఒక్కటే వర్త్ హావింగ్ అనిపిస్తుంది. నేను రోజు గోదావరి వొడ్డున షికారు వెళ్తున్నాను. కాని, నావెనకే నడుస్తో నాతో కలుసుకుంటో, కట్టవిరిగి నీళ్ళలో పడుతుందేమోనని భయపడి, నాచేతిని పట్టుకునే వాళ్ళెవరూ లేరుకదా! నది నిండు వరదలతో తుళ్లిపడుతోంది. మనం రెండునెలల కిందట ఆడుకున్న యిసిక స్థలాలన్నిటిపైనా పెద్దప్రవాహం పూడ్చి కొడుతోంది. ఒక వందేళ్ళలో కాలప్రవాహం మన జీవితచిహ్నాలు లేకుండా ప్రపంచాన్నంతా యిట్లానే పూడ్చేస్తుంది.

చల్లని నీళ్ళతో తడిసిన పెదవులు –మన మొహాల మీదనుంచి పెదవుల దగ్గరికి కారేవి– చల్లని గోదావరి జలం, పెదవుల ఆనందాన్ని పంచుకునేందుకు. అర్థరాత్రి వెన్నెలలో మెరిసే తెలుపు, సాయంత్రం సగం చీకటిలో దాక్కున్న సొగసు, చిన్న అలలు మెల్లిగా తడుపుతోంటే యిసిక పొందే ఆనందం, తుఫానులో వొడ్డునంతా మింగాలని విరుచుకుపడే భీషణత్వం– మనం చూడని గోదావరి మూడ్ ఉన్నదా? సరిగా మనప్రేమలోని వివధ ఛాయలవలెనే వుండేవి అవునా?

ఒకసంగతి జరిగింది. అది నీకు రాయాలి. కాని ఏమనుకుంటావో అని భయంగా వుంది. మొన్న నాకు కలిగిన ఆదుర్దా విషయమై ఏంచెయ్యడానికీ తోచక, నేను ఒక అమ్మాయి యింటికి వెళ్ళానని నీకు రాశాను కదా! ..ఆ పిల్ల బోగంవాళ్ళపిల్ల. స్కూల్లో చదువుకుంటోంది. ఆపిల్ల రాత్రులు తన వృత్తిలో ఉంటుందనీ, పగలు చదువుకుంటుందనీ తెలుసుకున్నాను. అమె వృత్తి సంగతి చాలామందికి తెలియదనుకుంటాను. రెండురోజులతరవాత ఆ అమ్మాయి మాయింటికి వొచ్చింది, తనకి పాఠాలు చెప్పమని. ఎట్లా నిరాకరించను? నాలుగు రోజులు వచ్చింది వరసగా, సాయంత్రమప్పుడు. నువ్వేమనుకుంటావో తొందరపడి, అని నీకు రాయలేదు. అది గాక నీవు ఆ అమ్మాయిని రానివ్వద్దని రాస్తే, ఎలా మాన్పగలనా అనే సందేహం కూడా బాధించింది.

నిన్నపొద్దున్న ఆమె వచ్చింది. నేను రాసుకో బోతూంటే నన్ను ఆపి కబుర్లులో పెట్టింది. చివరికి వెడతానని లేచి నాచిన్న గదిలోకి వెళ్లి పుస్తకాలు చూస్తోనుంచుంది. నేను గదిలోకి వెళ్లగ్గానే , నన్ను ఆనుకుని ఒకచెయ్యి నావెడమీదకి వేసి, మెడ వెనక్కివంచి నావెుహం చూస్తోనుంచుంది. ఆమె కళ్లూ. చక్కని వొళ్లూ, అందమైన ఆమె ఐనా నా కు యిష్టంలేదు. అందంకాదు ఇంక ఏదో ఆకర్షణవుంది నా ప్రేమను నిర్ణయించేది. ఆమెను ముద్దు పెట్టుకోడంకూడా కష్టమని పించింది. మెల్లిగా నవ్వి, దయగా దువ్వి, ఇవతలకి తీసుకొచ్చాను. చాలా కోపం వచ్చినట్టుంది. మళ్లీ రాలేదు. సరిగ్గా యేం జరిగిందో నీతో చెప్పేశాను. నా మనో భారం తగ్గింది. ఆశ్చర్యమే, నేనుకోరని యీఅమ్మాయి యట్లానన్ను సమీపించడం, నాకు యిష్టం రాకపోవడం.

ఇదీ జీవితం? ఎవడు సృష్టించాడోకాని! ఈ యవ్వనమూ, యీ వొంటరి తనమూ, కిష్టశాస్త్రి రాసినట్టు, అందిన పువ్వు పారెయ్యడమూ, అందని వాటికోసం చేతులు జాచడమూ! కొన్ని రాత్రులు ఎంత పిచ్చిగా ఉంటుందనుకున్నావూ, ఏ స్త్రీ ఐనా, ఎటువంటి స్త్రీ ఐనా కావాలనిపిస్తుంది, నేనెరగని ఆమె ఐతే చాలు. నన్ను లొంగతీసి, నన్ను మరిపించి, నావివేకాన్ని, నాటేష్టుని అణగతొక్కి, వెర్రెత్తించే మహోద్రేకం బైలుదేరుతుంది.

నాకు స్త్రీకావాలనే కోర్కె యీ రక్తంలో నాతోకూడా జన్మించింది. మధ్యాహ్నమే యీ గదుల్లోకి ఒకామె వచ్చింది. డబ్బుకావాలంది. మొహం వంక చూసి పంపించేసాను.

నిన్నరాత్రి నీమీద కలవచ్చి లేచాను. ఆ కలలో స్పష్టంగా నిన్ను చూసాను. అందువల్ల విరహం నన్నొక్కసారిగా ఆవహించి బాధపెడుతోంది. నువ్వు వెంటనే యిప్పుడు కావాలని వుంది.

ఎందుకా నామీద నీకు ప్రేమ అనుకుంటాను. అనుకుని అనుకుని, ఎట్లానువ్వు ప్రేమ చూపావో తలచుకుని నువ్వు రావాలని బాధపడతాను. ఎట్లాతెలుపగలను నా వాంఛ నీకు?

నాకు నీమీద పుత్తకామం తప్ప ప్రేమలేదని అనుకుంటావా! ప్రతి నిమిషం నిన్ను తలుచుకోడం, నీక్షేమానికే ఎప్పుడూ ప్రార్థిస్తో వుండడం, నిన్నెప్పుడూ నాదగ్గరే వుండాలని కోరుకోడం, యెట్లానిన్ను సంతోషపెట్టగలనా, నా జీవాన్ని నీకోసం యెట్లా వినియోగించగలనా అని వెతకడం – ఇదంతా కూడా కామమైతే నాకు కామంమాత్రమే వుంది.

నీ ప్రేమ, నీ స్నేహం ఒక మెరుపల్లే అప్పుడప్పుడు నాజీవితాన్ని వెలిగించి, యింకా గాఢమయిన అంధకారంలో వదులుతుంది. మళ్ళీ మెరుపు వచ్చిందాకా వెలిగిన మెరుపు జ్ఞాపకానందంలో బతకాలి నేను.

తాము అనుభవించిన, ప్రేమించిన స్త్రీలతో తృప్తిపడేవాళ్ళు అదృష్టవంతులు. ఎంత ఆనందాన్ని చేతుల్లో దగ్గిరికి లాక్కువనీ, ఇంకా కొత్త అందాల కలలుకనే నా వంటి దౌర్భాగ్యులకిసౌఖ్యంలేదు. నా ఆదర్శానికి, నావాంఛలకి, సన్నిహితంగా రాగలిగినదానివి నీవు ఒక్కతెవే కనక నిన్నే ప్రేమించగలుగుతున్నాను-ఎవరినీ ప్రేమించనంత గొప్పగా.

చాలాసార్లు నాకేమనిపిస్తుందంటే ఈలోకంలో నాకు తప్ప, యెవరికీ స్త్రీని గొప్పగా ప్రేమించటంతెలీదని! ఎంత అహంభావమో చూడు! ఎవరన్నా గొప్పవారన్నవారు కనపడగానే యిట్లా ఆలోచిస్తాను. వాళ్ళవంక చూస్తో, ఈయన ప్రేమించగలడా? ప్రేమిస్తున్నాడా! పోనీ సరిగా ముద్దుపెట్టుకోడం చాతవుతుందా? ఈ ఠీవినీ గొప్పతనాన్నీ స్త్రీ పాదాలముందు మోకరించగలడా? ప్రేమని యిమ్మని యేడుస్తాడా స్త్రీ ముందు?

నీప్రేమ 'డిజర్వు' కావడానికి నేనింకా 'ఎవాల్వు' కావాలి. నా హృదయం ఇంకా నిష్కల్మషం కావాలి. ఈ శరీరానికి ఆజ్ఞల్ని పెట్టగల దృఢత్వం కావాలి నా మనసుకి.

శరీరవాంచ తీర్చుకోవడంతో తృప్తిపడక, నిరంతరమూ ఉన్నతమైన రొమాన్సుకోసం వెతికే నా హృదయాన్ని చూస్తే నాకు గర్వం.. నీకిట్లా రాస్తోవుండగా నువ్వు నా యెదురుగా, నా భుజంమీద చెయ్యేసినట్టే వులికి పడ్డాను. కలంవేళ్లలో పట్టువోదిలి కింద పడ్డది. అశతో చుట్టూ చూశాను. ఏమీ తోచదు, నిరాశతో, ఇంత పిచ్చితో యెట్లా బతకను?

మనిద్దరిసంగతీ తలుచుకుంటేనే ఆశ్చర్యమూ, భయమూ కలుగుతాయి. ఎట్లా యింత తీవ్రంగా, మన హృదయాలంతటితోనూ ప్రేమించుకుంటున్నాం? ఈ విరహం, ఆశ, కలలు, వాయిలెంట్ ఫాషన్, టెండర్ ఎఫెక్షన్, చివరికి ఇవన్నీ యెక్కడ అంతం? ఈ ప్రేమ అసలు మాయా, కలా, వాసవ్తమా?

నీమీది నా గాఢప్రేమనూ, నీ సౌందర్యంమీది నా మహాకర్షణనూ తలుచుకున్నప్పుడు, నా జీవితంలో మృత్యువుతో అంతంకాదనీ, నేను ఈ శరీరమే కాదనీ, యెప్పుడో యెట్లానో, ఈ బంధనాలూ, నన్ను సంకుచించే ఈ వెమికలూ వూడి, నేను స్వేచ్ఛపొంది, నా అల్పభావాలన్నీ నశించి, ఈ ప్రపంచ లీలతో ఐక్యమవుతాననీ, నా హృదయంలో మండే ఈ స్వప్నాలన్నిటినీ, సార్థకం, నిరూపకం, చేసుకోగలదనీ అనిపిస్తుంది.

నువ్వు దగ్గిర లేకుండా యిట్లా బతికి యేంలాభమా అని యోచిస్తున్నాను. దేవుడేమంటాడో! అతని ఉద్దేశ్యమేమిటో! ఆ దేవుడు మన హృదయాల్లోనే ఉంటాడంటారే, నాహృదయమంతా నీతో నిండిఉంటే, దేవుడికి స్థలమేదీ! ఆ మాటంటే నాకు భయమేస్తుంది.

నేను దేవుణ్ని అడిగే వరం వొక్కటే - వాన, పిడుగులు, అపనిందలు, అవమానాలు, ఎన్నికానీ అతని యిష్టం! ఒక్కనిన్ను నాకిస్తేచాలు అంటాను. కాని వినేట్టు లేడు. ఇంత పెద్ద ప్రపంచాన్ని సృష్టించకపోతే, మనమింతదూరం అయిపోంకద!

చిన్నప్పుడు నీ బొమ్మ చూసినప్పణ్నించీ ప్రేమించాను నిన్ను, ఆ బొమ్మని మావాళ్ళదగ్గిరికి తీసికెళ్ళి ``ఈ అమ్మాయిని పెళ్లిచేసుకుంటాను'' అన్నాను. ``ఈ అమ్మాయా! ఏంఅందంగా వుంది?'' అన్నారు. ఇది కలకాదు. నిజమే రాస్తున్నాను, చెప్పానేమో నీకొకసారి. నీసంగతంతా తెలుసుకున్న తరవాత కూడా, పెళ్ళి అయిందని తెలుసుకున్న తరవాతకూడా నాకా సంగతులేమీ అభ్యంతరాలుగా తోచలేదు. ఎట్లాగో ఎప్పుడో నిన్ను కలుసుకుంటాననే నానమ్మకం.

విచిత్రంగా ఏ సంబంధమూలేని మనం కలుసుకోడమూ, అంతకన్న గొప్ప, ఏ అదృష్టంవల్లనో, ఏ వరం వల్లనో, నన్ను నువ్వు ప్రేమించగలగడమూ తటస్తించాయి. మిరకిల్సు అబద్ధాలంటారు చాలామంది. ఇంత అపూర్వమూ, అసాధ్యమూ, అసమాన్యమూ, అద్భుతమైన విషయం! నీకు ప్రతిరోజూ వుత్తరం రాయాలని ఉంటుంది. కాని చవకై మామూలయిపోతుందని భయం. నా హృదయంలోని ఈ ఆవేదన, నీవులేని ఈ శూన్యాన్నీ నీకెట్లా తెలియచెయ్యను. నువ్వు వెళ్లింతరువాత కథలూ, నాటకాలూ రాస్తున్నాను. నాకేంతోస్తుందంటే, నేను గొప్ప ``ఆథర్'' కాబోతున్నానని. కారణం కనపడదు. నవ్వకు. నేను రాసిన కథల్ని, నేను చదివిన కథలతో పోల్చి చూసుకుంటే నావి కూడా గొప్పవిగా తోస్తున్నాయి.ఈవేళ మధ్యాహ్నం యిక్కడ మాదిగ అమ్మాయిని కలుసుకున్నాను కొబ్బరితోటలో, ఒంటరిగా. అదంతా పెద్దకథ``మాదిగ అమ్మాయి'' అని ఒక కథ రాద్దామా అనిపిస్తోంది. కాని ఇట్లాంటి సంగతులెన్నో! రాసాన్తో లేదో చివరికి!

నువ్వే నా విశ్వాసదేవతవు, నాకార్యాలకూ, కథలకూ నీమీది ప్రేమే మూలసూత్రం, ఈశ్వరుడే వున్నాడని చెప్పుకుంటే: అతనే నిన్ను నాకు ప్రసాదించాడనుకుంటే, నీకన్న అతని మీద ప్రేమచూపాలనే భయంవల్ల ఈశ్వరుణ్ని దగ్గరికి రానియ్య తలుచుకోలేదు. నీకన్న అందమైనది. సుందరమైనది. నాకేమీ అవసరంలేదు. ఇట్లా ప్రాణమంతటితోనూ నిన్ను ప్రేమించ గలగడం ఎంత అదృష్టం!

ప్రేమించినవారి స్నేహాన్ని, అందాన్ని అనుభవించడమే, ఆ ఆనందమే ప్రేమకు అవధి, తృప్తి అని నమ్మాను చాలాకాలం. కాని అనుభవించినకొద్దీ, అనుభవంలో జనించే అశాంతిని పరిశీలించినకొద్దీ, కొంత అందాన్ని కావలించుకున్నా ఇంకా కావాలనే తృష్ణని తలుచుకున్న కొద్దీ, నాఅల్పత్వం, అసహాయత్వం నన్ను వెక్కిరించి ఇంకా గాఢంగా ఈ సమస్యలకు అర్థాన్ని వెతికేట్టు చేస్తున్నాయి.నువ్వు నన్నిలా ఆకర్షించి యీ ప్రపంచంలోని తక్కిన ఆనందాలన్నిటికి వ్యర్థుణ్ని చేశావు. పతివ్రతలు భర్తల ఆరాధనవల్ల అంత గొప్ప శక్తులు సంపాదించారే. స్త్రీని నిన్ను ఆరాధించే నాకు, గొప్ప శక్తులు కలగకూడదూ! నేనూ నువ్వూ కలుసుకునేందుకు ఎన్ని మార్పుల్ని, ఎన్ని విప్లవాల్ని కలిగిద్దును ఈ లోకంలో! ఆలోచించుకో.

మొన్న నువ్వు రాసిన ఉత్తరాలన్నీ మళ్ళీ చదివాను! ఎంత ఉద్రేకాన్ని, యెన్ని సుందరానుభవాల్ని, యెంత ఆనందాన్ని బంధించాం ఆ అక్షరాలలో, ఎన్ని కన్నీళ్ళు ఆ కాయితాలనిండా! ఎంత విరహం.

మన యిన్నేళ్ళ అనుభవానికి మిగిలిందేమిటి? ఇంకా అదేరకం స్నేహం, దేహాలు అలిసిపోయిందాకా, పనికిరాకుండా చెడిపోయిందాకా,అ అనుభవాల జ్ఞాపకం, తరువాత మధురమైన స్నేహం. అంతేనా! మనం రాసుకున్న లేఖలూ, జ్ఞాపకాలూ యింతేనా మిగిలేది?

మనకన్నీళ్ళు నవ్వులై ఏ యంగ్‌లవర్స్ పెదిమలో అలంకరిస్తాయి. మనం సాధించిన ప్రేమవిజ్ఞానం, తోవ వెతుక్కునే ఏ వెర్రి యవ్వనులకో వెలుగు చూపుతుంది.

స్నేహంలో దేవత్వాని కెత్తడానికి, విరహంలో కాలి మసినై గాలిలో కలిసి పోవడానికీ

దేనికైనా
నీవాణ్ణి,
చెలం.

# మ్యూజింగ్స్

(1976లో చలం సాహితి వారు 'మ్యూజింగ్స్' ని పునర్ముద్రిస్తూ , ''చలం రచనలన్నీ ఒకెత్తు- 'మ్యూజింగ్స్' ఒక్కటే ఒకెత్తు. వ్యక్తిగా, కవిగా, మేధావిగా, విమర్శకుడిగా, విప్లవకర్తగా చలం రూపం యీ పుస్తకంలో కనబడుతుంది. .. 'మ్యూజింగ్స్' లాంటిపుస్తకం తెలుగులో మరొకటి లేదు. కేవలం వ్యక్తిగతమైన ఆలోచనలూ, అనుభవాలూ, అభిప్రాయాలూ యింత అందంగా ఆకర్షణీయంగా పనికొచ్చేటట్టుగా మరెవరూ రాయలేదు. '' మొదట్లో మూడుభాగాలుగా ప్రచురితమైన ఈ 'మ్యూజింగ్స్' ని ఒకే పుస్తకంగా సుమారు ఆరువందల పేజీలకి పైగా అచ్చువేశారు.

ఇవి ఎందుకు రాశారు మీరు అని చలం గారినే అడిగితే ఆయన చెప్పేసమాధానం ఈ పేజీలలోనే కనబడుతుంది. ఇందులో ఒకచోట ఆయన రాసిన మాటలివి: ''ఇవన్నీ నా సంగతులు ఎందుకు వ్రాస్తానంటే, ఇవేమీగొప్పవని కాదు. లోకానికి వీటిల్లో ఇంటరెస్టు ఉంటుందని కాదు. నేను కాఫీ తాగినా, తాగకపోయినా; నాకు పందులమీద యిష్టమున్నా లేకపోయినా, లోకానికి పట్టిందని కాదు. ..నా ప్రణయాలుగానీ, ప్రయాణాలుగానీ, నా ఆలోచనలుగానీ నాకు పాఠాలు నేర్పినట్టే, యితరులకికూడా పాఠాలు నేర్పకపోతే సుఖంగా నిద్రపొయ్యే మనుష్యుల్ని కదల్చకపోతే, కాయితమూ అచ్చూ వృధా శ్రమ.''

జీవితం అంతా ఆలోచనలతో గడవడమే కాదు; అవి ధైర్యంగా , విపులంగా, ఎవరు ఏమనుకుంటారో అనే విచారమేలేకుండా, మనిషికి ఉండాల్సిన స్వేచ్ఛాప్రవృత్తిని అద్దం కట్టినట్టు చూపిస్తూ, పూస గుచ్చినట్టు కలం అరిగిపోయేటట్టు రాశాడాయన. ఇవి చదివి ఆ స్వేచ్ఛా ప్రవృత్తిని సంపాదించుకున్న వాళ్ళు ధన్యులు.

అరుణాచలం వెళ్ళాక వేదాంతం మీద ఆలోచనలు రచనలు ఎక్కువయ్యాయి. అది గమనించి ఒక స్నేహితుడీయనికి ఆంధ్రదేశంనుంచి రాశాడుట, ''మీ పాతబూతు కథలకన్న మీరిప్పుడు రాస్తున్న వేదాంతం బావుందంటున్నారు రాజమండ్రి కాలేజి యువకులు'' అని. చాలా సీరియస్‌గా ఈ వేదాంతదశలో ఉండగా రాసిన కొన్ని చలం గారి ఆలోచనలు 'మ్యూజింగ్స్' లోంచి ఏరి ఈ క్రింద మచ్చుకి సమకూర్చాను. --**పి.వి.జి.**)

మృగాలకన్నా మానవుడిలో మనసు చాలా ఎక్కువగా విజృంభించింది. ఈ మనోవిజృంభనని చూసుకుని చాలా గర్వ పడతారు. మృగానికి ఏ నిమిషం వొచ్చే ఆ సుఖాన్ని, బాధల్ని అనుభవించడం తప్ప జీవితం మీద ఏ భయమూ లేదు. ఏ ప్రశ్నా లేదు. ఈ మనస్సు జ్ఞానార్జనకు ఏకైక సాధనం. జ్ఞానార్జన చెయ్యమని ప్రోద్బలంకూడా మనసే చేస్తుంది. ఎంతవరకు తెలుసుకున్నా, అటు తరవాత ఏమిటి? అని ప్రశ్నిస్తుంది. మనకంటికి కనబడని పరమాణువునించి కంటికి కనబడిన నక్షత్రకాంతివరకు విశ్వాన్ని చూసి చూసి ఒకటిగా చేర్చి ఆలోచించే శక్తి, సృష్టికి పూర్వకాలంనించి ముందు రాబోయే యుగాలవరకు విశ్వచరిత్రని కాలంలో నిర్మించే శక్తి కూడా కలిగింది.

ఫిజిక్సు పదార్థాల తత్వాన్వేషణ చేసి, చివరికి యిదంతా వుత్త పరమాణువుల సంయోగమంది. ఆ పరమాణువుల తత్వాన్ని గ్రహించాలంటే తెలుసుకోడానికి మనిషి మనసు సాధనమై నన్నాళ్ళూ, అసలు నిజం గ్రహించలేమన్నారు. ఎందుకంటే మనసు యెంతసేపు ఆకాశమూ, కాలమూ (స్పేస్ & టైమ్) అనే హద్దులతో తప్ప పనిచేయలేదు.మనసు సహాయంతో తప్ప అర్థం చేసుకోలేడు మానవుడు. ఆకాశమూ, కాలమూ అనే ప్రత్యయాలని మీరితే గాని అణువు నిజస్వరూపం తెలీదు.

ఐన్‌స్టయిన్ రెలిటివిటీ ఈ విషయమై పెద్దవిప్లవం తీసుకొచ్చింది. ఇదివరకు తెలిసిన ఒకసూత్రాన్నే సమర్థించి, లెక్కల ప్రకారం రుజువు చేసి, విపులంచేసి, సృష్టికంతా అన్వయంచేశారు. 'ఇది పొడుగు' అంటే అర్థంలేదు. దేనికన్నా నో పొడుగు అని అర్థం. కాని యింకో దానితో పోలిస్తే ఆ పొడుగు పొట్టే. భూమి తిరుగుతోంది అంటే సూర్యుడు నిలకడగా ఉన్నాడని అర్థం. అట్లానే సూర్యుడే తిరుగుతున్నాడనవొచ్చు. భూమే నిలిచి వుందనవచ్చు. ఏందుకంటే దేనికి నిలకడలేదు గనక.అన్నిటి కదలికనీ అవగాహన చేసుకున్న శాస్త్రజ్ఞుడికి రెండూ అబద్ధమే, రెండూ సత్యమే. కాలమూ అంతే. ...ఫిజిక్సు -ఈ కనబడే ప్రపంచాన్ని పరమాణువులనీ - వాటికి భౌతికంగా స్వరూపం లేదనీ - మేటర్ కాదనీ, విద్యుచ్ఛక్తి వంటి శక్తి అనీ అంటోంది. అంటే యీ ప్రపంచంలో యివేమీ లేవు. కొండలు, సముద్రాలు, మనుషులు అన్నీ ఒకే ఒక శక్తి. ఆ శక్తికి చిత్తును, అంటే జ్ఞానాన్ని, కాన్షస్‌నెస్ ని ఇచ్చామా, సులభంగా అది ఈశ్వరుడయిపోతుంది. ..

లెక్కలప్రకారం, ఎక్స్‌పెరిమెంట్స్ ప్రకారం, ప్రపంచమంతా ఉత్త శక్తి ఐనా, అని మనసు రీజన్ అవుట్ చేసుకున్నా, ఆ నమ్మకం ప్రకారం ప్రవర్తించదు మనసు. ఇవన్నీ నిజంగా ఉన్నాయనిఅంటుంది. కనక యీ మనసు అనే పొరని తొలగించి చూస్తేనేగాని అసలు నిజం గ్రహించలేము. మనసుతో ఒప్పుకోడం ఒక విషయం, అనుభవించడం యింకో విషయం. ఐస్‌క్రీం యెట్లా వుంటుందో వర్ణనలవల్ల వూహించుకోడం ఒక విషయం. తిని చూడడం యింకో విషయం. తింటేనేగాని ఐస్‌క్రీం అనేదాని ఉనికి స్థాపితంకాదు. మనసుచేసే మాయని గ్రహించాలంటే మనసులోకి మనం చూడగలగాలి. మన మనస్సులోకి చూసుకోగలం. మనసు కల్పించే యీ మాయని తొలగించి చూస్తే, దీనికంతా ఆధారం వొకటివుంటే అది తెలియవొచ్చు. కాని ఆ మాయని ఎట్లా తొలగించడం? మనసే అడ్డం తొలగి పోవాలి అంటే మనసు నశించాలి.

మనసు లేకండా చూస్తేనేగాని సత్యం తెలీదు. కాని మనసుని తీసేస్తే ఏది తెలుసుకోడానికి సాధనం ఏముంది? మనసు ఉన్న లోకాన్ని తెలుసుకోనీ, లేని లోకాన్ని కల్పించుకోనీ, మనసు పోగానే లోకమూ పోతుంది. తెలుసుకునేది ఏది? తెలుసుకునేందుకు ఏముంది? అదీ పెద్ద సమస్య. అక్కడ మనిషి ఆగిపోయినాడు.

ఇన్ని అభ్యంతరాలు ఎదుర్కొన్నప్పుడు ఇంకేం చాతకాదు కనక, ఇంక ఆ ప్రసక్తి మాని, ఉంటేనేం, లేకపోతేనేం, ఉన్నట్టు కలించే యీ లోకాన్నీ, ఈ లోకంలో తన జీవితాన్ని చాతనైనంత వరకు శుభ్రమూ, సుఖమూ చేసుకోవడమే బుద్ధిమంతుడి పని.

# భగవద్గీత విచారణ

చలం

భగవద్గీత శుద్ధద్వైత గ్రంథం. ఆ భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడు రూపంచెందిన సాక్షాత్తూ పరమేశ్వరుడు. అవాంగ్మానసగోచరుడు, ఆద్యంతరహితుడూ. ఆ అంతిమ అవ్యక్తుడు ఆయనే.

ఆయనలోంచి విభాగమైన అవ్యక్తాలు, పురుషుడు, ప్రకృతి అంతా ఆయనే. కాని ఆయననించి సృష్టిపొందిన ఈ చరాచర ప్రపంచం, ఆయననించి భిన్నమనుకొంటున్నాడు మానవుడు. కనక ఇక్కడ పరమాత్మ, జీవాత్మ అనే ద్వంద్వం ఏర్పడుతోంది. ఆ పరమాత్మ కల్పించిన మాయనించి మేలుకుని, పరమాత్మని జీవాత్మ తిరిగి చేరుకునే మార్గాన్ని బోధిస్తోంది భగవద్గీత.కనక అది ద్వైత గ్రంధమయింది. కాని ఆబోధలోని అంతరార్థం వెతికినకొద్దీ, ఆ ద్వైతం స్ఫురిస్తోనే వుంటుంది. జీవాత్మ పరమాత్మనించి వేరేనట్టు తనకి తాను భావించుకొంటున్నాడు కాని వేరు కాదు. అది వుత్త భ్రమ. ''నా భక్తుడు నన్ను చూరుకుంటాడు. నా స్వరూపమౌతాడు. నాతో నివసిస్తాడు'' అంటాడు, శుద్ధద్వైత భావంతో. కాని ఆ నివసించడం, చేరుకోవడమంటే అర్థమేమిటో స్పష్టం చెయ్యడు. అందువల్లనే అన్ని రకాల వేదాంతాలకి ఆస్కారమైంది భగవద్గీత. పరస్పర వేరుధ్యంలేకుండా, అన్నిటినీ సమన్వయిస్తోంది. ''నువ్వేవిధంగా ఈ సృష్టినిగాని, ఈశ్వరుణ్ణిగాని, భావించుకున్నా, చివరికి నువ్వు చేరేది నన్నే'' అంటాడు. ఆ చేరడం అంటే ఏమిటో? కూడా నిర్ధారణగాచెప్పడు. చెపితే వినేవాడికి అర్థం కాదని కాబోలు. అ స్థితిని స్వానుభవం వల్ల తెలుసుకోవలసిందే. తెలుసుకోడమూ కాదు అనుభవించాల్సిందే. అనుభవించడమూకాదు, ఆ అనుభవంలేని ఆ అనుభవంలో నిలిచి పోవాలసిందే. ఆ స్థితి పూర్తిగా చేరడమూ కాదు, చేరకపోవడమూ కాదేమో!

స్థూలంగా కనపడే ఈ చరాచరాలలో ఈశ్వరుణ్ణి చూడలేని మానవుడికి, నని చూడాలంటే ఎక్కడెక్కడ సులభమో, ఆ తేజోవంతాలు, సుందరవిలసిఆలైన స్వరూపాల్ని, తన విభూతులని, నిరూపించి, ఏ రూపాలద్వారా, కార్యాలద్వారా, తనని సమీపించవచ్చో మనుషుడి మనసు ఎక్కడ తనవేపు సులభ;గా ఆకర్షణచెందుతుందో, ఓర్పుతో వరుసగా చెప్పాడు.

యుద్ధభూమిలో తనూ, తన యెదుట అర్జునుడు, తక్కిన రాజులు, బంధువర్గం, అ;దరూ నిజంగా అక్కడ వున్నట్టే మాట్లాడాడు. ఏకమేవవా ద్వితీయమైన పరమాత్మ. తనబోధలో, ఈ ప్రకృతి, మహాభూతాలు, సూర్యచంద్రులు, ప్రాణులు ఇవన్నీ ఉన్నాయా లేవా, అనే సందేహం ఎన్నడూ రానీడు.

కాని ఆ బోధలోనే, ''జ్ఞానం, జ్ఞేయం, జ్ఞానగమ్యం నేనే, నేను కనిదేదీ లేదు'' అని అద్వైతానికి ఒక్క దూకు దూకతో వుంటాడు.

''రూపాలవెనుక నేను. రూపంలో నేను. అసలు ఆ రూపమూ నేనే.

అనుభవించేది నేను. అనుభవం నేను. ఆ అనుభవాన్ని కల్పించే ఆధారమూ నేనే'' అంటాడు.

ఏదీ లేదనికాని, భ్రమ అని కాని చెప్పకుండా, ఏదీ లేదనీ, అంతా భ్రమ అనీ స్పాంటేనియస్‌గా స్ఫురింపచేస్తాడు.

ఎన్నిసార్లంటాడో ''నువ్వు నాకు ప్రియుడివి'' అని. ఎంత బతిమాలతాడో తనని నమ్మమని. ''నీపాపాలు తీసేస్తాను. నిన్ను నా పరంధామంలో చేర్చుకుంటాను'' అంటాడు. వేదాంతం చుపుతో మధ్య (అర్జునుడు తనమాటలు నమ్ముతున్నాడో లేదోనని గావును) ''నీతో ఇట్లా ఆడుతో, పాడుతో వున్నాను కాని, అసలు నేనెవరనుకున్నావు! నా వ్కలలనే భూతాలు నిలుస్తాయి. సూర్యుడిలో తేజస్సు నేను. నాకన్న అధికమైనది లేనే లేదు. ఓజస్సునై ఆహారాన్ని పండిస్తాను. సర్వ భూతాల్ని పోషించేది నేనే ప్రాణాన్ని. నేనే మృత్యువుని. నా కోసమే యజ్ఞాలు. నాకోసమే ఈ ప్రపంచాలన్నీ వెతుకులుతున్నాయి. నన్ను చూడాలనే దేవతలు, రుషులు ఘోర తపసుస్స చేస్తారు. ఇంతవాణ్ణయికూడా నేను భక్తికి కట్టుపడతాను. భక్తపరాధీనుణ్ణి'' అంటో వుంటాడు.

ఎన్ని రసాలో భగవద్గీతలో. బోధ, అనుగ్రహం, లాలన, ప్రేమ, మిత్రత్వం, ఉండుండి మధ్య మధ్య కవిత్వం.

ఎంతబతిమాలతడో ''అది చెయ్యలేవా, పోనీ ఇది చెయ్యి: ఈదీ చేతకాదా, ఇది చెయ్యి. అభ్యాసంవల్ల చాతనవుతుంది. మనసు నిలుస్తుంది. నేను నీకు సులభంచేస్తాను, నాలో విశ్వసించు'' అంటాడు.

తన సఖుడు ఏ కర్మవల్లనో ఈ మృత్యు సంసారంలో , ఈ భూలోకంలో పడిపోతే ఆతన్ని ఉద్ధరాంచడానికి నారామణుడే ఈ కలష్లంలోకి దిగి వొచ్చాడు.

అతనికి బోధించి, విశ్వరూపం చూపి వొప్పించి, నమ్మించి అతన్ని మోక్షార్హుణ్ణి చెయ్యాలని యత్నిస్తున్నాడు.సర్వశక్తిమంతుడైన పరమేశ్వరుడైనా, మానవుడి సమ్మతి లేనిదే, మోక్షమివ్వడు సర్వభూత హృదయాధిష్టుడైనా అనుమతిలేనిదే మానవ హృదయానికి తాను వ్యక్తంకాడు.

అర్జునుడుకి బోధించిడన్నమాటేకాని, ఈ భగవద్గీత లోకానికే బోధ. ఎందుకంటె ఒక్క అర్జునుడుకే ఐతే ''నాలో విశ్వసించు'' అంటే చాలు.

ఒక్క అర్జునుణ్ణే కాదు, ప్రతి నిమిషమూ, ప్రతి మానవుడితోనూ ఆనాటి భగవద్గీత రిపీట్ అవుతోనే ఉంది.

.ఏ గొప్ప కావ్యకల్పనకన్నా ఫలశ్రుతి నిచ్చేటప్పుడు, ''దీన్ని చదివినా, విన్నా, అర్థంచేసుకున్నా, జపించినా, మననం చేసినా, పారాయణచేసినా, ఇంకోరికి విశదం చేసినా .....'' అంటారు. అంటే ఆ ధ్వని కూర్పులూ, ఆ కవనపు అల్లికలూ, ఆ అర్థపు లోతులూ, ప్రతి అక్షరంలో మనసుకి అతీతమైన, అభేద్యమైన ఈశ్వరశక్తి ఇమిడి వొటొదన్నమాట.

ఇన్నివిధాల భగవద్గీత ఉత్‌కృష్టమయింది.

అందువల్లనే ఆ కావ్యం మనకు అర్థమైనకొద్దీ, మనకు గొప్ప సందేశం వినపడుతుంది. ఆ అర్థాన్ని మననం చేసిన కొద్దీ మనకి ఆత్మాభివృద్ధి కలుగుతుంది. మనలోని మలినం పల్చనై మన మనసు నిర్మలమవుతుంది. అర్థం తెలీకపోయినా వూరికే ఆ కావ్యాన్ని మనం పఠించినా, ఆ కావ్య వాక్య శబ్దమే మనకి తెలీకండా, నాడీశుద్ధికి తోడ్పడుతుంది.

భగవద్గీత పఠనం అందుకే.

# చలం - ఒకసాధారణుని మతింపు

వి. ఆర్. వేలూరి

**Willowbrook, IL**

చలం - ఆయన పూర్తిపేరు గుడిపాటి వెంకటచలం. 1945 నాటకే 50 ఏళ్ళు నిండాయి. ఆ వయసులో, ఆరోజుల్లో కాస్త దుడుకుతనం తగ్గి, 'కృష్ణా రామా' అనుకోవడం మధ్యతరగతి విద్యావంతులు సాధఆరణంగా చేసేపని! కానీ, 1945లో చింతాదీక్షితులుగారికి రాసిన వుత్తరంలో, '' డామ్ భగవద్గీత, ఇటీజ్ ఎ సిల్లీ బుక్. అది బుద్ధిలేని పుస్తకం'' ఆన్నాడు చలం. అంతే కాదు. అంతకు ముందుగా ఎక్కడో మ్యూజింగ్స్‌లో ''తన భార్యని తెచ్చుకోడానికి లక్షలకొలది కోతుల్ని వితంతువులు చేసిన శ్రీరాముడు వీళ్ళకి గురువు. ఎంత స్వారం? ఎంత ఫాల్స్ ప్రోపగాండా? ఎంతమోసం? ఎన్ని వెస్టెడ్ ఇంటరస్ట్స్?'' అని రాశాడు. అలా విసురుగా విపరీతమైన కోపంలో రాసిన చెలం 1965 నాటికి అంటే డబ్భయ్యోపడిలో పడ్డతర్వాత ''సంస్కృతం కాని, వేదాంతంకాని, ఏమీ తెలియని నాకు భగవద్గీత నిగూఢార్థాన్ని రాయించాడు ఈశ్వరుడు'' అని చెప్పుకున్నాడు. ''భగవద్గీత శుద్ధవేదాంత బోధ, అంటే మానవుడు ఈశ్వరుణ్ణి చేరుకోవడమెట్లో ఆ మార్గంచూపే బోధ '' అని అంగీకరిస్తూ, ''ఒక ద్వైతభక్తి మార్గం, అద్వైత జ్ఞాన మార్గం- ఇవేకాదు, బౌద్ధ, జైన, జిన్ మార్గాలన్నీ భగవద్గీతలో యిమిడి వున్నాయి. జీసస్ చేప్పే వేదాంతవాక్యాలు, సాధన మార్గాలు అన్నీ భగవద్గీతలో కనపడతాయి. ఆద్యాత్మికాన్వేషకుడైన మానవుడికి, ఈ సృష్టి ఎట్లా జరిగింది? ఈ సృష్టికీ, ఈశ్వరుడికీ సంబంధం ఏమిటి? ఆ ఈశ్వరుడి స్వరూపమేవిటి?..... అంతిమ స్థితి ఏమిటి? అనే ప్రశ్నలన్నిటికి తృప్తినిచ్చే జ్ఞానాన్ని విశదీకరిస్తోంది '' అన్నాడు. భగవద్గీత శ్లోకాలకు వ్యాఖ్యానం కూడా రాశాడు. చిత్రమైన మార్పు! ఈ మార్పుని ఆధారంగా చేసుకొని, చాలామంది అనుకున్నారు చలంగారు యీ ఐహిక లోకాన్ని నిరాకరించారని. రెనిగేడ్ అన్న భక్తులూ లేకపోలేదు. ఐహికాన్ని పరిత్యజించి, ఆముష్మిక ఆలోచనల్లోకి జారిపోయారని వాపోయిన వారు ఎందరో వున్నారు. అల్లా అనుకునేవాళ్ళకి శ్రీశ్రీ 1972లో వేడి వేడి చురకలు పెట్టాడు. '' చలం దృష్టిలో ఆముష్మికం ఐహికానికి వ్యతిరేకం కాదు. యాభై ఏళ్ళక్రిందట వారి మనస్సు ఎంతవాడిగా వేడిగా ఆలోచిస్తూ వుండేదో ఇప్పటికి అలాగే ఆలోచిస్తూవున్నది. ఇప్పుడుకూడా ఈలోకం గురించే, ఈ లోకపు ప్రజలగురించే ఆలోచిస్తూన్నది. అయితే ఒకప్పుడు (ఆ)మనసులోంచి కథలూ, నాటకాలూ, మ్యూజింగ్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ మనసే లోకాన్ని ఆవరించింది. అదే చలం గారి లోకం. చలం కలం వెలిగించిన లోకం'' అని!

చూసింది చూసినట్లు, చేసింది చేసినట్లు, అనుభవించింది అనుభవించినట్లు, నమ్మింది నమ్మినట్లు, జంకు గొంకూలేకుండా, నీళ్ళు నమలకుండా, కుండబద్దలకొట్టినట్టు రాశాడు చలం. సరిగ్గా వేమనకూడా ఈపనే చేశాడు. స్త్రీని ప్రేమించి, ఆరాధించి, కీర్తించిన చలం మూఢ సాంప్రదాయాల కుబంధ బంధనాలనించి స్త్రీని విముక్తం చెయ్యడానికి జీవితమంతా తపించి, స్త్రీలో ఈశ్వరుణ్ణి, ఈశ్వరునిలో స్త్రీని దర్శించి, వేమనలాగే మొదటకామియై, తదుపరి జ్ఞానియై, మోక్షగామియైన వాడు చలం.

చలాన్ని వేమనతో పోల్చడం కొందరు చలం భక్తులకు యిష్టం ఉండకపోవచ్చు. అయినా యిద్దరికీ చాలా దగ్గర పోలికలున్నాయి. ఇద్దరూ ప్రపంచంలో చెడుని చూసి ఈసడించుకున్నవాళ్ళే. సమాజంమీద ''తీవ్రంగా విరుచుకొని'' పడ్డవాళ్ళే! ఇద్దరిలోనూ విపరీతమైన ఆవేదన వుంది. ఇద్దరినీతెలుగు పండితలోకం నిరాకరించింది. అయితే ఇద్దరినీ తెలుగు పామరలోకం తమస్వంతం చేసుకాన్నారు - అన్న శ్రీశ్రీ రాతలో అతిశయోక్తి ఏమాత్రంలేదు.

''ఓపువ్వు పూసింది'', హంపీకన్యలు'',మైదానం'' , దేవమిచ్చిన భార్య'', ''అమీనా'', ''చిత్రాంగి'', సావిత్రి'', పురూరవ'', ప్రేమలేఖలు'',''స్త్రీ'', అంతాకాకపోయినా అక్కడక్కడ కొన్నిపేజీలు ''మ్యూజింగ్స్'', చదివిన మధ్యతరగతి తెలుగువాళ్ళు ప్రతీతరంలోనూ వుండటం గమనార్హం./ 1930 40ల్లో చలాన్ని బహిరంగంగా చదవటం మన సాహిత్య సంస్కృతికి దెబ్బ. మతానికి విరుద్ధం. అందుకని అప్పుడు చదువుకున్న వాళ్ళెవ్వరూ బాహాటంగా చదవలేదు; అవి మంచి పుస్తకాలని బాహాటంగా ఒప్పుకోనూ లేదు. ఇప్పటి యువతరానికి ఆ ప్రమాదం లేదు. ఇందుకు కారణం: చలానికి ఇన్‌స్పిరేషన్ అయిన ఆలెగ్జాండర్ కుప్రిన్, డి.హెచ్ లారెన్స్, గై మొపాసా ల కథలు, నవలలూ తేలిగ్గా అందరికి అందుబాటులోకి రావడమే.

చలంగారి రచనలకు బూర్జువా మేధావులు ఆరోజుల్లో ఎన్నో దోషాలు ఆపాదించారు. అన్నింటికన్నా ముఖ్యమైన దోషం: ఆయన రచనల నిండా బూతులుంటాయి అని. మరి అది ఘోరమైన కారణం అయితే, మనుచరిత్రలోనూ, విజయవిలాసంలోనూ, వసుచరిత్రలోనూ, ఆమాటకొస్తే భాగవతంలోనూ కూడా బూతులున్నాయి. చలం చేసిన పాపం ఏమిటంటే స్త్రీస్వేచ్ఛ, స్త్రీ పురుషులప్రేమల గురించి బాహాటంగా వ్యావహారికంలో అందరికీ అర్థమయ్యే తెలుగులో 1920-1950 ప్రాంతాల్లో రాయడం! ఆరాయడం కూడా ఆవేశంతో ఆర్తితో రాయడం. స్త్రీలకు సమాజంలో సముచితస్థానం కోసం, స్త్రీలహక్కులను సాధించి కాపాడటంకోసం నిర్విరామంగా పోరాడిన యోధుడు చలం. అయితే ఇప్పటికీ చాలా మంది స్త్రీరచయితలు ఆవిషయం ఒప్పుకున్నట్టు లేదు! చలంపాత్రలు, ముఖ్యంగా స్త్రీపాత్రలు అవినీతిని ప్రోత్సహించాయనే వాదం కూడా వుంది. చలాన్ని చదివతే శీలం చెడిపోతుందనే ప్రచారం చేసిన వారనేకులు. అదేదీ నిజంకాదు; వాదానికి నిలవదు. ఆ పాత్రలు నీతివంతమనీ, నీతిబాహ్యమనీ నిరూపించడానికి చెయ్యలేదు చలం.

చలంగారు రాసిన రోజుల్లో, ఆయనంత ఉద్రేకంతో రాసిన తెలుగు రచయితలు లేరనే చెప్పిలి. కుహనా సంఘానికి 'ఆమోద యోగ్యం కానిది', వాళ్ళు కప్పిపెట్టుతున్న వివరాలు, విశేషాలూ బయట పెట్టడానికి చలం

రాశారు. ``సంఘంలో కుళ్ళు సారస్వతంలోకి రాకుండా ఎవరికళ్ళు కప్పుదామని?`` అని ప్రశ్నించాడు కుటుంబరావుగారు.

అసలు మనవాళ్ళకున్న బాధగురించి కొడవటిగంటి చక్కగా సంగ్రహంగా ఎప్పుడో 1937లో రాశారు. ``భారతం విన్నంతమాత్రాన మన తల్లులు కుంతీదేవిలాగు ప్రవర్తిస్తారనే భయం మనకి లేదు. కానీ, వెంకటచలం గారి కథలు చదివి మన భార్యలు ``చుక్కమ్మ`` మాదిరిగా ప్రవర్తిస్తారని మన దిగులు. అంతేకాదు. ``అమిత నిరర్థకంగా రతివర్ణనలు చేసిన పూర్వుల రచనలకు సహించిన ఆంధ్రులు, వెంకటచలంగారు నాలుగైదు ముక్కల్లో అటువంటి ఘట్టాలనే వర్ణించి శిల్పాన్ని ఎలాపోషిస్తున్నారో ఎందుకు గ్రహించలేరా `` అని ఆశ్చర్యం వెలిబుచ్చాడు కుటుంబరావుగారు.

శ్రీ శ్రీ మహాప్రస్థానానికి చలం రాసిన యోగ్యతా పత్రం తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దాన్ని గురించి శ్రీశ్రీ అన్నారు: `` ఆధునిక సాహిత్య విమర్శనకొక మేగ్నకార్టా లాంటి ఆవ్యాసం నాకో యోగ్యతాపత్రమనే భావిస్తున్నాను``.

చలం సెక్సు గురించి చర్చించలేదు. యవద్భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యంకోసం పోరాడే రోజుల్లో భావస్వాతంత్ర్యం కోసం, మానసిక స్వాతంత్ర్యం కోసం పోరాడినవాడు చలం అని శ్రీశ్రీ 1972లో చలంపుట్టినరోజు రేడియోప్రసంగంలో అన్నమాట అక్షరాలా నిజం. చలంగారికి మార్క్సిస్టు దృక్పథం అలవడివుంటే ఆయన సమాజంలో కుళ్ళుని కడగడమే కాకుండా, పరిష్కారమార్గం కోసం కూడా రచనలు చేసివుండేవారని అనిపిస్తుంది.

`అమీనా, హంపీకథలు, బ్రాహ్మణీకం మొదలైన కథలన్నీ నిజంగా జరిగినవే. చలం ఈ ప్రపంచాన్ని చూసి, అనుభవించి రాశాడు. అవాస్తవ ఊహాప్రపంచంలోకి ఎవరిని తీసుకు పోలేదు. మానవ నైజాన్ని ఆసక్తితో చిత్రించాడు. చలం ఆరాచకం ప్రచారంచేసే రచయిత అనే విమర్శలకి మాకినేని బసవపున్నయ్య సమాధానం: --``చలంగారి పుస్తకాలు చదవండి. చదివించండి ... చలంగారి పుస్తకాలలో తర్కవిన్యాసం గొప్పగా వుంటుది. .. చలంగారి ప్రేమలేఖలు, మ్యూజింగ్స్ చదివితే మనకి ఆలోచించే శక్తి, స్వయంగా నిర్ణయం తీసుకునే యుక్తి అలవడతాయి. ... పాతనంతా నమ్మనవసరంలేదు. పాతలోనుంచిగ్రహించి కొత్తలోనుంచి ఉపయోగమైనది స్వీకరించే జ్ఞానం చలం రచనలు చదవడంవలన అలవడుతుంది. ... కొత్తభావాలకు చలంగారి సాహిత్యం ఒక దిక్సూచి ---``. ఒక వేమన, ఒక వీరేశలింగం, ఒక గురజాడ, ఒక చలం, ఒక శ్రీ శ్రీ . వీరే తెలుగు సాహిత్యంలో సమాజంలో, మానవుడి బహిరంత సంబంధాలను పట్టించుకున్నది. వీళ్ళంతా సమాజాన్ని చైతన్యవంతం చేస్తే, వీళ్ళలో మళ్ళీ వ్యక్తిని, అతని బాహ్యాంతర సంఘర్షణలనూ దీప్తిమంతం చేసింది చలం.`

చలం ఎంత వంటరి వాడో, చలం రచనలు అంత జనాదరణ పొందాయి. మూఢాచారాల బూజు తగిలించుకొని మడికట్టుకొని, సమాజాన్ని శాసించే పెద్దమనుషుల్ని తూర్పార పట్టాడు చలం. అందుకనే తెలుగులో ముద్రణాయంత్రాలు న్నంతకాలం చలం సాహిత్యానికి చావు లేదు. తెలుగు సాహిత్యంలో ఒక విప్లవకారుడు చలం!!

---

ఆధారాలు: చలంగారి పుస్తకాలు - ముఖ్యంగా మ్యూజింగ్స్, మైదానం, అమీనా, హంపీకథలు, దైవమిచ్చిన భార్య. చలంగార్ని గురించి పురాణం సుబ్రహ్మణ్యశర్మ గారి `తెలుగువెలుగు చలం`, శ్రీశ్రీ గారి వ్యాసాలు, కుటుంబరావు గారి `సాహిత్య ప్రయోజనం` వ్యాసావళి.

# కుండీలో మర్రిచెట్టు

విన్నకోట రవిశంకర్
హైదరాబాద్

నిండైన దీని జీవాతాన్ని
ఎవరో అపహరించారు

దీని బలాన్ని, బాహువుల్ని,
వేళ్ళని, వైశాల్యాన్ని,
నింగిని అటకాయించే నిర్భయత్వాన్ని,
ఎవరో
నిర్దయగా, నెమ్మదిగా,
అందంగా అపహరించారు.

గాలి సమ్మెటల్తో బాదినా
చెక్కుచెదరని దీని స్థైర్యాన్ని,
వేలి కొసల తాకిడికి
తలవంచే వినయంగా మార్చారు.

ఇక్కడి జీవితమే
అందంగా, ఆకర్షణీయంగా ఉంటుందని
అమాయకంగా దాన్ని నమ్మించారు.

పచ్చదనంతో,
రెపరెపలాడే జవ సత్త్వాలతో,
వంద యోజనాలు,
వేయి ప్రయోజనాలుగా
విస్తరించవలసిన దీని జీవిత సామ్రాజ్యాన్ని,

కుండీలో,
రెండు పిడికిళ్ళ మన్నులో,
నీటికై వెదుకాడే కళ్ళలోకి
కుదించారు.

నిండైన దీని జీవితాన్ని
ఎవరో అపహరించారు.

# నిర్ణయం

పూడిపెద్ది శేషశర్మ
**Atlanta, GA**

ఉత్తరం పూర్తవగానే గుండెలమీద నుండి పెద్దభారం తీసేసి నట్లనిపించింది. అంత పెద్ద ఉత్తరం నా జీవితంలో ఇదే మొదటిసారి వ్రాయడం. అన్ని వివరాలతో అర్థమయేటట్టు ఉంది. ఫరవాలేదు అనుకొని నిట్టూర్చా. ఇంకోసారి చదివి కవరులో పెడదామని. మళ్లా చదవడం మొదలెట్టా. అది మా వదినకు ఇంగ్లీషులో రాసిన ఉత్తరం/.

``డియర్ వదినా,

ఈ ఉత్తరం వ్రాయాలా. ఎలా మొదలెట్టాలా అనే సందిగ్ధతతో కొన్నాళ్లు గడిపేను. కాని ఇది రాస్తేనే మంచిదని నా మనస్సుకి తోచింది. ఈ నాడు మొట్టమొదటిసారిగా నా వ్యక్తిత్వాన్ని, నా భావాలని, నా ఆదర్శాలని, నా సమస్యలనీ నీ ముందు పెడుతున్నాను. ఇక ముందు నేను ఎదుర్కొనే సమస్యలలో నువ్వు నాకు తోడుగా నిలుస్తావనే ఆశతో నీకు వ్రాస్తున్నాను. నన్ను నువ్వు పూర్తిగా అర్థం చెసుకుంటావని నా నమ్మకం.

నేను మొట్టమొదటిసారిగా అమెరికా వచ్చినప్పుడు నాకు తొమ్మిది సంవత్సరాలు. అక్కకి పన్నెండు. అన్నయ్యకి పధ్నాలుగు. మేమంతా రాజమండ్రిలో పుట్టి అక్కడ పెరిగిన వాళ్లమే. నా చిన్నతనంలో నాన్నగారికి ట్రాన్స్ఫర్లవుతూ ఉంటే, మా బామ్మ దగ్గర రాజమండ్రిలో ఉండేవాళ్లం. అమ్మకు మేము దూరంగా ఉండడం సుతరామూ ఇష్టం ఉండేది కాదు. కాని మానాన్నగారు ఛాందసుడు. మేము తెలుగు దేశంలోనే తెలుగు సంస్కృతిలో పెరగాలని ఆయన ఆశయం. కాని ఏ కారణంవల్ల అయితేనేం, మేము అమెరికా వలస వచ్చినప్పుడు, అమ్మ పట్టుబట్టి మాముగ్గుర్ని తనతో సహా అమెరికా తీసుకువచ్చింది. మేము ఈ దేశం వచ్చినపుడు తెలుగు వాళ్లుగాని, ఇండియన్సుగాని అరుదు. నాన్నగారికి మేము అమెరికన్ పిల్లల పద్ధతిలో పెరగడం ఏ మాత్రం నచ్చేది కాదు. స్కూల్ నుండి ఇంటికి రాగానే, అక్కనీ, నన్ను మన తెలుగు పద్ధతి బట్టలు కట్టుకో మనేవారు. అయనకి అక్క ఎప్పుడయినా ``షార్ట్స్'' లో కనిపిస్తే, ``సుమిత్రా, తాడిలా ఆ కాళ్లూ, నువ్వూను ఇంటికి రాగానే బట్టలు మార్చుకో బాగుండదు'' అని దెబ్బలాడేవారు. అక్క చాలా సాత్వికురాలు. ముఖ్యంగా నాయనమ్మ పెంపకంలో పెరిగిందేమో తనవన్ని నాయనమ్మ భావాలే. ఇంట్లో అచ్చు పదహారణాల తెలుగు పిల్లలా ప్రవర్తించేది. అన్నయ్యా అంతే! స్కూల్లో, బయట ఫ్రెండ్స్‌తో ఎలాఉన్నా ఇంట్లో నాన్నగారు చెప్పినట్టు వినేవాడు. అన్నయ్యకి తొమ్మిదవ ఏటనే ఉపనయనం చేసేరు. ప్రతిరోజూ క్రమంతప్పకుండా సంధ్యావందనం చేసేవాడు, అమెరికా వచ్చిన తరువాత కూడా. తెలుగు వంటలు తినడం, తెలుగు పాటలు వినడం, తెలుగు మాట్లాడడం, మాదంతా తెలుగు పద్ధతే. నాన్నగారు మా అందరికీ తెలుగు వ్రాయడం, చదవడం నేర్పేవారు. అందుకే అక్కకీ, అన్నకీ తెలుగు అంత బాగా వచ్చు. నాకు అంత బాగా రాకపోవటానికి కారణం, నా విషయంలో ఆయన అంత శ్రద్ధ చూపలేక పోయారు. కాని ఒక్కమాటలో చెప్పాలంటే, మేము చాలా కట్టుదిట్టంగా పెరిగాం.

మొదట్లో నాకేమీ అనిపించేది కాదు. కాని, రాను రానూ ఆ పెంపకంలో గట్టిగా ఊపిరి కూడా తీసుకొనే స్వేచ్ఛ నాకు లేదేమో అని అనిపించేది. చిన్న కాలవలో నివసిస్తున్న చేపపిల్లను తీసుకొచ్చి, మహాసముద్రంలో పడేసి , ``కేవలం ఆ కాలవంత పరిధే నీకుంది. ఆ పరిధిలో మాత్రమే నువ్వు ఈదాలి. బయటకు పోకూడదు'' అని ఆ చేపపిల్లకు చెపితే, దాని బ్రతుకు ఎలా తయారవుతుందో, నా పరిస్థితి అలాగే ఉండేది. రెండేళ్లకొకసారి వేసవిసెలవుల్లో మేము రాజమండ్రి వెడుతూ ఉండేవాళ్లం. ఈ దేశంలో స్కూళ్లలో స్వేచ్ఛ అలవాటయ్యి, అక్కడి పిల్లలు, చదువుతో, డిసిప్లిను పేరుతో పడే కష్టాలు చూసి భయంవేసేది. నేను సరిగ్గా ప్రవర్తించకపోతే, తీసుకెళ్లి రాజమండ్రి స్కూల్లో పడేస్తారేమోనని జడుసుకొనేదాన్ని. రాను, రాను నాకనిపించేది: ఇండియాలో పిల్లల్ని ఎందుకు అంత కట్టుదిట్టంలో పెంచుతారని? పిల్లల మనోవికాసానికి, ముఖ్యంగా కావలసింది స్వేచ్ఛ. వాళ్లమనసుల్లో భయం లేనప్పుడే, వాళ్లు చక్కగా, తిన్నగా ఆలోచించ గలుగుతారు. అటువంటప్పుడే సమస్యలను సులభంగా పరిష్కరించ గలుగుతారు. చచ్చేంత భయంతో, కంఠతా పెట్టేసి, పరీక్షల్లో కక్కేసి, మంచి మార్కులు తెచ్చుకుంటే అదీ ఒక చదువేనా? పిల్లాడు సరిగ్గా చదవలేదని, వాడిని చావబాదితే, వాడికి చదువు సరిగ్గా అబ్బుతుందా? భయంతో వాడి బుర్ర మొద్దుబారి అసలు పనిచెయ్యదని వాళ్లకెందుకు అర్థం కాదు? నాకందుకే ఇండియాకి వెళ్లి చదువుకోవాలంటే భయం వేసేది.

ఇక్కడ నా స్నేహితులంతా అమెరికన్సే. నా చిన్నతనంలో అప్పుడప్పుడు పార్టీలకి వెళ్లి, నాఫ్రెండ్స్ ఇళ్లల్లో రాత్రుళ్లు పడుక్కొని వచ్చేదాన్నికాని, నేను పెద్దపిల్లనయిన తరువాత ససేమిరా వీల్లేదని నాన్నగారు అభ్యంతరం పెట్టేవారు. నాకు మనస్సులో పార్టీలకి వెళ్లాలని ఉండేది. కాని నాన్నగారిమీద భయంతో నోరుమూసుకొని ఊరుకునేదాన్ని. నేను హైస్కూల్లో జూనియర్‌గా ఉన్నప్పుడు, అక్క కాలేజీలో ఉండేది. అక్కకు పెళ్లి సంబంధాలు చూడడం మొదలెట్టారు అప్పుడు. కాలేజీకి వెళ్లడం, తిరిగి రావడం తప్ప, వేరే వ్యాపకాలేవీ ఉండేవి కావు అక్కకి. ఆరోజుల్లో అమ్మ, మా ఇద్దరితో, అబ్బాయిలతో ఎందుకు తిరగ కూడదో, వాటివల్ల వచ్చే, నష్టాలేమిటో, డేటింగ్ వల్ల ఎటువంటి బాధలున్నాయో చెప్తూ ఉండేది. ``చూడండర్రా, మనం/ అమెరికాలో ఉన్నంత మాత్రాన అమెరికన్స్ అయిపోతామా! మన సంస్కృతి, మన పద్ధతి, మన వేషభాషలు అన్నీ వేరు. మీరు ముగ్గురూ మన పద్ధతిలో పెరుగుతున్నారు. మీకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు కష్టంకాదు. కాని ఇంత కట్టు దిట్టంగా పెరుగుతున్న మీరు ఏ ఎర్రగా

బుర్రగా ఉన్న అబ్బాయిల వలలో పడడం చాలా తేలిక. కాని తరువాత ఎదురొచ్చే సమస్యలను మీరు తట్టుకోలేరు. చక్కగా మన విలువలతో మన పద్ధతిలోనే పెరిగిన పిల్లలను చేసుకుంటే మీకే హాయిగా ఉంటుంది. మీకు పెళ్లిళ్లు చేసి, మిమ్మల్ని ఇండియా పంపిచేస్తాను అనటంలేదు. ఈ దేశంలో ఉన్నవాళ్లనుగాని, ఇక్కడికి వచ్చి, ఇక్కడే స్థిరపడే ఉద్దేశ్యం ఉన్న వాళ్లను గాని చూసి చేస్తాను. మీరు నా మీద నమ్మకం ఉంచుకొని, నేను చెప్పినట్టు చేస్తారని నా అశ'' అని నాన్న గారు కుండబద్దలు కొట్టినట్టు చెప్పారొకసారి. అక్కకి చీమకుట్టి నట్టయినా అనిపించలేదు. నాకు ఎందుకో, ముక్కు మొహం తెలియని వాడిని జీవిత భాగస్వామిగా ఎలా చేసుకోవలో అర్థమయ్యేది కాదు. చూస్తూండగానే, అక్కయ్యకు ఇరవయ్యో ఏట, తన సీనియర్ ఇయర్‌లో పెళ్లి అయిపోయింది ప్రసాద్‌తో. బావ చాలా మంచివాడు. జార్జియా టెక్‌లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో ఎమ్.ఎస్./ చేస్తూ ఉండే వాడు. ఎవరో అతని ప్రొఫెసరు నాన్నగారికి చెప్పితే, నాన్నగారు అతనితో మాట్లాడి, వాళ్ల పెద్దవాళ్లతో సంప్రదించి పెళ్లి కుదిర్చేరు. ప్రసాదు, సుమిత్రక్క రెండుమూడు సార్లు కలిసి మాట్లాడుకున్నారు. ఒకరికొకరు బాగా నచ్చి, పెళ్లికి ఒప్పుకున్నారు. వాళ్ల పెళ్లయి పదేళ్లయింది. కాని వాళ్లిద్దరినీ చూస్తున్నప్పుడల్లా నాకెంతో ఆనందం వేస్తుంది. ఒకరి మనస్సుని ఒకరు అర్థంచేసుకొని, ప్రవర్తించే సున్నిత స్వభావం వాళ్లిద్దిదీ. అక్క పెళ్లికి నేను హైస్కూల్ సీనియర్‌ని. అక్క పెళ్లయిన నెల్లాళ్లకి మా స్కూల్ ప్రామ్. మా ప్రక్కింటి బెత్, నేనూ మంచి స్నేహితులం. బెత్ తన బోయ్‌ఫ్రెండ్ షాన్‌తో ప్రామ్ కెళ్తోంది. బెత్ వాళ్లన్నయ్య మైక్ ఆ ముందు సంవత్సరమే మాస్కూల్‌నుండి గ్రాడ్యుయేట్ ఆయ్యాడు. మైక్‌తో నేను ప్రామ్‌కి వెళ్లచ్చునని బెత్ సలహా ఇచ్చింది. నేను డేట్ చేయనని, నాకు బోయ్ ఫ్రెండ్స్ లేరని, మా ఫామిలీ చాలా కట్టుదిట్టంగా ఉంటుందని బెత్‌కి తెలుసు. మైక్‌కి నాకూ ఎటువంటి సంబంధమూ లేదు. కాని సరదాగా ఒక్కసారి అందరితో ప్రామ్‌కి వెళ్లచ్చుకదా అని అనిపించింది నాకు. కాని అమ్మ నాన్నగారు ససేమిరా ఒప్పుకోక పోవడంతో ఆగిపోయాను. వెడితే తప్పేముంది అనిపించింది. కాని ఆ ప్రశ్న నాలోనే ఉండిపోయింది. ఆ తరువాత సమ్మర్‌లో మా ఫ్రెండ్సంతా కలిసి ఫ్లోరిడా కెళ్లారు. నేనూ వెడతానని గొడవ చేశాను. కాని లాభం లేకపోయింది. ఏ విధమైన స్వేచ్ఛలేకుండా నన్ను జైల్లో పెట్టిన వాళ్లలా చేస్తున్నారని గట్టిగా చెప్పా కాని లాభంలేక పోయింది. పెద్దయితే నీకే అర్థమవుతుందని సమర్థించుకుంటూ వచ్చేవారు ఆమ్మా, నాన్న గారూ.

నేను కాలేజీలో జాయినయిన మరుచటి సంవత్సరం అన్నయ్యకూ నీకూ పెళ్లయింది. అన్నయ్య అప్పుడు మెడిసిన్‌లో రెసిడెన్సీ చేస్తున్నాడు. తనకి ఇరవై ఐదు సంవత్సరాలు. నీకు ఇరవై అనుకుంటా. ఇండియావెళ్లి పెళ్లి చూపులలో నిన్ను చూసి, నీతో మాట్లాడి, తిరిగి వచ్చి మా అందరితో నువ్వు నచ్చేవని చెప్పాడు. వెంటనే మీ పెళ్లి విజయవాడలో అయిపోయింది. అన్నయ్యకి నీవంటే ఎంత ఆరాధనో నీ పెళ్లినాడే తెలిసి పోయింది. రాజమండ్రిలో, పెళ్లి రిసెప్షన్‌లో అమ్మ, నాన్నగారూ, అక్క, ప్రసాదు, నువ్వు, అన్నయ్య జంటగా నిలబడితే మిమ్మల్నందరినీ చూసినప్పుడు మొదటిసారిగా నాకు మీలాగే తెలుగు వాణ్ణి చేసుకుంటే బాగుంటుదనిపించింది. నిజమే! నేను ఇంట్లో అనుసరించే పద్ధతులన్నీ తెలుగు పద్ధతులే! నేను కనీసం కోడిగుడ్డయినా తినలేను. సాంబారు, పులిహోర, ఆవకాయ, ఇడ్లీలు, దోశలు నాకిష్టమైన తిళ్లు. బాలమురళీ, ఘంటశాల, ఎస్.పి., సుశీల, లతామంగేష్కర్ నాకిష్టమైన గాయకులు. పాత తెలుగు సినిమాలంటే నాకెంత ఇష్టమో! ఒక్కముక్కలో చెప్పాలంటే నేను పదహారణాల తెలుగు పిల్లను కాను కాని, పథ్నాలుగణాల తెలుగు తనమైనా ఉంది నాలో.

మీ పెళ్లి అయిన దగ్గరనుండి, మనం అందరం, ఏడాది కొకసారో, రెండుసార్లో కలిసినప్పుడల్లా, నాకు ఎంతో ఆనందంగా ఉండేది. నువ్వు నాకన్నా రెండేళ్లే పెద్ద. అయినా నువ్వంటే ఒక రకమైన గౌరవం, ప్రేమ నాకు. నిన్ను చూసి నప్పటినుండి నేను తెలుగమ్మాయిలా ఆలోచించడం మొదలెట్టా. చదువులో పూర్తిగా మునిగిపోవడంతో ఆబ్బాయిలు, ప్రేమ, పెళ్లి గురించి ఎక్కువ ఆలోచించేదాన్ని కాదు. నాకు చిన్నప్పటినుడి డాక్టరు నవ్వాలన్న కోరిక ఎక్కువ ఉండేది. దాంతో కాలేజీలో నా మనస్సంతా చదువుమీద నే కేంద్రీకరించేదాన్ని. ఎటువంటి ప్రోగ్రాములకి కాని, పార్టీలకిగాని పోయేదాన్ని కాదు. నన్ను ఎవరేమనుకున్నా నాకనవసరం అనిపించేది.

నేను మెడికల్ స్కూల్‌లో జాయినవ్వడం నీకు గుర్తుంది కదూ! డ్యూక్‌లో సీటురాగానే మహదానందంతో గెంతులేశాను. నాన్నగారు పెళ్లిమాటెత్తితే మెడికల్ స్కూల్ పుర్తి చేస్తేగాని పెళ్లి చేసుకోనని చెప్పా. ఏమనుకున్నారో ఏమో వెనక్కి తగ్గారు. డ్యూక్‌లో చేరిన రెండునెలలకి, లైబ్రరీలో ఏదో పేపరు చదువుతుండగా, ఒక కుర్రాడు నా ఎదురుగుండా కూర్చోడం నేను గమనించా. నల్లటి ఉంగరాల జుత్తు, చక్కగా నవ్వుముఖం, ఎంతో ఆకరణ్షీయంగా ఉన్నాడతను. నన్ను చూడగానే చిన్నగా నవ్వాడు. నేనూ నవ్వి ''హాయ్'' అన్నా.

'' నాపేరు జానీ కౌర్, నైస్ టు మీట్ యు'' ఆన్నాడు ఇంగ్లీషులో.

''ఇ యామ్ సునీత'' అన్నా అతడందించిన చేతిని షేక్ చేస్తూ. తరువాత మౌనంగా పేపరులోకి తలదూర్చా. ఒక అరగంట తరువాత లేచి బయటకు వస్తూంటే నా వెనకాతలే వచ్చేడతడు.

''సునీతా, మీరు ఫ్రెష్‌మన్ కదా'' అన్నాడు జానీ.

''అవును, మీరు?'' అని అడిగా.

''నేను జూనియర్‌ని. మీరు ఇండియన్స్ కదా? నేనూ ఇండియన్ నే'' అన్నాడు నవ్వుతూ. ఆ అబ్బాయి నూటికి నూరు పాళ్లు తెల్లవాడే. నన్ను ఆట పట్టిస్తున్నాడేమోనని పించింది.

''మీరు నమ్మటం లేదుకదూ. మా యింటి పేరు కౌర్. నేను పంజాబీ వాణ్ణి. మా తాతగారి తండ్రి రెండేళ్ల వయస్సులో కేలిఫోర్నియా వచ్చేరు. ఆయన పూర్తిగా ఇండియన్. ఆయన నేటివ్ ఓరిగాన్ ఇండియన్‌ని పెళ్లి చేసుకున్నారు. వాళ్లకి మాతాతగారు పుట్టారు. మా తాతగారు జార్జియా వచ్చి అక్కడ స్థిరపడి సదర్న్ బాప్టిస్ట్ ని చేసుకున్నారు. వాళ్లకి మా నాన్నగారు పుట్టారు. మా నాన్నగారూ బాప్టిష్టనే చెసుకున్నారు. మా నాన్నగారూ నేనూ కూడా బాప్టిష్టగానే పెరిగాం. కాని మా ఫామిలీ నేమ్ మట్టుకు పంజాబ్ నేమ్'' అన్నాడు కొంటెగా నవ్వుతూ.

''మీరు నన్ను ఎగతాళి చేస్తున్నారు, అవునా?'' అన్నా అనుమానంగా.

''ఛ, ఛ. ఎందుకలా చేస్తాను? మా ముత్తాతగారి ఫొటో చూపిస్తానుండండి. ఆయన టర్బన్ పెట్టుకునే వారు. ఇంతకీ మీరెక్కడుంటారు?'' అడిగాడు జానీ కుతూహలంగా.

''నేను, జూడీ, కేరెన్ అనే సోఫొమోర్స్ కలిసి యూనివర్సిటీ ఎపార్ట్‌మెంట్స్‌లో ఉంటాము'' అన్నా. అంతలో నా కారు దగ్గిరకి వచ్చేసేం. ఆ అబ్బాయికి గుడ్‌బై చెప్పేసి కార్లో కూర్చున్నా.

తరవాత చాలాసార్లు జానీతో కలవటం, కబుర్లు చెప్పుకోవటంవల్ల, కొన్నాళ్లకి మా ఇద్దరిమధ్య ఎంతో స్నేహం కుదిరింది. తనకి ఎటువంటి

విశేషాలున్నా నాతో చెప్పేవాడు. నేను కావాలనే కొంత రిజర్వుడ్‌గా ఉండేదాన్ని. కాని అతనితో మాట్లాడుతూంటే ఎంతో హాయిగా ఉండేది. నాకు అతని మీదప్రేమ అని నేను చెప్పను. కాని ఒకరంటే ఇంకొకరికి మంచిగౌరవం; మంచి స్నేహబంధం ఏర్పడింది మా ఇద్దరి మధ్య. అతను సీనియర్ ఇయర్ అయిపోగానే సర్జరీ రెసిడెన్సీ చెయ్యటానికి వా షింగ్టన్ డి.సి. కి వెళ్లిపోయాడు. వెళ్లేముందు నన్నెంతగా మిస్ అవుతాడో, నా అంతటి మంచి స్నేహితురాలిని వదిలి వెళ్లాలంటే తనకి ఎంతో బాధగా ఉందో అని చెప్తూండేవాడు. ఆ రోజు డర్హమ్ వదలి వెళ్లిపోతాడనగా ఉదయం 8:30 కి నా రూమ్‌కి ఫోన్ చేశాడు జానీ.

''హల్లో జానీ, నువ్వా! ఎప్పుడెళ్తున్నావ్'' అన్నా.

''ఇదుగో బయలుదేరుతున్నా. తోవలో ఆగి నిన్ను చూసి వెళ్లిపోతా'' అన్నాడు.

''ఓ.కే.'' అన్నా. మా రూమ్ మేట్స్ అ ముందు రోజే వాళ్ల ఊళ్లకి వెళ్లిపోయారు. నేను పనులు చూసుకొని ఆ మర్నాడు మావూరు వెళ్దామనుకున్నా. ఒక పదిహేను నిముషాలతర్వాత బయట తలుపు చప్పుడయింది. తలుపు తెరచి చూశా.షార్ట్స్, టీ షర్ట్, బేస్‌బాల్ కేప్‌తో ఎదురయ్యాడు జానీ.

''హాయ్ నీతా, లోపలికి రానిస్తావా!'' అన్నాడు.

''రా, దానికేం. కోక్ గాని, కాఫీగాని తాగుతావా'' అన్నా.

''లేదు నీతా. నేనెందుకొచ్చానో చెప్పనీ. చూడు నీతా, నాకు నీసంగతి నీ ఫామిలీ సంగతి అంతా బాగా తెలుసు. నువ్వు మీ పద్ధతులని తు.చ. తప్పకుండా పాటిస్తావని తెలుసు. కాని నా అదృష్టాన్ని పరీక్షించుకొని మరీ ఈ ఊరు వదిలి వెడదామని ఇక్కడికి వచ్చా. ఐ లవ్ యూ నీతా. నువ్వు ఊ అంటే ఇదిగో ''ఎంగేజ్‌మెంట్ రింగ్'' అంటూ జేబులోనుండి అందమైన ఓ ఉంగరం తీశాడు నా కళ్లల్లోకి సూటిగా చూస్తూ. గుండెల్లో గుర్రాలు పరిగెడుతున్నట్టు నా గుండె కొట్టుకుంటోంది. ఎందుకో అతడు అలా అడుగుతాడని నేనెన్నడూ ఊహించలేదు. అతడెప్పుడూ తనకు అలాంటి కోరిక ఉన్నట్టే ప్రవర్తించలేదు. ఎప్పుడూ చాలా మర్యాదగా ఉండేవాడు. జానీ అంటే నాకు అపరిమితమైన గౌరవం, అభిమానం. కాని మా అమ్మ నాన్నగారు నన్ను ఎలా పెంచారంటే, నా జీవితంలో నేను పరమతస్థుడిని, తెలుగువాడు కాని వాణ్ణి పెళ్లిచేసుకుంటానని ఊహించలేదు. అందుకే జానీని నేనా దృష్టిలో చూళ్లేదు. అప్పుడైనా అలా ఊహించగల ధైర్యం లేకపోయింది నాలో. ఏంచెప్పాలో తెలియక సతమతమయిపోయా.

'' జానీ అయామ్ ఫ్లాటర్డ్. కాని నీకు నాసంగతి బాగా తెలుసు. నా పద్ధతుల్లో పెరిగిన వాణ్ణే నే పెళ్లిచేసుకోగలను. మరోలా అనుకోకు'' అని అతని చేతిని నా చేతుల్లోకి తీసుకొని మెల్లగా నొక్కా.

''ఐ అండర్ స్టాండ్. వెల్ డోంట్ వర్రీ, కీపిన్ టచ్'' అంటూ కేప్ తసి, బౌ చేసి, బయటకు వెళ్లాడు జానీ. కళ్లల్లో నీళ్లు సుడులు తిరుగుతూండగా ''బై'' చెప్పి, లోపలికొచ్చి తలుపేసుకున్నా.

జానీ వెళ్లి పోయిన తరువాత ఒక వారం రోజులు మనసు ఏదో వికలంగా అయిపోయింది. ఏదో వెలితిగా, ఏదో పోగొట్టుకున్న దానిలా అనిపించేది. అ అబ్బాయిమీద నాకెందుకింత మమకారం? అని నన్నునేనే మందలించుకునే దాన్ని. కాని జానీ మట్టుకు యధాలాపంగా, ఏమి జరగనట్లు నాతో, ఫోన్‌చేసి, చాలా హార్టీగా మాట్లాడుతూ ఉండేవాడు. మా స్నేహం మాత్రం మామూలుగా కొనసాగింది. జానీతో మాట్లాడుతూంటే ఇక్కడపెరిగిన వాళ్లు ఎంత డిటాచ్డ్ (నిర్వికారం)గా ఉంటారబ్బా అని ఆశ్చర్యపోయేదాన్ని. మరి నేను ఇక్కడ పెరిగిన దాన్ని. కాని నేనెందుకింత ఇమోషనల్‌గా అయిపోయానా అని అనిపించేది అప్పుడప్పుడు.

ఇలా జరిగిన ఏడాదికి, నేను మెడికల్ స్కూలు ఆఖరి సంవత్సరంలో ఉండగా, అమ్మా, నాన్నగారు బలవంతంచేయడం వల్ల పెళ్లికి ఒప్పుకున్నాను. హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో ఎం.బి.ఏ. చేస్తున్న తెలుగు కుర్రాడున్నాడనీ, అతడు మంచి స్ఫురద్రూపి, చాకులాంటి చురుకైన కుర్రవాడని నాన్నగారికి ఎవరో చెప్పేరు. అంతే నాన్నగారు ఆ అబ్బాయిని ఇంటికి రప్పించి, మా ఇద్దరికి పరిచయంచేశారు. భాస్కర్‌కి, నాకు పరిచయం ఎలా అయిందో నీకు తెలిసిందే. భాస్కర్‌మాయింట్లో రెండురోజులున్నాడు. అ అబ్బాయి చురుకు దనాన్ని, గలగలా మాట్లాడే స్వభావాన్ని, తణుక్కోకుండా జోకులువేసే విధానాన్ని చూసి చాలా అనందించేను నేను. ఆ అబ్బాయి వెయ్యిమందిలో ఉన్నా కొట్టొచ్చినట్లు కనబడతాడు. ఏవిషయంలోనైనా అనర్గళంగా మాట్లాడేవాడు. ముఖ్యంగా పిల్లలతో చక్కగా ఆడుకునేవాడు. సుమిత్రక్క పిల్లలున్నప్పుడు వాళ్లతో కలిసిపోయి, తనూ చిన్నపిల్లాడిలా ప్రవర్తించేవాడు. అతన్ని అలా చూస్తూంటే ఎంతో హాయిగా అనిపించేది నాకు. అయినా, కొన్నాళ్లు అతనితో బాగా పరిచయం అయింతరవాత, మేమిద్దరం ఒకరంటే ఇంకొకరు ఇష్టపడితేనే చేసుకుంటానని చెప్పా. మా సంబంధం భాస్కర్ వాళ్ల కుటుంబానికి కూడా నచ్చింది. నీకు అదంతా తెలిసిందే. మొత్తంమీద ఆరునెలల తర్వాత నేను పెళ్లికి ఒప్పుకున్నాను. మా పెళ్లి అయిపోయింది. మొదట్లో నేను సరైన నిర్ణయం తీసుకున్నానిపించింది. చాలామట్టుకు భాస్కర్ అభిరుచులు నా అభిరుచులు ఒక్కటే. నా పెళ్లిఎళకి నా మెడిసిన్ పూర్తి అవవచ్చింది. అప్పుడే నేను రెసిడెన్సీ పొజిషన్స్‌కి అప్లయి చేస్తున్నా. ఫిలడెల్ఫియాలో భాస్కర్ కి ఉద్యోగం రాగానే, అక్కడే నేను అప్లయి చేయడం, టెంపుల్ యూనివర్సిటీలో పీడియాట్రిక్స్‌లో రెసిడెన్సీ రావడం జరిగాయి. నేను భాస్కర్ కలిసి ఉండవచ్చునని అంతా సంతోషించారు. నా పెళ్లికి నా ఫ్రెండ్స్ అందరూ వచ్చారు. జూడీ, కేరెన్, జానీ కూడా వచ్చేరు. నీకు గుర్తుందోలేదో. జానీ ఒక మంచి కోరల్ పెండెంట్ ఉన్న చైన్ తీసుకొచ్చి, నాకు ప్రెజంట్ చేశాడు. వెళ్లిపోతూ, ఆ చిన్న పేకెట్‌ని, కార్డ్‌ని నా చేతిలో ఉంచి, నా చేతిని సున్నితంగా నొక్కి, భాస్కర్‌కి గ్రీటింగ్స్ చెప్పి వెళ్లేడు. మొట్టమొదటి సారిగా ఆ కళ్లల్లో ఏదో వెలితి కనిపించింది నాకు. మా పెళ్లయిన మర్నాడు మా కొచ్చిన ప్రెజంట్స్ ఓపెన్ చేస్తూఉంటే, జానీ యిచ్చిన పేకెట్, కార్డు, తీశాడు భాస్కర్!

''డియర్ నీతా, ఐ మిస్ యూ. ఆల్ ది బెస్ట్: విత్ లవ్: జానీ'' అని ఉంది.

''నీ ఎక్స్ బోయ్ ఫ్రెండా!'' అని అడిగేడు భాస్కర్. నాకు ఎవరో చురక పెట్టినట్లయింది.

''ఒట్టి ఫ్రెండే! బోయ్ ఫ్రెండ్ కాదు'' అన్నా గట్టిగా. కొన్నాళ్లు గడచేయి. ఒకరోజు, ముందురోజు కాల్‌చేసి, బాగి అలిసిపోయి, నా బెడ్‌మీద పడుక్కున్నా. నిద్రపడుతూంటే నాప్రక్కన భాస్కర్ కూర్చున్నట్లనిపించి లేచి కూర్చున్నా.

''నిన్న రాత్రి ఎక్కడ పడుక్కున్నావ్'' తీక్షణంగా చూస్తూ అడిగేడు భాస్కర్.

''నిన్న కాల్ కదా, హాస్పిటల్లోనే ఉన్నా'' అన్నా.

''రాత్రంతా పనేనా! తెల్లవారు ఝామున నాలుగు గంటలకి నీరూమ్‌కి ఫోన్ చేశా. నువ్వులేవు'' భాస్కర్ కళ్లల్లో కోపం భయంకర్లగించింది నాలో.

''మూడు గంటలకి నియోనేటాలజీ ట్రాన్స్‌పోర్ట్ వచ్చి బిజీగా ఉన్నా'' అన్నా నేను.

''నిన్న రాత్రి పదకొండు గంటలకు ఎవరు ఫోన్‌చేశారో తెలుసా? నీ మాజీ బోయ్ ఫ్రెండ్ ఆ జానీ గాడు. నువ్వుకాల్‌లో ఉన్నావా అని అడిగేడు. అవునన్నా. అయితే అక్కడికే చేస్తానన్నాడు. రాత్రిగాని వాడితో గడిపావా ఏం?'' అని అడిగాడు భాస్కర్ అనుమానంతో దహించుకు పోతున్న వాడిలా.

''భాస్కర్, నువు ఏం మట్లాడుతున్నావో నీకు తెలుసా? ఇది దారుణం అన్యాయం. జానికి, నాకూ ఎలాంటి సంబంధమూ లేదు. మాది కేవలం ప్లటోనిక్ రిలేషన్‌షిప్. నేను మనపెళ్లికి ముందు ఎవ్వరినీ డేట్ చేయలేదు'' అన్నా కోపంగా.

''నేనలాగే అనుకున్నా ముందు. కాని ఆ జానీగాడి వైఖరి, వాడి మాటలూ వింటూంటే ఆ నమ్మకం ఎప్పుడో హరించుకు పోయింది. ఇంక నాకు చెప్పకు నీతి కథలు. పెళ్లికి నీకు పాతిక సంవత్సరాలు. పద్ధెనిమదేళ్లకే పదిమందితో పడుక్కునే ఈ సంఘంలో పెరిగావు. నువ్వెవడితోనూ పాతిక సంవత్సరాల వరకు తిరగలేదంటే నేను నమ్మాలా'' వెటకారంగా అన్నాడు భాస్కర్.

''నీకు పిచ్చెక్కింది. నువ్వలా మాట్లాడుతూ ఉంటే నేనిక్కడ ఒక్కక్షణం ఉండేది లేదు. '' అంటూ మంచం దిగా.

''పో! నాకేం'' అంటూ నన్ను బయటికి తోసేసి తలుపు గడియ పెట్టుకున్నాడు భాస్కర్. నేనెళ్లి ప్రక్కగదిలో పడుక్కున్నా. సడన్‌గా ఎప్పుడూలేని నిరాశ, నిస్పృహ నన్ను ఆవహించేయి. నాబ్రతుకు నేను ఊహించినట్టు, నేను ఆశించినట్టు నడిచేటట్టు లేదు. నా జాగ్రత్తలో నేనుండాలి. అనుమానం అనే ఊబిలోంచి బయట పడాలి. బాగా అలసిపోయి ఉన్నానేమో అలాగే ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నా.

మర్నాడు సాయంత్రం అంతా మామూలుగా అయిపోయింది. కొద్దిగా ముభావం ఉన్నా, భాస్కర్ శాంతంగా మామూలుగానే ఉన్నాడు. అమ్మయ్య! అనుకున్నా. అయినా ఏదో అసంతృప్తి ఎక్కడో నన్ను బాధిస్తూనే ఉంది. రాత్రి తొమ్మిదయింది. కిచెన్‌లో గిన్నెలు కడుగుతున్నా. ఉన్నట్టుండి భాస్కర్ గట్టిగా అరవడం మొదలెట్టాడు. అంతకు ముందే ఎవరో ఫ్రెండుతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. సడన్‌గా ఏమయిందబ్బా అనుకున్నా.

''సునీతా ఆరోగ్ ఫోన్‌మీదున్నాడు. వాణ్ణి ఇంకెప్పుడూ నీకు ఫోన్ చెయవద్దని చెప్పు'', భాస్కర్ కోపంతో కంపించుకు పోతున్నాడు. నేను మెల్లిగా కిచెన్‌లో ఫోనెత్తా.

''హాయ్ నీతా జానీని. నేనెందుకు ఫోన్ చేస్తున్నానో తెలుసా? నీ రూమ్ మేట్ జూడీ మా హాస్పిటల్లో ఓ.బి.జిన్‌లో సెకండియర్లో చేరింది. నీ గురించి అడిగింది. నీ ఫోన్ నంబర్ ఇచ్చా.'' హాపీగా చెప్పుకు పోతున్నాడు జానీ. కిచెన్ గుమ్మంలో కళ్లల్లో నిప్పులు కురుస్తూ నించున్నాడు భాస్కర్.

''జానీ! నేను బిజీగా ఉన్నా. నీతో ఇప్పుడు మాట్లాడలేను. గుడ్‌నైట్ '' అని ఫోన్ పెట్టేశా.

''యూ రాస్కెల్! పెళ్లయినా ఆ మంతనాలేమిటే? వాడితో మాట్లాడవద్దని చపితే నీ కు అర్థం కాదూ'' అరుస్తున్నాడు భాస్కర్.

''ఏయ్ భాస్కర్, నాది కాదు తప్పు నీది. అనుమానంతో మండి పోతున్నది నువ్వు. చెప్పితే నీకు అర్థంకావటంలేదు. ఆ కుర్రాడు కేవలం స్నేహితుడు మాత్రమే. మరే సంబంధం లేదు మాకు. నువ్వు ఉందంటే నేను ఒప్పుకునేది లేదు'' ఖండితంగా చెప్పా. అంతే చెంప ఛెళ్లు మంది. కోపంతో నన్నో మూలకి తోసేసి జోళ్లు వేసుకొని బయటకు పోయాడు భాస్కర్.

దాంతో నా అహం దెబ్బతింది. నాకు గుర్తున్నంతకాలం నన్నెవరూ కొట్టలేదు. తప్పులేకుండా నన్నంటే నేను పడను. అలాంటిది దెబ్బలు ఎందుకు తినాలి? చెప్పలేని దుఃఖం వచ్చింది. ఓ అరగంటసేపు ఏడుస్తూకూర్చున్నా. నా సంసారం ఇక సాఫీగా సాగేటట్లు లేదు. ఏంచెయాలి? అని ఆలోచించా. అద్దంలో చూసుకుంటే నాబుగ్గ ఎర్రగా వాచిపోయింది. మంచి మనసు అనుక్కున్న అతనిలో ఇంతకోపం, అసూయా ఉన్నాయా! ఎంతమోసపోయాను? ఇలాటి మనిషితో నేనెన్నాళ్లు కాపురం చేయకలను! ఏదైతే అయింది. నేనింకొకరి కోసం జీవించలేను. నా బ్రతుకుని నేనే సరిదిద్దుకోవాలి. ఈ దేశంలో స్వతంత్ర్యంగా బతికా నేను. మంచి చదువు, నాకాళ్లమీద నిలబడగలిగే స్తోమత ఉన్నాయి నాకు. ఇంక ఈ మనిషితో కాపురం చేయలేను. ఇంత చిన్నవిషయానికే అనుమానంతో దహించుకుపోతున్న మనిషి, నేను నావృత్తిలో పైవూళ్లు వెళ్లాల్సి ఉంటుంది. పైమగవాళ్లతో కలిసి పనిచెయ్యాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఎలా సర్దుకుంటాడు? ఇప్పుడే ఇలా ఉంటే పిల్లలు పుట్టినతరువాత ఎలా ఉంటుంది నా పరిస్థితి? అహఁ నాకీ మనిషితో జీవితం సాగదు. నా దారి నేను చూసుకోవాలి అని ఒక నిర్ణయానికి వచ్చాను. వెంటనే నా బట్టలన్నీ సర్దుకుని, నా కొలీగ్ లిండా అనే అమ్మాయి ఎపార్ట్‌మెంట్‌కి వెళ్లిపోయా.

నా పాతరూమేట్‌జూడీ వాళ్లనాన్నగారు లాయర్. డివోర్స్, ఎనల్‌మెంట్ విషయాల్లో బాగా అనుభవం. మర్నాడు ఉదయాన్నే వాషింగ్టన్ డి.సి.లో జూడీకి ఫోన్‌చేసి నా విషయం అంతా చెప్పా. జూడీ ఆశ్చర్యపోయింది. వాళ్లనాన్నగారితో మాట్లాడమనీ, ఆయన తప్పకుండా సహాయం చేస్తారనీ చెప్పింది. జూడీ చెప్పినట్టుగా వాళ్లనాన్నగారి సలహా తీసుకొని ఒక లాయర్ దగ్గరకుపోయి, ఎనల్‌మెంట్ పిటీషన్ ఫైల్‌చేశా. భాస్కర్ నాతో ఫోన్‌మీద మాట్లాడడానికి ప్రయత్నించాడు. నాకూ తనకూ ఏం సంబంధం లేదని చెప్పా. మా లాయర్ ఇంకొన్నాళ్లలో ఎనల్‌మెంట్ అయిపోతుందని చెప్పాడు. ఇదీ నా పరిస్థితి.

ఈ విషయం అమ్మ, నాన్నగార్లతో ఎలా చెప్పాలో తెలియటం లేదు. నేను చేస్తున్న పని సబబయినదని నా అంతరంగం చెప్తోంది. నా అంతరంగానికి వ్యతిరేకంగా పోవటం నాకిష్టంలేదు. నువ్వు నన్ను అర్థం చేసుకొని, అన్నయ్యకి, అక్కకి, మా పేరెంట్స్‌కి నచ్చ చెప్తావని ఆశిస్తున్నా. ప్రస్తుతం నేను లిండా దగ్గర ఉంటున్నా. నా ఫోన్ నంబరూ, ఎడ్రసు, ఇస్తున్నాను. వీలయితే ఫోన్ చేయి.

ప్రేమతో

నీత ''

ఉత్తరం ముగించేసరికి కళ్లనీళ్లు వచ్చాయి. ఏడ్చినా ఏంలాభం? నా భవిష్యత్తు నా చేతుల్లో ఉంది. నేనే సరిదిద్దుకోవాలి అనుకొని ఉత్తరం మెయిల్ బాక్స్‌లో పడేయడానికి క్రిందకెళ్లా.

* * * * *

నేను ఎనల్‌మెంట్ పేపర్లు ఫైల్ చేసి ఒక నెల అవుతోంది. ఆ రోజు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చాలా బిజీగా ఉన్నా. అంతలో ఆపరేటర్ దగ్గర నుండి పేజర్ వచ్చింది. ఫోన్ ఆన్ చేస్తే, అవతల లైన్‌లో జానీ ఉన్నాడు.

''హాయ్ నీతా ఎలా ఉన్నావు?'' అన్నాడు ఆనందంగా.

''జానీ ఐ.సి.యులో బిజీగా ఉన్నా. సాయింత్రం అయిదుగంటలకల్లా నా పని అయిపోతుంది. అప్పుడు ఫోన్ చేస్తావా, హాస్పిటల్ లోనే ఉంటా'' అని చెప్పి ఫోన్ పెట్టేశా.

సాయింత్రం అయింది.. నా లాకర్‌లో బట్టలు తీసుకొని, మార్చేసుకోని కాఫీ తాగుదామని కాల్‌రూమ్‌లోకి వెళ్లా.

''హాయ్ నీతా'' నవ్వుతూ ఎదురుగా సోఫాలో కనిపించాడు జానీ.

''జానీ, నువ్వు డి.సి.లో ఉండాలి కదా! ఇలా వచ్చావేమిటి?'' అన్నా.

''ఈ వారం నాకు వెకేషన్, ఉదయం నీతో మాట్లాడింతర్వాత కారెక్కి తిన్నగా ఇక్కడికి వచ్చేశా.'' ఆనందంగా చెప్పుకు పోతున్నాడు జానీ.

''ఏమిటి విశేషం?'' అన్నా.

''నేను పెళ్లి చేసుకుంటున్నా. నీకు ఇన్విటేషన్ ఇద్దామని వచ్చా'' అన్నాడు నవ్వుతూ నాకు కవరందిస్తూ.

''వేల్, కంగ్రాచ్యులేషన్స్'' అంటూ కవరు విప్పా. అందులో ఒక క్రీమ్‌కలరు కార్డుమీద అందంగా కేలిగ్రఫీలో రాసి ఉంది. ''నీతా ఐ లవ్ యూ. విల్ యూ మేరీ మీ'' సడన్‌గా నా మెదడు శూన్యంగా అయిపోయింది. కళ్లెత్తి జానీ వైపు చూశా. రెండున్నర సంవత్సరాలక్రితం నాకు చూపించిన ఉంగరం ఉంది అతని చేతిలో.

''ఇదేమిటి ఇది'' అన్నా ఆశ్చర్యంగా.

''నీతా జూడీ అంతా చెప్పింది. వెంటనే నా అదృష్టాన్ని మళ్లీ పరీక్షించుకుందామని వచ్చా. అయామ్ ఏన్ ఎవర్ ఆప్టిమిష్ట్.'' కొంటెగా అన్నాడు జానీ.

''జానీ, నన్ను కొద్దిగా ఆలోచించుకోనీ! ఇప్పుడే నేనేమీ సమాధానం చెప్పలేను'' కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

''ఛ నీతా ఏడవకు. నీకు, నాకు రాసి పెట్టి ఉంది. ఫర్ సమ్ రీజన్ ఐ న్యూ ఇట్ ఆల్ ఎలాంగ్. నాకా సంగతి తెలుసు. మనిద్దరికీ చక్కగా కుదురుతుంది. నీకా సంగతి తెలుసు. ఇదిగో ప్లీజ్ ఈ ఉంగరం తీసుకో!'' అంటూ ఉంగరాన్ని నా వేలికి పెట్టబోయాడు జానీ.

''జానీ ప్లీజ్! ఇప్పటినుండే వద్దు'' అన్నా తడుముకుంటూ.

''నీతా నీవు జీవితాంతం ఇలా ఒంటరిగా ఉండిపోతావా! లేదా మరోసారి నీ జీవితంతో గేంబుల్ చేస్తావా! థింకిటోవర్. ఇదిగో ఈ ఉంగరం నీ దగ్గరే ఉంచు. ప్లీజ్ ఫర్ మై సేక్. నీకెప్పుడైనా నచ్చకపోతే, తిరిగి ఇచ్చేయి. నేను కాదనను. ప్లీజ్'' బతిమాలాడు జానీ.

''సరే. ఇది ప్రస్తుతానికి నా పర్సులో ఉంచుతా సరేనా''అన్నా.

''దట్స్ ఎ గుడ్ గర్ల్, చూడు నీతా. డి.సి.జనరల్ లో ఒక ట్రాన్సిషనల్ ఇంటర్న్‌షిప్ ఒకటి ఖాళీ. అప్లికేషన్ పట్టుకొచ్చా. నువ్వు అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేసుకో వచ్చు. నీకిష్ట మైతేనే, నేను బలవంతం చేస్తున్నాననుకోకు, నీకిష్టం లేకపోతే ఇప్పుడే చెప్పు. వెళ్లిపోతా. '' అన్నాడు గంభిరంగా. అంతవరకూ ఆనందంగా మాట్లాడుతున్న మనిషల్లా సడన్‌గా సీరియస్‌గా అయిపోయాడు.

''సరే, అలాగే. ఆకలేస్తోంది. ఎక్కడైనా భోజనం చేద్దాం పద'' అన్నా నీరసంగా. అప్పుడే ఏమీ ఆలోచించ దలచుకోలేదు.

''డూ ఐ గెట్ హగ్'' అన్నాడు చిలిపిగా జానీ.

''నాట్‌ఎట్'' అని అతని భుజంమీద ఒకటి తట్టి బయటకు దారితీశా. నా వెనకాతలే చిన్నపిల్లాడిలా నన్ను అనుసరించాడు జానీ.

* * * * *



## CALL INDIA NOW !0.59¢/MINUTE TO ANY NUMBER

**0.59¢/MINUTE (WEEKENDS) 0.59¢/MINUTE**

- Do you call India mostly weekends ?
- Do you pay more than $125.00 more or less/month on India calls ?
- Are you paying more than 0.59¢/Minute to India ?

*Hai! No Need to change your current carrier!*
*Hai! No telephone required and 6 second billing*

>>>>>>>>If the answer is **YES !** <<<<<<<

This is the right time for you to call us and learn how you can save money on India calls with our **SURESAVER** Pre paid calling card. For More details,

PLEASE CALL: **Srinivas Polavarapu at : 201-882-9083**

## MEDICAL COLLEGE SEATS

### ADMISSIONS ARE OPEN !!!!!

Admissions are open for the 6 (SIX) year BS/MD program in KHATMANDU/NEPAL

(BS/MD DEGREE WILL BE AWARDED BY KHATMANDU UNIVERSITY, NEPAL on successful completion of the program.)

**ACADEMIC CRITERIA:** In India : 10+2(Intermediate) In USA : High School

Please call : **Srinivas Polavarapu at : 201-882-9083**

## OWN YOUR OWN BUSINESS

**If you have the interest in business and money to invest, at the same time when you don't have the time to look after or experience to run, our expertise will help you manage your business. Please give us a call to find out more details about lines available with us and about our "CONTRACT CAPITAL MANAGEMENT SERVICES". If you are not ready to invest, you can give us dollars againest our Indian Rupees or Properties in India.**

**Estd. 1988**

**PACIFIC CONTRACTS, INC.**

MANUFACTURERS, IMPORTERS/EXPORTERS, WHOLESALE DISTRIBUTORS
434 Ridgedale Ave #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

# పార్టీ – ఇంటాయన ముచ్చట్లు–2

బేతనపల్లి బోస్, Fairlawn, NJ

ఆ రోజు ఆదివారం. మా ఇంట్లో పార్టి. నలుగురి స్నేహితుల్ని ఇన్వైట్ చేశాం. తొందరగా రమ్మని హెచ్చరించాం. మర్యాదగా చెబితే ఇండియన్ పంక్చువాలిటీ ప్రకారం లేటుగా వస్తారని అలా అన్నాం. నెక్ష్ప్ డే అందరూ పనులకు వెళ్ళాల్సిన వారమే. అల్టిమేటమ్ అందింది గదా, ఫస్టు సుబ్బారావు తన మిసెస్సుతో దిగారు. హలో, నమస్కారం...రండి అంటూ ఆహ్వానం పలకరింపులు అవగానే, సుబ్బారావు నేను సోఫా వైపు దారి తీస్తే, మిసెస్సు సుబ్బారావు, ఏమిటి ఏం చేస్తున్నారు అంటూ కిచెన్‌లో వున్న మా ఆవిడ దగ్గరకు వెళ్ళిపోయారు.

ఆడవాళ్ళకు ఆడవాళ్ళు కన్పిస్తే గ్రూపు అయిపోతారు అని సుబ్బారావు కామెంటి చేస్తూ – మనం ఇలా ఆడ మగ గ్రూపులుగా కూర్చోవడం చూసి వాళ్ళ ఆఫీసులో పని చేసే అమెరికన్ ఆశ్చర్యపోతుంటాడని అన్నాడు. అంతలో ఆ రోజే చేసిన కజ్జికాయలు, కారప్పూస, హాట్ శనగపప్పు వడలు, కొత్తిమీర చట్నీతో రెండు ప్లేట్సు మాకు సరఫరా చేసి మా ఆవిడ అక్కడ నుండి నిష్క్రమించింది. స్వీటు తిననండి అంటూ సుబ్బారావు క్రిస్ప్ కారప్పూస లాగేస్తుంటే నేను కజ్జికాయ కరకరా నమిలేస్తూ ఆలోచనలో పడ్డాను. ఈ ఆడ మగ గ్రూపులు గురించి ఒక కారణం తట్టింది. చెప్పాలి గదా!

కిస్సింగు, హగ్గింగుల వల్ల ఏమి జరగదని మనకు తెలుసు. ఇది ఈ దేశం థియరీ. మన భారత దేశంలో పూజలవల్ల, ప్రసాదాలవల్ల, దేవుడి వరాలవల్ల పిల్లలు పుట్టారని చదివాము, విన్నాము. ఈ మధ్య 'జంటిలమమన్' అన్న తెలుగు సినిమా చూశాము. అందులో డ్యూయెట్ – అబ్బాయి ' ముదినే పల్లి మడిచేలో ముద్దుగుమ్మా...' అంటూ ఎత్తుకుంటాడు. ఇంకో చరణంలో అమ్మాయి ఇలా అంటుంది...'నువు ఓరకంటా చూశావంటే నెల తప్పేనమ్మా' అంటూ. అంటే మన దేశం ఆడవాళ్ళకు బిసైడ్సు మొగుడు ఎలా అయినా అంటే ఫలం వల్లగాని, ప్రసాదం వల్లగాని, ప్రక్కన కూర్చొని మాట్లాడినా చివరకు ఓరకంట చూచినా, పిల్లల గండం తప్పేటట్లు లేదు. మాట్లాడితే మానం పోయే, చూస్తే శీలంపోయే పరిస్థతి అయిపోయింది. వాళ్ళు మాత్రం ఏం చెయ్య గలరు? ముందు జాగ్రత్త కోసం వాళ్ళంతా ఒక గ్రూపుగా కూర్చుంటే 1. మగవాళ్ళ వల్ల బాధ తప్పుతుంది. 2. గ్రూపులో వుండటం వల్ల మన్మథుని పూల బాణాలు ఎవరికని ఎప్పుడని ఎక్కడని బట్వారా చెయ్యగలడు? ఏ కాంటాక్టూ లేకపోతే పలకరింపులకు ప్రేమకు ప్రమేయం ఏముంటుంది? సాంప్రదాయం, కట్టుబాట్ల పేరుతో సిగ్గు అనే ఈ సోషల్ ఫోబియాని మన పెద్దవాళ్ళు ఆడవాళ్ళతో బాగానే ఇంప్లాంటు చేశారు. నువ్వేమంటావు అన్నాను. అంతలో వెంకట్, ప్రసాద్‌లు సతీ సమేతంగా దిగిపోయారు.

ఆహ్వానాలు – పలకరింపులు – గ్రూప్సు అంతా మామూలే. నా గ్రూపుల థియరీ విన్న ప్రసాద్ మమాత్రం హాయిగా నవ్వేస్తూ ఏది ఏమైనా ఇలా గ్రూపులుగా కూఊర్చోవడం తనకు ఎంతో నచ్చుతుందిట. వాళ్ళ ఆవిడ కనుమరుగైతే రెండు రౌండ్సు ముందు కొట్టేడానికి చక్కని అవకాశంట. ఏమైనా వుందా అంటూ పెదవులు తడుపుకొంటూ అడిగాడు. సారీ రా, ఓన్లీ సాఫ్టు డ్రింక్స్, నో వెట్ పార్టీ అంటూ లిక్కర్స్ మా ఇంట్లో నిషేధం. మా ఆవిడకి నిషేధం. 'చెడుని కల్గించే బ్రాందీ, వైను, విస్కీలు తాగటం మానేస్తే తయారు చేసే కంపెనీలు మాత్రం ఏం చేయగలుగుతాయి? క్లోజ్ చేసుకు పోవడం తప్ప.' అని నమ్మే మనిషి మా ఆవిడ. ఉద్యమా వ్యక్తితో స్టార్టు అయినా, అందరి సహకారంతో తప్పక సక్సెస్ అవుతుందనే దానికి, గాంధీగారి దగ్గర నుండి (మా ఫ్రెండు గాంధీగారు కాదు. ఆయన కొంచెం లేటయ్యారు) ఎన్.టి.ఆర్. పదవిలోకి రావడం ఈ మధ్య జరిగిన మహిళల సారా ఉద్యమం వరకూ ధాటీగా చెప్పగలరు. శుభం. నేను ఆవిడ్ని బాహాటంగా బలపరిచినా, అప్పుడప్పుడు మాత్రం మందు కొట్టేస్తూ ఉంటాను. మా ఆవిడ్ని డౌన్ చెయ్యాలను కాదు గాని, వెన్ను పోటు పొడవడం ప్రాక్టీసుగా వుంటుందని. ముందు కాలం ఎలా ఉంటుందో మనకు తెలియదు. ఎప్పుడయినా రాజకీయాల్లోకి వెళ్తే పని చేస్తుందన్న ముంది చూపే తప్ప వేరే ఉద్దేశ్యం లేదని మనవి చేస్తున్నాను.

ఇంతలో మా చివరి గెస్టుగా గాంధీగారు సతీ సమేతంగా దిగారు. కరచాలనం , కుశల ప్రశ్నలు మామూలే. గాంధీ, వెంకట్, ప్రసాద్, సుబ్బారావు, నేను కలిసి చదువుకొంటున్న రోజుల్లో ఒక కంచంలో తిని, ఒక మంచంలో పడుకొన్నట్లుగా వుండేవాళ్ళం. అది ఇండియా మాట. అమెరికాలో ఒక మంచంలో పడుకొన్నామంటే వేరే అర్థం వస్తుంది. పెళ్ళిళ్ళు అయి సంసారాలు పెట్టిన తరువాత ఇలా కల్సినప్పుడు ఒక కంచంలో తినే దానికి ఇబ్బంది లేకపోయినా, అపార్థాలకు తావు లేకుండా ఎవరి బెడ్స్‌లో వాళ్ళమే పడుకోవడం అలవాటు చేసుకొన్నాం. మాటల్లో, ఒరేయ్ ' కాంటెంపరరీస్' అంటే ఏమిట్రా అన్నాను. ఓస్ నీకు తెలియదా అన్నట్లు చూసి, సమకాలీకులం, పీర్సు అంటే మనమే అన్నాడు ప్రసాద్. సమకాలీకులు అన్న పదం నొక్కి పలుకుతూ ఇలా అన్నా– సమ మీన్స్ 'నీవు నేను అనే బేధం లేకుండా' కాలీకులు అంటే 'కాలిపోయేవాళ్ళు' అన్నాను. ఎలా అంటే, అందరూ నా వంకే చూస్తుండగా కంటిన్యూ చేశా. మనం ఈ దేశం వచ్చిన దగ్గర నుండి శారీరకంగా (ఉద్యోగాలతో కుస్తీ), మానసికంగా (కొత్త సొసైటీలో ప్లేస్ చేసుకోవడం), సాంఘీకంగా (కొత్త వాళ్ళతో పరిచయం వాళ్ళతో నెట్టుకు రావడం), ఆరోగ్యరీత్యా (బి.పి., డయాబిటిస్, హార్టు, ఇతర ఆరోగ్య సమస్యలు), ఆచార వ్యవహారాల రీత్యా (మన పద్ధతులు ఒకటి మన పిల్లల పద్ధతులు వేరు), ఇతర సమస్యత రిత్యా (టైమింగు అడ్జస్ట్ మెంట్సు ఇళ్ళను కార్లను టేక్ కేర్ చెయ్యడం), ఇంకా ఇంకా ఎన్నో సమస్యలతో ఎన్నో రకాలుగా మన మందరం సమంగా కాలిపోతున్న సనకాలీకులం. అందుకు అందరూ నవ్వారు. కష్ట సుఖాలు చెప్పకొని ఓదార్పు సలహా పొందేదానికి ఒకళ్ళకు ఒకళ్ళు ఇలా క్లోజ్‌గా, మంచి స్నేహితులుగా వుండటం అదృష్టమే.

ఎపిటైజర్ తింటూ గాంధీ కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, రొయ్యల పెంపకం కంటే పిల్లల పెంపకం చాలా కష్టం అయిపోయిందిరా అంటూ స్టార్టు చేశాడు. ఏదో సీరియస్‌గా టాపిక్ నాందీగా. ఏంట్రా అంటూ చుట్టూ చేరిపోయాం. విషయం వినేదానికి. తనకు ఇద్దరు పిల్లలు. పెద్దది అమ్మాయి, కాలేజీలో చదువుతుంది. ప్రాబ్లెమ్ ఏమిటంటే, వాళ్ళమ్మాయి కాలేజీలో ఎవరినో ప్రేమించిందిట. వాడితో 'డేట్సు'కి కూడా వెళ్తుందిట. పైగా డేట్సులో ఏమి మాట్లాడుకుంటారో, టైమ్ ఎలా పాస్ చేస్తారో మరీ చెబుతుందిట. పరిస్థితి ఎటు దారి తీస్తుందోనని భయపడుతున్నాడు. పెళ్ళి అయ్యేవరకూ ఒకరినొకరు తెలియని మన పద్ధతిని ఛాలెంజ్ చేస్తుందట ఎంతో కాన్ఫిడెంటుగా, తన జీవితాన్ని తనే దిద్దుకొని హాయిగా వుండగలనని చెబుతుందిట. పేరెంట్స్ అంటే భక్తి గౌరవం వున్నాయిట. భయం మాత్రం లేదుట. స్మార్ట్‌గా స్ట్రెయిట్‌గా వుండే పిల్ల సింపుల్ మాటర్‌లా పిల్లవాడ్ని సెలెక్టు చేసుకోవడం ఒక విధంగా మింగుడు పడక, మానసికంగా పెద్ద షాక్ అయిపోయింది వీడికి. మమ్మీ, డాడీ యూగైస్ ఆర్ టూ షాలో, మీకు సంప్రదాయ భయాలు ఎక్కువ. నెగెటివ్ ఆలోచనల వల్ల మీ నీడలే మీకు దయ్యాల్లా కన్పిస్తాయి అంటూ నవ్వేస్తుందిట. మొత్తానికి మనవాడు చాలా షాక్‌లో ఉన్నాడు. మాకు తెలిసిన ఫామిలీస్ కూడా ఇలా జరిగిన సంఘటనలు పెళ్ళిళ్ళు చేసుకొని హాయిగా సంసారాలు చేసుకొంటున్న వాళ్ళ గురించి రాజీ పడలేని తల్లిదండ్రులు మానసికంగా, సాంఘికంగా పడే బాధలు గూరించి చాలా సేపు మాట్లాడాం.

ఇంతవరకూ నేను మీతో చెప్పక పోయినా, మా పెద్దబ్బాయి కూడా

ఇదే వరస. ఇంజనీరింగు చదువుతున్నాడు. అక్కడ, ఒక వెస్ట్ ఇండియన్ అమ్మాయితో పరిచయం పెట్టుకున్నాడు. పరిచయం – ప్రేమ – పెళ్ళి వరకూ పోవచ్చు. పిల్లను చూశాను. పేరు ఇండీరా (ఇందిర). మంచి పిల్లే కావచ్చు. అయినా తా వలచింది రంభ అన్నారు. మనలో చాలా మందికి తల్లిదండ్రులు కుదిర్చిన సంబంధాలు చేసుకొని జీవితంలో సెటిల్ అయ్యాం. అది మన తరం. ఈ తరంలో పరిస్థితి వేరుగా వుంది. కొద్దిమంది పిల్లలు, పేరెంట్స్ ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్ళిళ్ళు చేసుకొంటున్నారు. మనలో కొన్ని ఫామిలీస్ అయినా ఈ పరిస్థితిని ఫేస్ చెయ్యక తప్పదు. ఒక విధంగా నన్ను ప్రెపేర్ చేసేదానికే అన్నట్లు, మా అబ్బాయి ఫియాన్సే ఇండీరా లేబరు డే వీకెండుకి బ్రూక్‌లిన్‌లో జరిగిన వెస్టు ఇండియన్ పెరేడుకి తీసుకొని వెళ్ళింది. ఛమక్‌ఛమా ఢమక్‌ఢమా! రంగు రంగుల చమ్‌కీ డ్రస్సులు. చెవులు బ్రద్దలయ్యేలా డ్రమ్స్. బుడబుక్కల బూచాళ్ళు ఇలా వుంటారారా అన్నట్లుగా, పూనకం వచ్చినట్లు వూగే వాళ్ళను చూసి కొంచెం నవ్వొచ్చింది. రూపు రేఖలు జీన్స్ నుండి వస్తాయి గనుక వీళ్ళలో చాలామంది ఇండియన్స్‌ని పోలి యున్నారు. సంస్కృతి అలవాట్లు పద్ధతి వల్లే వచ్చేది గదా! ఇండియా ప్రకృతి అయితే ఇక్కడ వికృతి అయ్యింది. ఈస్టు వెస్టు మిక్స్చరు ఇది. వీరే మనము. మనమే వీరు. వీళ్ళను చూచి నాకు నవ్వొస్తే, తెలుగు ఇంగ్లీషు మిక్స్ చేసి వ్రాస్తున్న ఈ రాతలకు, ఆడుతున్న మాటలకు మన దేశంలో మన వాళ్ళకు ఎంత నవ్వొస్తుందో? నేను నా వాళ్ళను ఇండియాలో వదలి చాలా దూరం (అనుకొన్నప్పుడు చూడడం కుదరనంత దూరం) వచ్చాను. పాపం మన పేరెంట్సు, నా బిడ్డలు ఈ దేశం లో సెటిల్ అయితే నేను వాళ్ళను వదలి దూరంగా వుండే ఆలోచన నన్ను దహిస్తుంది. అయితే, ఈ పెరేడు చూస్తున్నప్పుడు మాత్రం, వైట్ నైబరుహుడ్ లో సెకండరీ పెర్సన్‌గా ఉండే బదులు వెస్ట్ ఇండియన్ నేబరుహుడ్‌లో గ్రూపులో ఒకడిగా వుంటే, పిల్లలకు దగ్గరగా వున్నానన్న తృప్తి కలుగుతుందేమో. పెరేడ్‌లో ఇండీరా నాకు పెర్‌షాడ్ (PERSAUD = ప్రసాద్)ని మేడు (మధు)ని, గోపాల్ (GOPAUL)ని, నర్‌పాల్ (NARPAUL)ని షాట్‌వటి (సత్యవతి)వు షావిత్రి (సావిత్రి) ని పరిచయం చేసింది. పెరేడు హుషారుగా ముగిసింది. ఎంత హుషారుగా వుందంటే, వూగుతూ ఇంట్లోకి వచ్చిన నన్ను చూసి మా ఆవిడకు తాగి వచ్చాడేమో అన్న అనుమానం కలిగిందిట.

ఇంతలో డిన్నర్ రడీ అంటూ పిలుపు వచ్చింది. ఫుడ్ ఐటమ్స్ కలర్‌ఫుల్‌గా వుండి కంటికింపుగా కమ్మని వాసనలతో నోరూరించేవిగా వున్నాయి. డైనింగు టేబిల్ మీద ప్లేట్సు దగ్గర నుండి మంచినీళ్ళ వరకు క్రమంగా నీట్‌గా అమర్చి వున్నాయి. బిరియాని, రాయతా, వెజిటబుల్ కోఫ్తా హైలైట్‌గా సిక్సు కోర్సు డిన్నరు నా శ్రీమతి కష్టపడి చేసినందుకు మెచ్చుకొని మరీ తిన్నారు. చాలా మంది పది పన్నెండు కోర్సుల విందులు ఇస్తుంటే అన్ని ఐటమ్స్‌లో ఏం సెలెక్టు చేసుకోవాలా అన్న కన్‌ఫ్యూషన్ వుంటుంది నాకు. భోజనాల కంటే నలుగురూ కల్సి హాయిగా మాట్లాడు కొన్నాం అన్న ఫీలింగు ముఖ్యం అన్నది నా ఫిలాసఫీ. డిన్నరు పూర్తి అయ్యే టైమ్‌కి ఇండియా అమెరికా రాజకీయాలు, మందుల గురించి, జబ్బుల గురించి ఇంకా ఎన్నో సంగతులు మాట్లాడాము. కావల్సిన వాళ్ళకు కాఫీ, టీలు ఇచ్చి తొందరగానే గుడ్‌నైట్ గుడ్‌బై కూడా చెప్పేశాం.

సామాన్లు సర్దుకొంటూ సింహావలోకనం చేసుకొంటే మొత్తం సంభాషణల్లో నన్ను ఎట్రాక్ట్ చేసిన టాపిక్ ఈ కాలం పిల్లలు, ప్రేమలు, డేట్సు వ్యవహారం. పెళ్ళికి ముందు ఇవేమీ మనలో చాలా మందికి తెలియవు. పిల్లలు పదే పదే మన ఎరేంజ్‌డు మేరేజస్సు గురించి మాట్లాడుతుంటే, పెళ్ళికి ముందు చాలా మిస్సు అయిన ఫీలింగు కలుగుతుంది. మిస్సు అయిన టైమ్‌ని కాచ్ చెయ్యాలంటే టైమ్ క్లాక్‌ని వెనక్కు తిప్పాలి. ఈ ప్రయత్నంలో మా ఆవిడ్ని డేట్‌కి ప్రిపేర్ చేసి ఒకే చేయించాను. (డేట్‌కి ఒప్పించేదానికి నజ్జు గుజ్జు అయ్యానంటే నమ్మండి. బాబోయ్, డేట్‌కి కూడా ప్రాబ్లమ్స్ వున్నాయన్న మాట. భలే). వీకెండులో రెండో రోజు మా అబ్బాయితో మాట్లాడి డబుల్ డేట్‌కి ఒకే చేయించాను. (వాళ్ళ మీద నిఘా వేసినట్లూ వుంటుంది, కాస్త నేర్చుకొన్నట్లు వుంటుంది. ఈ విషయం రహస్యంసుమండీ!) నెక్స్ట్ వీకెండు మమ్మల్ని పిలవాలనుకొంటే సారీ అండీ, మేము ఈ డేట్సుతో ప్రెట్టీ బిజీ.

డేటు ఆలోచనతో యంగ్–మాన్ స్పిరిటు వచ్చేసింది.

చికుబుకు చుకుబుకు రైలే
అదిరెను దీని స్టైలే
చక్కనైన చిక్కనైన ఫిగరే
ఇది ఓ.కే. అంది గుబులే

అని పాడుకొంటూ, మధురమైన క్షణాల్ని మాటల్లో కంటే చేతల్లో కట్టేస్తే బావుంటుందన్న ఆలోచనతో బెడ్ రూమ్‌లోకి దూరిపోయాం.

* * * * * * * * * *

దిక్కుమాలిన సభ్య ప్రపంచంలో బాధలను చెప్పుకొని గోడు గోడున ఏడ్చేదానికి కూడ తావు కాకుండా పోతుంది. ఇతరుల బాధల్ని అర్థం చేసుకొనే వాళ్ళు అతి తక్కువ మంది వుంటే నవ్వేవాళ్ళు ఎక్కువ మంది వున్నారు. ఎంతో బాధ గుండెల్లో గూడు కట్టుకొన్నప్పుడే ఒక వ్యక్తి కొంచెం కష్టంగా వుందన్నట్లు తన స్నేహితుల మధ్య చిన్న చిన్న స్టేట్‌మెంట్స్ వదులుతూ వుంటాడు. ఎదుటి వాడి మనసు లోకి పరకాయ ప్రవేశం చేస్తేనే తప్ప వాళ్ళ గుండెల్లో వుండే దావానలం మనకు అర్థం కాదు. ప్రతి కుటుంబంలో సమస్యలు వుంటాయి. వాటంతట అవి పోవు గదా! సమస్యలు లేవని నటించే బదులు ఎదుర్కొని సాల్వు చెయ్యడమే ధైర్యం, తెలివి. డబ్బు సంపాదించడం ఒక జబ్బు అయితే, మనలో చాలా మందికి డబ్బు జబ్బు నయం అయినట్లే. కాని ట్రీట్‌మెంటికి సైడు ఎఫెక్ట్స్ వున్నట్లుగా సాంఘీకంగా ,సంస్కృతీ పరంగా ఊబిలోకి కూరుకు పోతున్నాం. పరిణామ సిద్ధాంతం డారివిన్ మహనీయుడు ఏనాడో చెప్పాడు. పిల్లలు చెయ్యి జారిపోతున్నారని బాధ పడే తల్లి దండ్రులకు ధైర్యాన్నిచ్చే రచనలు విరివిగా రావాలని కోరుకొంటాను.


**BHAVATH SAI ENTERPRISES**

30 Marigold Lane • Marlboro • NJ 07746
Phone/Fax (908) 308-1709

**For All Your Saree Needs**

Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Paturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**

110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine

Quick, Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
Wholesale/Retail/Mail Orders Welcome




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Send Flowers to Hyderabad in India

**Do you want to express your Love, Well wishes, etc., to your dear ones in Hyderabad?**

**We are glad to offer this service starting at just $19.99. You can send Flower bouquets, Cakes, Fruit baskets, etc through us.**

**The Service Include:**

* Delivery of fresh flowers bouquet, etc to your dear ones on date specified by you.
* Discount rates for occasions like New Year, Deewali, Dushera, etc .....
* 100% customer satisfaction guarenteed. Complete refund if you are not satisfied.

**How To Order:**

* To place an order, please call us at (317)453-3872. If no answer, leave a message.
* Make sure that your order reaches us atleast 4 days in advance.
* Payment is in the form of personal checks made out to "Mahesh Bagade".
* If you have access to email, you can send queries to "bz340@po.cwru.edu".

**Our Address:**

* Heart To Heart Services :: 420, Rainbow Circle :: Kokomo, IN 46902 :: (317)453-3872

# మెఱుపులు – మహాభారతం–1

వేమూరి వేంకట రామనాధం, Passaic, NJ

మహాభారతం 'చేటభారతం' అనిపించుకొన్నంత విశాలమైనది. 'పంచమ వేద' మనిపించుకొన్నంత అగాధమైనది. అది తెలుగు లోనికి దిగటానికి ముగ్గురు ఉద్దండ కవి వర్యులు కావలసి వచ్చింది – నన్నయ, తిక్కన. ఎఱ్ఱన. భాగవత రామాయణాలతో పోలిస్తే దీనికొక విధమైన సమగ్రతా వైశిష్ట్యం ఉన్నది. భాగవతం కేవలం కృష్ణుని లీలలగురించి లేదా భగవంతునికి స్తోత్ర పాఠాలు అర్పించటం దాని ప్రధాన వస్తువు. రామాయణం పితృ వాక్య పాలన, ఏక పత్నీ వ్రతం రూపొందిన శ్రీరామచంద్రుడు రాక్షసుడిని చంపి తన భార్యను వదిలించుకు రావటం గురించి శ్రీ రాముడి ఏక బాణంలాగానే దాని వస్తువు కూడ ఏక ముఖమే. ఇక భారతమో కధా వస్తువులో, పాత్రలలో సన్నివేశాలలో అన్నివిధాల అనంతమైన వైవిధ్యం ఉవ్విళ్ళూరుతుంది. ఇవన్నీ స్పృష్టీకరించటం సులభమైన పని కాదు, అందున మెఱుపులవంటి చిన్న సాధనంద్వారా. నాకు చేతనైనంత వఱకు వీటిని సూచన మాత్రంగా ప్రస్తావిస్తాను.

కవిత్రయం వారి కవిత్వం గుఱించి కాని వ్యాసుని రచనా ప్రతిభను గుఱించి కాని నేను వ్రాయటం లేదు. భారతం లోని ఐహిక, పారమార్ధిక వైశిష్ట్యాన్ని కొన్నికొన్ని రీతులలో నిరూపిస్తాను.

భారతానికి కారణం ఎవరు అన్న ప్రశ్న అనాదిగా వస్తూ వున్నదే. సమాధానం అస్పష్టం. ఒకటి: దుర్యోధనుడు అని. దుర్యోధనుడికి అంత రాజ్య కాంక్ష, దాయాదులపై ఈర్ష్య, స్వబలం మీద గ్రుడ్డి విశ్వాసం లేకపోతే, భారతం జరిగేది కాదు అని ఒక దృష్టి, రెండవది: ద్రౌపది అని; ఇంకా కొంత వెనుకకు పోయి ఆలోచిస్తే మయసభ లోని అతి విచిత్రమైన కట్టడము కూర్పులో దుర్యోధనుడు పరాభవం అనుభవించటం, అది గమనించి దూరాన ఉన్న ద్రౌపది పక్కుమని నవ్వటం, తాను భౌతికంగా అనుభవించిన పరాభవం కన్నా ద్రౌపది నవ్వులోని పరిహాసం అతడి హృదయంలో ఆరని అగ్గిగా కాలుతూ వుండటం, ఇదే భారతంలోని అంతిమ పర్యానికి తోవ తీసింది అని చాలామంది భావిస్తున్నారు. మూడు: ఇంకా బాగా వెనుకకు పోయి విచక్షణ చేస్తే, నిజానికి శకుని భారతానికి మూల కారణం అవుతాడని మఱికొందఱి ఊహ. ద్రుపద మహారాజు తన కూతురు గాంధారికి వైధవ్య యోగం ఉన్నదని తెలిసికొని ఒక మేకకు ఆమెతో 'ఒట్టి ఒట్టి' పెళ్ళి జరిపించి, ఆ మేక పోయిన తరువాత కూతురును ధృతరాష్ట్రునికిచ్చాడట. అది అకస్మాత్తుగా ఒక నాడు దుర్యోధునిడి చెవిని పడ్డది. పట్టలేని క్రోధ భావంతో ద్రుపదుడిపై దాడి చేసి అతనిని అతని శత సుతులను బంధించాడుట. వారికి అనుమతించబడ్డ కొద్ది అన్నము మెతుకులు వారు కూడ బలుకుకొని, ఒక్క శకునికి మాత్రం వదలి అతడు బ్రతికి దుర్యోధనుడి పై పగ సాధంచమని ఆదేశించారట. అలాగే శకుని ఒక్కడు బ్రతికి దుర్యోధనుడి దగ్గఱ చేరి, సన్నిహితుడై, అతని సర్వ నాశనానికి దారితీసే చెడ్డ కార్యాన్ని చేయించాడు. కురుక్షేత్ర సంగ్రామంలో అతడు సోదరులు అందఱు ధ్వంస మయ్యేవఱకు ఇలా ఎన్నో రీతులుగా భారతానికి కారణం అన్న ప్రశ్నకు సమాధానం తలపోయవచ్చు. ఎదురు లేని సమాధానం మాత్రమొకటి ఉంది, వేదవ్యాసుడు అని. ఇంకా కావాలంటే తు.చ. తప్పకుండా వ్రాయసకాడై గిలికిన విఘ్నేశ్వరుడు – ఆయన ఒకడు ఉండి అలా వ్రాశాడు అని మీరు నమ్మితే.

మహా భారతం మొత్తం మీద రెండు పాయలుగా నడిచింది అని చెప్పవచ్చు. ఒకటి ఐహికంగా రెండవది పారమార్ధికంగా ముందు ఈ రెండవ దృక్పధం గూర్చి కొంత చర్చించుదాం. ఈ సందర్భంలో తొలుదొల్తనే తెప్పవలసిన ఉపోద్ఘాత సదృశమైన విషయం ఒకటి ఉన్నది. భారతంలోని పారమార్ధిక శయ్యకు భాగవతంలోని పారమార్ధిక శయ్యకు ఒక ముఖ్య వ్యత్యాసం ఉన్నది. ఇందులో కేవలం 'దేవుణ్ణి ప్రార్ధించు'మని 'దేవుడంత టివాడు' అని 'కమలాక్షు నర్చిణచు కరములు కరములు' అని రచన సాగ లేదు. ఇలాంటి పద్యాలు పద్య పంక్తులు అక్కడక్కడ ఉండి యుండవచ్చు. ఉదాహరణకు శ్రీ కృష్ణుని విశ్వరూప సందర్శశన దృశ్యంలో. కాని మొత్తము మీద భారతం లోని పారమార్ధిక శయ్యలో మఱొక విధమాన ప్రత్యేకత ఉన్నది. అది తక్కువది కాదు, నిజానికి హిందువులందఱు తను ధర్మం ఏది అనుకుంటున్నారో అది నిర్వాహించబడింది యీ కావ్య కధాగమనంలోనే.

దీని ఆత్మయే విశిష్టమైనది. అది మానవుని జీవితానికి సంబంధించి నట్లుగా అల్లబడింది. అన్నీ విసర్జించి దేవాలయంలో గాని అడవిలో గాని భగవంతుడిని కనిపెట్ట కోరటం ఇందులోని నిర్దేశన కాదు. నిజానికి అది యిలాంటి ఊహకు వ్యతిరేకమని వ్యాఖాయానం చేయవచ్చు. మానవుని దైనిక సన్నావేశాలలో ఏ విధంగా ప్రవర్తించ వలెనో సూచిస్తుందు గీత. (ఇది తెలుసుకొనలేక అది యేదో మత గ్రంధమని చాలా మంది భ్రమ పడతారు.) సంగ్రామ రంగంలో శత్రువులు ఎదురుగా నిలిచి వున్న ఘట్టమది. ముందుకు దూకి వారి నెదుర్కొని జయం పొంద వలసిన సాధారణమైన సైనిక నిబంధనావళికి కట్టు బడవలసిన పరిస్థితిలో ఉన్నాడు కదా అర్జునుడు. కాని తటాలున మనస్సులో ఎన్నో అబలమైన ఊహలు చెలరేగి, 'నేను యుద్ధం చేయను' అన్నాడు. ప్రపంచంలో కెల్ల అసమానమైన విలుకాడుగా ద్రోణుని శిక్షణలో దీక్షలో ఆరితేరిన వాడు అర్జునుడు; తిరుగు లేని పాశుపతాస్త్రం చేతిలో ఉన్నవాడు; శ్రీ కృష్ణుడే రథసారధిగా కలవాడు. అలా క్షణంలో ఎందుకు దిగజారాడంటే ఎదుటి సైన్యం చూసి అదరి కాదు, తాను ఎదిర్చి హతమార్చ వలసిన వ్యక్తులను చూసి, కుల పితామహుడు భీష్ముడు, అస్త్ర విద్యా ప్రదాత ద్రోణుడు, ఎంత దుర్మార్గులని తోచినా దాయాదులుగా జన్మించిన కౌరవులు, మిగత వారెందరో బంధువులు ఎదురుగా ఉన్నారు. 'వీరినా చంప వలసినది' అని నీరసించాడు.

ఆ క్షణంలో శ్రీ కృష్ణుడు అర్జునునికి బోధ చేస్తాడు అతనిని ఉత్తేజ పఱే ఉద్దేశ్యంతో. ఆ బోధలోని ముఖ్యాంశాలు మత సంబంధమైనవి కాదు. మానవుడు తన జీవితంలో ఎలా ప్రవర్తించ వలసింది బోధించాడు. క్లిష్టమయిన సమస్యలు సన్నివేశాలు రానిదే మానవుని జీవితం సాగదు. అవి ఎదుర్కొనిదే మానవుడు పరిపూర్ణంగా జీవనం గడిపిన వాడు కాడు. అలా గడప గల్గటమే జివన లక్ష్యం. అదే భగవంతునికి త్రోవ తీసే దీపస్తంభ సంచయం. ఇది నిరుపమానమైన రీతిని వక్కాణించాడు శ్రీ కృష్ణుడు.

ఆ బోధలోని ప్రధాన విషయం చూడండి 'నీ ధర్మం, నీ కర్తవ్యం నీవు నెరవేర్చాలి' ఎదురుగా ఎవరు ఉంటేనేం, అని అర్జునుడికి సూచన. 'నీ కర్తవ్య నిర్వహణలో ఫలం మీద లోభ దృష్టి పెంచుకో వద్దు.' 'నీ పనులను నిష్కామంగా ఆచరించు' అన్నాడు. ముందు ఫలితం ఏమవుతుందో అన్న సంశయం తొలగించాడు అర్జునుడికీ విధంగా. 'నీవు కేవలం నిమిత్త మాత్రుడవు, చేసేది నేను.' అన్నాడు. పాపం చేస్తున్నానేమో అన్న భయం, నేనిది చేయక పోతే ఎదుటి వారందరు బ్రదికి ఉంటారు గదా అన్న భ్రమ, మా బందుగులను గురువులను 'నేను నేను' చంపుతున్నానే అన్న చంపుతున్నాననే అన్న వెఱపు, తొలగించాడీ విధంగా. తన బోధ యెడ ఇంకా సంశయమున్న ప్రతివారికి సర్వ సంశయ నివారిణిగా ఈ వాక్యం పలికాడు, చివరకు 'నిన్ను నాకు అర్పించుకో' అని. ఇది బహుశా మత సాంప్రదాయోచిత మైన వాక్యంగా వ్యాఖ్యానం చేయవచ్చునేమో కాని, యిందులో 'నీ కర్తవ్యం నీవు నెరవేర్చుతే మిగతదంతా నా వంతు' అన్న భగవంతుని సూచన ఉంది.

ఈ విధంగా వ్యాఖ్య చేయదగినఅంశాలు విశదీకరించిన సంపూర్ణ గ్రంధం భగవద్గీత, హిందూ మతానికి చెందినదని ప్రపంచంలో ఖ్యాతికాంచింది. శ్రీ కృష్ణుడు హిందూ దైవము, అర్జునుడు హిందూ రాజకుమారుడు అన్న సందర్భముల కారణంగా ఈ ఊహ చెలరేగింది. కాని నిజానికి గీత మానవజాతి అంతకు వర్తించే క్లుప్త సందేశం. 'నీ కర్తవ్యం నీవు నిష్కామంగా నిర్వహించి మిగతాదంతా నాకు వదులు' మన్న భగవదవతారమాన శ్రీ

కృష్ణుని వాక్యం ఎంతో లోతుగా ఆలోచించ వచ్చు, కావలెనంటే 'నాకు' అనగా ఎవరు 'నీవు' అనగా ఎవరు ఇలా ప్రశ్నలు వేసుకొంటూ వీటి సమాధానాలు పండితులకు వదల వచ్చు. ఆదేశంలోని వాస్తవిక సత్యం మన దైనందిన ప్రవర్తనలో దానికి గల సార్ధక్యం మాత్రం మానవకోటి అందరి సొత్తు. మహాభారత గాథ లో ఇంకేమి లేకపోయినా, యీ బోధ ఎక్కటి చాలు దాని ప్రతిభా కిరీటం.

ఇక భారతంలో మనవేతరము, దైవికము అయిన సంఘటనలు – దైవ మహిమలు కొన్ని లేక పోలేదు. ఉదాహరణకు, అభిమన్యునికి గర్భంలో దాల్చిన సుభద్ర వినేట్లుగా కృష్ణుడు అర్జునుడికి చెపుతాడు, పద్మవ్యూహం లోనికి ఎలా చొచ్చుకొని పోవాలో, ఎలా బైటకు రావాలో చెప్పటం జరగదు. తథాస్తు! అర్జునుడు 'సూర్యాస్తమయంలోగా సైంధవుణ్ణి చంపు తాను లేదా అగ్ని ప్రేశం చేసుకొంటాను' అన్న శపథాన్ని రక్షించటానికి కష్ణుడు సూర్యుడుకు అడ్డంగా చక్రం విసురుతాడు. సరే, జగద్విదితమైన ద్రౌపదీ వస్త్రాపహరణం ఉండనే ఉంది. కృష్ణా అని ఆమె ఆక్రందించగానే బలశాలియైన దుశ్శాసనుడు అలసి పడిపోయేటంతగా వల్కలముల పర్యంతం ప్రసన్నమయింది.

ఈ మహిమల సందర్భంలో కూడ ఒక కౌశల్యం ఉన్నది. ఎన్నో చోట్ల కృష్ణుని మహిమతో కార్యం ఇట్టే సాధంచబడ కల్గి యున్నా, దాని సాధన కృష్ణుని ఉపాయంతో జరుగుతుంది. యుద్ధంలో ఎన్నో సందర్భాలలో ఈదాహరణకు, భీముడు దుర్యోధనుడి తొడమీద గదాపాతం వేయటంలో ఇది వ్యక్తమవుతుంది. నేను చెప్ప వచ్చేదేమిటంటే, మహా భారత కావ్యం ప్రధానంగా మానవుల స్థాయిలోనే అల్లబడింది. ధైవ మహిమలకన్న మానవ బుద్ధికి వీలయినంత వఱకు ప్రాధాన్యం ఆరోపించబడింది.

ఇది నేను ప్సంగించ దలచిన రెండవ అంశానికి చెందుతుంది. మహా భారతంలోని ఐహిక స్థాయి. కాని ప్రస్తుతం ఆపుతాని. ఇప్పటికే యీ వ్యాసం మహాభారతం అవుతోందని మీరు నిట్టూర్చ వద్దు. అందులోని మానవ ప్రవర్తన, రాజకీయాలు ఈ మారు వివరిస్తాను. వాటి పట్ల మీలో చాలామందికి ఎక్కువ కుతూహలం ఉంటుందనుకుంటాను.

M95015201: Telugu Velanati Brahmin Koundinyasa Gotram Electrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5-10, seeks fair brahmin girl Graduate, USA/ Doctor from India. Pl. write to Dr. SVK Sarma/ Ms. Santa, 457 Jenifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.

**F94126801:** Friends invite correspondence from professionals for Telugu PadmashaliGirl, medical doctor, 23 yrs, 5'3", slim, fair, and good looking. Working now as house surgeon in India. Pl.w.r. to Muralidhar Bethi, 72 Oregon Ave. #B, Bronxville, NY 10708, Phone: (914) 961-4318

**M94125101:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

Address for Correspondence: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request themembers not to insert on behalf of not-immediate family.**

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

************************************************


# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# TOO GOOD TO BE A DISASTER!

- Murty P. Bhavaraju
Parsippany, NJ

"Eureka!" Screamed Mr. R.D. from his basement lab. The family thought he must have invented something big this time. They ran down to him and waited for his response. RD told them he developed a fuel cell that generates electricity using only tap water. It is as big as a dehumidifier and uses a catalyst, the secret of which he shall divulge to nobody. After ten years work he stumbled on it accidentally.

RD was laid-off from the aerospace industry ten years ago and he started doing odd jobs to earn the livelihood. As a hobby he was doing experiments in his basement to find something big. Because of RD's scientific interests, friends always called him R&D. Now that his wish came to a reality, what next?

Next day RD connected his fuel cell to the house wiring side of the main breaker and turned off the breaker disconnecting the local utility supply. Everything worked fine and his electric meter stopped turning. After a week he ran a thick cable to his good friend next door and supplied electricity from his fuel cell to his house also. Now the neighbor's meter stopped running too.

After three weeks, a representative from the local utility and a police car stopped at RD's house. They knocked at the door and politely told RD that he is under suspicion of stealing electricity. They told him that people bypass the meter usually, but since they know that the meter looked ok he must have used a different trick.

RD started laughing. He told them proudly that he didn't steal their electricity, instead he produced his own. Not only that, he supplied electricity to his neighbor also. He took them to his basement and showed his invention and convinced them of the facts. The utility rep said the laws prohibit electricity production without the required permits. He quickly mentioned the 19 different permits required from the State and Federal agencies. The rep also told RD that, even if RD got all the permits to build his own electric supply device, he violated a State regulation by supplying another customer. Only a public utility can do that. On these two counts, he said he does not have much choice but to request the police to arrest him.

Once RD was arrested, the news of his invention got into the newspapers. An entrepreneur understood the value of RD's invention and put the bail to release RD. He wanted to buy the rights for RD's invention. But it was too late. The news went to Washington, and a panel with representatives from the Department of Energy, Federal Energy Regulatory Commission, Department of Commerce, and FBI came to meet with RD in a local hotel conference room. They told him that they would be confiscating his invention for national security reasons without explaining much. They told him that they will form a blue ribbon panel to study and recommend the decision as to the use of his invention. Meanwhile he can't even think of duplicating his research and build another fuel cell. FBI agents were assigned on a 24 hours duty to watch and protect RD.

RD waited patiently. His routine was normal except that FBI agents were around him and his family all the time. His basement was sealed and he was forbidden from any research activities.

The blue ribbon panel completed the study after six months with recommendations as to the fuel cell invention. Here are the highlights:

RD's invention essentially produces electricity at a very small cost (at about 10% of the current costs). Technically fuel cells can be built by individuals in their basements for their own use. We don't know yet the long-term environmental impacts of this device sitting in the basement including the possibility of cancer caused by the catalyst used in the fuel cell.

This invention would cause revolutionary changes in the electricity industry. The existing power production facilities will be retired as they can't compete and billions of dollars of past financial investments would become stranded. The transmission and distribution facilities built by spending hundreds of millions of dollars are no longer needed. The Federal and State taxes now collected from the sale of electricity by utilities will disappear causing huge budget deficits in the government. The current public utility infrastructure will completely collapse. Millions of jobs with the electric utilities and with all the supporting industries will be lost. Millions of people, in particular senior citizens who own utility stock will be stripped of their livelihood as the utilities go bankrupt. These changes could have serious repercussions in the world also as the US buys several power related equipment from Japan, Europe, and other countries. Such major changes in the global economy might even start a world war.

In short, RD's invention was too good to be true for electricity consumers but its impact on the society would be disastrous.

For these reasons, the panel recommended to make it a federal crime to develop, build, or use the fuel cell. RD will be under continued guard to prevent possible kidnapping by foreign agents (there were some rumors that RD and his family may disappear and they would be given a different identity).

# తెలుగునాట సంక్రాంతి



సూర్యుడి అయన క్రమాన్ని శాస్త్రజ్ఞులు రెండు రకాలుగా విభజించారు. కర్కాటకం నుంచి ధనుస్సు వరకు వున్న సూర్య సంచారం దక్షిణాయనమని, మకరం మొదలుకొని మిథునం వరకు వున్న సంచారాన్ని ఉత్తరాయణమని అన్నారు. ఉత్తరాయణం హేమంతంతో మొదలై శిశిర, వసంతాలను కలుపుకుంటుంది. దక్షిణాయనంలో గ్రీష్మ, వర్ష, శరదృతువులు మూడూ వుంటాయి. ఎండా, వానా, చలీ మూడూ వున్న దక్షిణాయనకాలం కంటె ఉత్తరాయణమే ఆరోగ్యరీత్యా మంచిది. ఈ అంశాన్ని దృష్టిలో వుంచుకునే కాబోలు మన పెద్దలు ఉత్తరాయణాన్ని పుణ్యప్రదమైన దేవయానంగానూ, దక్షిణాయన కాలాన్ని శుభం కోరని పితృయానంగానూ పేర్కొన్నారు. ఆర్యులు మొదట ధృవ ప్రాంతంలో వుండేవారని, అక్కడ దక్షిణాయనం ఆరు నెలలూ ఒక రాత్రి, ఉత్తరాయణం ఆరునెలలూ ఒక పగలు కావడం వల్ల చీకటి దివాలయిన దక్షిణాయన దినాలను అపవిత్రంగా చూసేవారని ప్రతిపాదించడం జరిగింది. వెలుగు కోసం అర్రులుచాస్తూ, సూర్య కిరణాలు కంటపడగానే పండుగ చేసుకునేవారని, ఆ పండుగ చిహ్నమే ఈనాటికీ మనకు 'సంక్రాంతి'గా మిగిలిందని కొందరు చెబుతారు.

సంక్రాంతి పండుగను ఈ రోజులలో ఆనందోత్సాహాలతో జరుపుకోవడానికి ఇది వ్యావసాయిక ప్రాధాన్యతను సంతరించుకోవడం కూడా ఓ కారణం. మకర సంక్రమణం నాటికి పంటలు ఇల్లుచేరి వ్యవసాయదారుల గృహాలు ధన ధాన్య సమృద్ధితో కళకళలాడడం జరుగుతుంది.

## ఆంధ్ర కోస్తాలో

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో ఇది 'పెద్ద పండుగ'. ధనుస్సులో సూర్యుడు ప్రవేశించిననాటి నుంచి సంక్రాంతి నెలను ఈ ప్రాంతంలో ఆరంభిస్తారు. సంక్రాంతి ముందు రోజు 'భోగి' కూడా ఇక్కడ ముఖ్యమైనదే భోగి మంటలు వేయడం, చిన్నపిల్లలకు 'భోగిపళ్ళు' పోయడం, బొమ్మల కొలువు పెట్టడం, గొబ్బిని గౌరిగా పూజించడం ఆ రోజు ప్రత్యేకతలు. సంక్రాంతినాడు దాన ధర్మాలు చేయడం, భూకామందులు పనివారిని తృప్తిపరచడం చేస్తారు. సంక్రాంతి మరునాడు కనుమ. అది పశువుల పండుగ. 'కనుమనాడు కాకైనా కాలు కదపదని' సామెత. కనుమ మరుసటిరోజు ముక్కనుమ. మాంసాహారుల పండుగ.

## రాయలసీమలో

రాయలసీమలో భోగిమంట గాని, గొబ్బిళ్ల వేడుకగాని వుండదు. కనుమకు పశువుల పండుగగా ఈ ప్రాంతంలో గుర్తింపు లేదు. సంక్రాంతి ఇక్కడ పంటల పండుగ మాత్రమే.

## తెలంగాణాలో

తెలంగాణా ప్రాంతంలో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల ఆచారాల ప్రభావం గోచరిస్తుంది. భోగిపళ్ళు పొయ్యడాన్ని 'బోత పొయ్యడం' పేరిట వీరు ఆచరిస్తారు. సంక్రాంతి నాడు కన్నడిగుల్లాగే సజ్జలు, నువ్వులతో రొట్టెలు చేస్తారు. వులగం ఇక్కడ సంక్రాంతికి ప్రత్యేక వంటకం. కనుమను వీరు 'కరి' అంటారు.

మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో భోగి పండుగ లేదు. సంక్రాంతి రోజున చెరకు ముక్కలను, అరటి పిలకల్ని సూర్యకాంతిలో నిలబెట్టి పూజలుచేసి పొంగలి వండుతారు. కనుమనాడు మూడు రకాల అన్నాలు చేసి బయటపెట్టి జంతువులకో, పక్షులకో ఆహారం పెడతారు. ఆంధ్రులలాగే సంక్రాంతి నాడు పెద్దలకు తర్పణాలిచ్చే ఆచారం ఇక్కడ వుంది. కొన్ని కుటుంబాల స్త్రీలు గౌరీపూజ చేస్తారు. చిత్రాన్నం, పొంగలి, వులగం వగైరాలతో ఏటిగట్టుకో, నదీతీరానికో వెళ్ళి భుజించడం కొన్ని ప్రాంతాలలో సంప్రదాయం. మలయాళ దేశంలో

## ఎందుకు జరుపుతారు?

పూర్వులు ఆరోగ్యరీత్యా వాతావరణం తేమగా వుంటుంది కనుక ఇంటు, బైట పరిశుద్ధం చేసి, వ్యాధి కారకమైన సూక్ష్మజీవులను నశింపచేయడానికి ఆవుపేడతో కళ్ళాపి చల్లడం, కొత్త ముగ్గుతో ముగ్గులు పెట్టడం చేసేవారు. గోమయం క్రిమి సంహారి. గజ్జి, తామర వగైరా అంటువ్యాధులు రావు. ముగ్గులో పిండితోపాటు కొత్త సున్నం కలుపుతారు. సున్నపు ఘాటుకు సూక్ష్మజీవులు నశిస్తాయి. ఇక పిండిని కాకి, పిచ్చుక, కోడి మొదలైనవి తింటాయని ఆధ్యాత్మిక భావన. పొంగలి వాత దోషాన్ని తొలగిస్తుంది. నువ్వులు పొడిదగ్గు, శ్వాసరోగాలు, నేత్ర వ్యాధులను దరిచేరనీయవు. బెల్లం జీర్ణశక్తిని పెంచి, వాతాన్ని అణచుతుంది. అందుకే వీటిని ఈ రోజుల్లో విరివిగా వాడతారు.

— విజయలక్ష్మి

# సంబరాలు!

‘ఓనమ్’ పండుగ మన సంక్రాంతి వంటిది. ఇది వ్యావసాయిక ప్రాధాన్యత గలది.

కన్నడ దేశంలో భోగినాడు ముత్తైదువులకు వాయినాలివ్వడం ఆనవాయితీ, భోగిపళ్ళు పోయడాన్ని వీరు ‘హళ్ళిరె’ అంటారు. సంక్రాంతినాడు నువ్వులు, బెల్లం కలిపి ఫలహారం చేస్తారు.

మహారాష్ట్రులకు ఇది కేవలం పంటల పండుగ. సూర్యుని ఆయనభేదాన్ని తెలిపే సూచనలేవీ వీరి ఆచారాలలో కనిపించవు. ఇక్కడి స్త్రీలు తమ సౌభాగ్యవృద్ధి కోసం చేసే పూజలు సంక్రాంతి ప్రత్యేకతలు. సంక్రాంతినాడు ఇక్కడ నువ్వుల హల్వా, రేగుపళ్ళు, వేరుసెనగ, చెరకు ముక్కలు, కొబ్బరి పంచుతారు. స్నేహితులకు నువ్వులు, బెల్లం ఇచ్చి అభినందిస్తారు. ఇక్కడ ‘కనుమ’కు ప్రాధాన్యంలేదు. గుజరాతీయుల ఆచారాలు ఇలానే వుంటాయి. సంక్రాంతి సందర్భంగా గాలిపటాల పందాలు ఇక్కడ ఉధృతంగా జరుగుతాయి.

ఉత్తర భారతంలోని కొన్ని ప్రాంతాలలో కూడా ‘సంక్రాంతి’ పండుగ లేకపోలేదు. హోమాగ్నిని రగిల్చి మగపిల్లల్ని మంటచుట్టూ కూర్చోబెట్టడం అక్కడి సంప్రదాయ కుటుంబాలలో ఆచారం. సంక్రాంతినాడు చెరకు పానకం ఇచ్చి అతిథులను సత్కరించడం ఉత్తరప్రదేశ్‌లో ఆచారం.

– డి. భారతీదేవి


## Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: ____________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ____________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

____________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________________

ADDRESS: ____________________________
No. Street

____________________________
City State/Zip Code

PHONE: ____________________________
Home Office

OCCUPATION: ____________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________________________
Address:____________________________

City/State/Zip Code____________________

Free from the shackles of restrictions. India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ______________ Fax: ______________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**
NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

## BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

Answers

**1**. Approximately 80. **2**. Two and half Tons. The maximum can be 15 tons. **3**. The step type Pyramid. It was created around 2700 B.C. **4**. To protect the dead bodies of the kings called Pharaohs. **5**.The body of dead king, several rooms, brides, passages food, furniture weapons and the things the dead king needs after they are reborn. **6**. Giza ,480 feet high with a 13 acres base, in the outskirts of Cairo. **7**. They dug a trench around the pyramid' s four sides and filled it with water. If the water filled only three sides, for example, they knew they should lower the fourth side. **8**. Lime stone and Granite. **9**. King Tutankhamun, ruled at the age of 9 years. **10**. Osiris **11**. Sun god. **12**. Giza **13**. It ia a 240 feet long structure with Human head and loin's body carved out of limestone. **14**. Pharaoh Khafre **15**. It is supposed to guard the way to king's pyramid. **16**. It is a pyramid in Chichen Ttaz, Mexico built between 900 A.D - 1200 A.D. **17**. A transparent glass pyramid, 71 feet high, servers as the entrance to Louvre museum in Paris, France. **18**. Memphis, Tennessee. **19**. 321 feet high and covers 6.8 acres. **20**. As a monument to Music.


# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents